TGTEL/26/A0320

# భారతీయ వెలుగు

జాతీయ తెలుగు దిన పత్రిక

శుక్రవారం మార్చి 13, 2026 | సంపుటి :01 | సంచిక :54 | రంగారెడ్డి | పేజీలు -12 | వెల-1

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!

భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల

96428 44456 | 97050 43131

## దేశంలో గ్యాస్ సంక్షోభం



కీలక సమావేశం నిర్వహించిన హోంశాఖ

పరిస్థితులపై అధికారుల సమీక్ష

2లో..

## నిరసలను లెక్క చేయని అమెరికా అధ్యక్షుడు

వాణిజ్య సుంకాలపై కోర్టు తీర్పు బేఖాతర్

సెక్షన్ 301 తో దాడికి దిగబోతున్న ట్రంప్



ప్రపంచ దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎడాపెడా విధించిన సుంకాలు చెల్లవంటూ అగ్రరాజ్య సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిన క్రమంలో ట్రంప్ కొత్త ఎత్తులు వేస్తున్నారు. యుద్ధంతో దేశీయంగా తీవ్ర నిరసనలు వస్తున్నా లెక్క చేయడం లేదు. ఇతరదేశాలపై ఎలాగైనా టారిఫ్‌లు వసూలుచేయాలని కంకణం కట్టుకున్న ట్రంప్.. ఇందుకోసం కొత్తదారులు వెతుకుతున్నారు. తాజాగా 'సెక్షన్ 301' ఆయుధాన్ని బయటకు తీశారు. దీనికింద భారత్, చైనా సహా 16 వాణిజ్య భాగస్వామ్య దేశాలపై దర్యాప్తు ప్రారంభించారు. ఈ మేరకు అమెరికా వాణిజ్య శాఖ ప్రతినిధి జెమిసన్ గ్రీర్ కీలక ప్రకటన చేశారు. 1974 వాణిజ్య చట్టంలోని సెక్షన్ 301 కింద.. భారత్, చైనా, యూరోపియన్ యూనియన్, సింగపూర్, స్విట్జర్లాండ్, నార్వే, ఇండోనేసియా, మలేసియా, కాంబోడియా, థాయ్‌లాండ్, దక్షిణ కొరియా, పేజి 2లో ▶





హాజరైన సినీ, రాజకీయ దిగ్గజనేతలు

## కోకాపేటలో అల్లు సినిమాస్ మల్టీప్లెక్స్

లాంఛనంగా ప్రారంభించిన సిఎం రేవంత్

హైదరాబాద్ కోకాపేటలోని 'అల్లు సినిమాస్' మల్టీప్లెక్స్‌ను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ముఖ్యమంత్రికి నటుడు అల్లు అర్జున్ స్వాగతం పలికారు. మల్టీప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన అల్లు రామలింగయ్య విగ్రహానికి సీఎం రేవంత్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నివాళులర్పించారు. 'అల్లు సినిమాస్'లోని ఏర్పాట్లను అల్లు అరవింద్, అల్లు అర్జున్ వివరించారు. .పేజి 2లో ▶

## '22వేల పెట్టుబడితో నెలకు 3.5లక్షల ఆదాయం'..

## ఆ వీడియోలు ఫేక్: కేంద్రం

ఇన్వెస్ట్‌మెంట్ స్కీమ్‌ల పేరిట సైబర్ కేటుగాళ్లు నయా మోసాలకు పాల్పడుతున్నారు. అచ్చంగా ప్రధాని నరేంద్ర మోదీ(ప్రావీ వీశీసఱ), కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతున్నట్టుగా డీప్‌ఫేక్ వీడియోలను సృష్టించి అమాయకుల్ని దోచుకొనేందుకు ప్రయత్నిస్తున్నారు. ఆ వీడియోల కింద ఇచ్చిన లింక్‌పై క్లిక్ చేయాలని పేర్కొంటూ మోసాలకు పాల్పడుతుండటంపై కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. కేవలం రూ.22 వేల పెట్టుబడితో నెలకు రూ.3.5లక్షల ఆదాయం పొందేలా ఓ ఇన్వెస్ట్‌మెంట్ స్కీమ్‌ను ప్రధాని మోదీ ప్రమోట్ చేస్తున్నట్లుగా ప్రసారం అవుతున్న ఈ వీడియోలు నకిలీవని స్పష్టం చేసింది. ఈ మేరకు పీఐబీ ఫ్యాక్ట్‌చెక్ విభాగం 'ఎక్స్'లో ఓ పోస్టు పెట్టింది. పేజి 2లో ▶




## పేదవాడికి మెరుగైన వైద్యం అందాలి



### మానవత్వంవంతో కూడిన సేవగా ఉండాలి

### హైదరాబాద్ మెడికోవర్ ఆస్పత్రి ప్రారంభించిన సిఎం

రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కేవలం భవన నిర్మాణంతోనే సాధ్యం కాదు, నాణ్యమైన విద్య, వైద్యం సామాన్యుడికి చేరినప్పుడే అసలైన ప్రగతి అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. 'వైద్యం యాంత్రికంగా ఉండకూడదు.. అది మానవత్వంతో కూడిన సేవగా ఉండాలి' అనే నినాదంతో కాంగ్రెస్ సర్కార్ కీలక అడుగులు వేస్తోందని తెలిపారు. హైదరాబాద్ నగరం నేడు ప్రపంచ పటంలో నిలవడానికి గత పాలకులు ఎంతో కృషి చేశారు అని అన్నారు. హైదరాబాద్‌లో మెడికవర్ ప్రైవేట్ హాస్పిటల్ ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ' నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి, పీవీ నరసింహారావుల సరళీకరణ విధానాలు హైదరాబాద్ అభివృద్ధికి బీజం వేశాయి. ఉమ్మడి ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు హయాంలో హైటెక్ సిటీ పూర్తి కావడంతో నగరం ఐటీ హబ్‌గా రూపాంతరం చెందింది. దేశంలోని ఫార్మా ఉత్పత్తుల్లో 40 శాతం వాటా ఒక్క హైదరాబాద్‌దే కావడం ఎంతో గర్వకారణం. కరోనా సమయంలో ప్రపంచాన్ని కాపాడిన మూడు వ్యాక్సిన్లు మన జినోమ్ వ్యాలీ నుంచే ఉత్పత్తి కావడం రాష్ట్రానికి గర్వకారణం' అని అన్నారు.

## పొన్నంతో కోదండరామ్ భేటీ..

### తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలపై చర్చ



హైదరాబాద్: మంత్రి పొన్నం ప్రభాకర్‌తో ఆయన నివాసంలో తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామ్, కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు విషయాలపై చర్చించారు. ఎన్నికల సమయంలో తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలుకు.. కమిటీ ఏర్పాటుపై ప్రాథమికంగా సమావేశమయ్యారు. కమిటీలో మహిళలకు అవకాశం ఇవ్వడంతో పాటు..పేజి 2లో ▶

## క్యాప్ జెమినీ గ్లోబల్ సీఈవోతో మంత్రి లోకేశ్ భేటీ



విశాఖపట్నం: క్యాప్ జెమినీ గ్లోబల్ సీఈవో ఐమాన్ ఎజత్‌తో మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. విశాఖలో క్యాప్ జెమినీ సంస్థ ఏర్పాటుపై చర్చించారు. ఇప్పటికే మధురవాడ ఐటీ పార్కులో హిల్-1పై 20 ఎకరాల భూమిని ఈ సంస్థ కోసం పరిశీలించారు. అడివివరం, ఆనందపురం పరిధిలో రెండు చోట్ల సంస్థ ప్రతినిధులు భూములను పరిశీలించారు. తాత్కాలిక కార్యకలాపాలకు సెంట్రల్ పార్కు సమీపంలో ఓ ప్రైవేటు భవనాన్ని ఎంపిక చేశారు.

## సాగర్ డిఫెన్స్ పరిశ్రమ.. 25వేల మత్స్యకార కుటుంబాలకు లబ్ధి: లోకేశ్



నెల్లూరు: సాగర్ డిఫెన్స్ ఇంజినీరింగ్ పరిశ్రమ ఏపీకి వస్తున్నందుకు ఆనందంగా ఉందని మంత్రి నారా లోకేశ్ అన్నారు.

పేజి 2లో ▶

## కవిత ఇంటికి సీబిఐ అధికారులు



హైదరాబాద్: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఇంటికి సీబీఐ అధికారులు వచ్చారు. ఢిల్లీ మద్యం కేసులో సీబీఐ అభియోగాలు నిరాధారంగా ఉన్నాయని ఇటీవల రౌజ్ అవెన్యూ కోర్టు తీర్పు ఇచ్చిన సంగతి తెలిసిందే.

పేజి 2లో ▶

## ఆనాడు ఒక్కడినే..

### ఈనాడు కోట్లాదమందికి అండ

- నల్లకాలువ సాక్షిగా ఇచ్చిన హామీ మేరకు పార్టీ స్థాపన
- కోట్లాది మంది ప్రజల గుండెల్లో నిండుగా ఉంది
- పార్టీ ఆవిర్భావ వేడుకల్లో వైఎస్ జగన్



2లో..

# సంపాదకీయం

## విదేశాంగ నీతిలో తప్పటడుగులు..

'మేము నిటారుగా నిల్చుంటాం. ఎవరిముందూ తలవంచం. మా మిత్రులందరికీ స్నేహహస్తం అందుబాటులో ఉంటుంది. మా వ్యవహారాల్లో ఎవరి జోక్యాన్ని సహించం'. 1982లో నాటి భారత ప్రధాని ఇందిరాగాంధీ అమెరికా అధ్యక్షుడు రోనాల్డ్ రీగన్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్య ఇది. భారత్‌ను అమెరికా శిబిరంలో చేరాలని ప్రెసిడెంట్ రీగన్ చేసిన ప్రతిపాదనకు ఇందిర నిష్కర్షగా చెప్పిన సమాధానం అది. ఆమె ఈ మాటల్ని ఎక్కడో అనలేదు. తన అమెరికా పర్యటనలో, సాక్షాత్తు రోనాల్డ్ రీగన్ సమక్షంలోనే అమెరికా, రష్యాల మధ్య సాగుతున్న ప్రచ్ఛన్న యుద్ధంలో-- తాము ఎవరి పక్షమూ వహించబోమని, దౌత్యపరంగా తమది తటస్థ వైఖరి అని కుండ బద్దలు కొట్టినట్లు చెప్పారు ఇందిర.దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ మొదలుకొని, అటల్ బిహారీ వాజపేయి వరకు, మధ్యలో దేశ ప్రధానులుగా కాంగ్రెస్ పార్టీ వారున్నా, కాంగ్రెసేతర పార్టీలకు చెందిన వారెవరున్నా.. భారతదేశ విదేశాంగ విధానం సుదృఢంగా అలీన విధానం (నాన్ అలైన్డ్) గానే కొనసాగింది. నిజానికి ఆనాటి భారత్ నేటి మాదిరిగానే ప్రబల ఆర్థికశక్తిగా లేదు. పేదరికం, అవిద్య, నిరుద్యోగం వంటి ఎన్నో సామాజిక, ఆర్థిక రుగ్మతలతో దేశం సతమతమవుతోంది. అయినప్పటికీ అన్న వస్త్రాల కోసమో, అణ్వాయుధాల కోసమో భారత్ ఎవరిముందూ తలవంచలేదు. దేశాన్ని ఎవరు ఏలుతున్నా.. వారు ఏకపక్షంగా తమకు తోచినట్టుగా నిర్ణయాలు తీసుకోలేదు. సొంత పార్టీ నేతలను, దేశంలోని ప్రధాన రాజకీయ పార్టీల నేతలను కలుపుకుని అందరి సలహాలు, సూచనల మేరకు విదేశాంగ విధానాన్ని తీర్చిదిద్దారు. ప్రధానంగా దేశ ప్రయోజనాలు, మరీ ముఖ్యంగా ప్రపంచ మానవాళి శాంతి సౌభాగ్యాలకు దోహదం చేసే విదేశాంగ విధానాన్ని అనుసరించారు. కొన్ని సందర్భాలలో విదేశాంగనీతిలో రాజీపడవలసిన అనివార్యత ఏర్పడినా.. దేశ ప్రయోజనాల్ని ఎవరూ ఎన్నడూ పణంగా పెట్టలేదు. ఫలితంగానే నిన్నమొన్నటి వరకూ.. 'భారత' కీర్తి ప్రతిష్ఠల్ని అంతర్జాతీయంగా సమున్నత స్థాయికి తీసుకువెళ్లగలిగారు.అయితే, ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో నడుస్తున్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వం గత కొన్నేళ్ళుగా అనుసరిస్తున్న ఏకపక్ష విదేశాంగ విధానంతో అంతర్జాతీయంగా మన దేశ ప్రతిష్ఠ మసకబారింది. దేశ ప్రయోజనాలు దెబ్బతింటున్నాయి. భారతదేశం అనుసరించే విదేశాంగ విధానాన్ని ఒకప్పుడు వ్యూహాత్మక స్వయం ప్రతిపత్తి (స్ట్రాటజిక్ అటానమీ)గా చెప్పుకొనేవారు. దానివల్లనే దక్షిణాసియా దేశాలకు భారత్ ప్రాంతీయ నాయకత్వం వహించే స్థితికి చేరింది. కానీ, నేడు భారత విదేశాంగ విధానంలో స్పష్టత లోపించింది. ప్రత్యర్థి దేశాలకంటే వెనుకబడిపోయింది. అంతర్జాతీయంగా అనేక అవకాశాలు కోల్పోయింది. చివరకు-- నేడు భారత్ ఎవరిపక్షం ఎందుకు వహిస్తున్నదో, దానివల్ల సాధిస్తున్న ప్రయోజనాలేమిటో చెప్పలేని పరిస్థితులు నెలకొన్నాయి.'ఎలాంటి స్నేహితులు ఉండాలో ఎంచుకొనే అవకాశం మీకు ఉంది. కానీ పొరుగున ఎవరు ఉండాలో నిర్ణయించడం మీ చేతుల్లో ఉండదు' అనేవారు అటల్‌బిహారీ వాజపేయి. ఆ కారణంగానే ఒక్క పాకిస్థాన్ మినహా మిగతా పొరుగు దేశాలతో వాణిజ్య, దౌత్య, సాంస్కృతికపరంగా చక్కటి సంబంధాలు నెలకొల్పడానికి ఆయన ప్రాధాన్యం ఇచ్చారు. భారత్ తనకు మించిన స్థాయిలో నేపాల్, బంగ్లాదేశ్, అఫ్ఘానిస్థాన్, శ్రీలంక, మాల్దీవులకు అన్ని రకాలుగా సాయం చేసింది. అఫ్ఘానిస్థాన్, బంగ్లాదేశ్‌లను దాదాపుగా ఒంటిచేత్తో పునర్నిర్మాణం చేసింది. అఫ్ఘానిస్థాన్ పార్లమెంట్ భవనం నిర్మాణం మొదలుకొని రోడ్లు, బ్రిడ్జిలు, టెలిఫోన్ వ్యవస్థ వరకు అనేక రంగాలలో సాయం చేసింది. 1971--72లో తూర్పు పాకిస్థాన్ విముక్తమై బంగ్లాదేశ్‌గా అవతరించడానికి పాకిస్థాన్‌తో యుద్ధమే చేసిన భారత్.. ఆనాడు బంగ్లాదేశ్ శరణార్థులకు చోటిచ్చింది. వారి ఆకలి దప్పులు తీర్చడానికి దేశ ప్రజలపై అదనపు పన్నులు వేసింది. శ్రీలంకలో వేర్పాటువాదాన్ని అణచడానికి భారత్ తన సైన్యాన్నే (ఇండియన్ పీస్ కీపింగ్ ఫోర్స్-- ఐపీకేఎఫ్) పంపింది. పొరుగు దేశాలైన మయన్మార్, మాల్దీవులకు సైతం సాయపడింది. కేంద్రంలో ఎవరు అధికారంలో ఉన్నా.. ఇదొక నిరంతర ప్రక్రియలా కొనసాగింది.

నేడు 'నైబర్ హుడ్ ఫస్ట్' కాస్తా.. 'నైబర్ హుడ్ ఫర్‌గెట్'గా మారింది. భారత్‌ను ద్వేషించే దేశాలలో పాకిస్థాన్ సరసన బంగ్లాదేశ్ చేరిపోయింది. బంగ్లాదేశ్ పూర్తిగా చైనా చెప్పుచేతల్లోకి వెళ్లిపోయింది. హసీనా ప్రభుత్వ పతనం అనంతరం బంగ్లాదేశ్‌లో చైనా భారీగా పెట్టుబడులు పెట్టింది. మోంగ్లా ఓడరేవును, తీస్థా నదీ ముఖద్వారాన్ని చైనా అభివృద్ధి చేస్తోంది. నేపాల్, శ్రీలంక, మాల్దీవులతో సైతం భారత్ సంబంధాలు అంతంతమాత్రంగానే ఉన్నాయి. ఏదో సామెత చెప్పినట్లు.. సొమ్మొ పోయి, శని పట్టడానికి కారణం-- మన దౌత్యనీతిలో వచ్చిన మార్పే! పొరుగు దేశాలతో పరస్పర సహకారం, గౌరవం ఇచ్చిపుచ్చుకుంటూ స్వప్రయోజనాలను కాపాడుకోవలసిన దౌత్య విధానంలో రాజకీయాలు జొరబడడం వల్ల.. సమీకరణాలు పూర్తిగా మారిపోయాయి. బంగ్లాదేశ్‌లో అవామీలీగ్ నేత షేక్ హసీనాతో అనుబంధం పెంచుకోవడం వల్ల అమెను వ్యతిరేకించే బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ చైనాకు దగ్గరయింది. అధికారంలోకి వచ్చిన ఆ పార్టీ అధినేత తారిక్ రెహ్మాన్ చైనాకు తమ దేశపు తలుపులు బార్లా తెరిచాడు. అమెరికా విషయంలో కూడా ప్రధాని నరేంద్రమోదీ ఈ విధంగానే వ్యవహరించారు. ట్రంప్‌ను గెలిపించాలని ఆ దేశం వెళ్లి ఇండియన్ డయాస్పోరాకు పిలుపునిచ్చారు. పోనీ ట్రంప్ ఆ మేరకు నరేంద్రమోదీ పట్ల, భారత్ పట్ల కృతజ్ఞత చూపించాడా అంటే అదీలేదు. భారత్‌పై ఏకపక్షంగా టారిఫ్‌లు భారీగా విధించాడు. రష్యా నుంచి ముడి చమురు కొనుగోలుపై ఆంక్షలు విధించాడు. ఇరాన్ నుంచి కూడా చమురు దిగుమతి చేసుకోరాదని అంతకుముందే హెచ్చరించాడు. పైగా, అమెరికా ఆంక్షలకు తలొగ్గిన ఫలితంగా.. భారత మార్కెట్లను అమెరికా వ్యవసాయ ఉత్పత్తులు ముంచెత్తబోతున్నాయి. దాంతో, భారత రైతాంగం పరిస్థితి ప్రశ్నార్థకం కావడం ఖాయం.ఇటీవల విశాఖలో జరిగిన నేవీ ఫీట్‌లో పాల్గొని స్వదేశానికి బయలుదేరిన ఇరాన్ ఓడను హిందూ మహాసముద్రంలో అమెరికా అత్యంత అమానుషంగా ముంచేసిన ఘటనపై భారత్ నోరు మెదపలేదు. తమ అతిథిని ఆ విధంగా చేయడమేమిటని అమెరికాను ప్రశ్నించలేదు. హిందూ మహాసముద్రంలో దొంగచాటుగా అమెరికా తన జలాంతర్గాములను మోహరిస్తే దానిని తప్పని ఖండించలేదు. ఇక, ఇరాన్ అధినేత ఖొమేనీ హత్య జరిగిన ఆరు రోజుల అనంతరం భారత్ దౌత్యాధికారి ఒకరు ఢిల్లీలోని ఇరాన్ కాన్సులేట్‌కు వెళ్లి మొక్కుబడి సంతాపం తెలిపి వచ్చారు. ఈ దాడి ఘటనపై మన దేశాధినేత నోరు మెదపకపోవడం ఆశ్చర్యం. ఇరాన్ వద్ద అణ్వస్త్రాలు ఉండి ఉంటే.. ఈ పాటికే వాటిని ప్రయోగించి ఉండేది. ఆయా దేశాలను నాశనం చేయడానికి అమెరికా బూచీగా చూపించే అంశం-- అణ్వాయుధాలు కలిగి ఉండడం. దీనిని కూడా ఇండియా ప్రశ్నించలేకపోయింది. అన్నిటికంటే ముఖ్యంగా.. ఇరాన్‌తో యుద్ధానికి సిద్ధపడిన ఇజ్రాయెల్ దేశంలో, మన ప్రధాని నరేంద్రమోదీ పర్యటించడమే ఆశ్చర్యం. ఇజ్రాయెల్‌ను పర్యటించిన ఏకైక భారత ప్రధాని ఇప్పటివరకు ఒక్క మోదీయే. ఈ పర్యటనలో ప్రధాని మోదీ.. హమాస్‌తో ఇజ్రాయెల్ జరిపిన యుద్ధంలో చనిపోయిన 1,219 ఇజ్రాయెలీలకు సంతాపం వ్యక్తం చేశారేతప్ప, ఇప్పటివరకు అసువులు బాసిన 70 వేల మంది పాలస్థీనీయుల పట్ల చుక్క కన్నీరు కూడా కార్చలేకపోయారు. మోదీ ప్రభుత్వం అంతర్జాతీయంగా దేశ ప్రతిష్ఠ గురించి మాట్లాడటం లేదు. ముఖ్యంగా-- నెల రోజులపాటు రష్యా నుంచి చమురు కొనుగోలు చేసుకోవడానికి భారత్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుమతి ఇవ్వడం గురించి అధికార పార్టీకి చెందినవారెవరూ నోరు మెదపకపోవడం సిగ్గుచేటు. ప్రస్తుతం ఇరాన్‌పై సాగుతున్న అమెరికా, ఇజ్రాయెల్ దాడి నేపథ్యంలో నరేంద్రమోదీ అనుసరిస్తున్న మౌనం దేనికి సంకేతం?! విదేశీ విధానంలో కేంద్ర ప్రభుత్వం వేస్తున్న తప్పటడుగులు, తప్పుడు అడుగులకు దేశం చెల్లించే మూల్యం ఏ మేరకు ఉంటుందో ఊహించడం కష్టం.

## సాగర్ డిఫెన్స్ పరిశ్రమ.. 25వేల మత్స్యకార కుటుంబాలకు లబ్ధి: లోకేశ్

మొదటి పేజీ తరువాయి

దీంతో స్థానిక మత్స్యకారుల జీవితాల్లో మార్పులు వస్తాయన్నారు. నెల్లూరు జిల్లాలోని జువ్వలదిన్నెలో సాగర్ డిఫెన్స్ ఇంజినీరింగ్ పరిశ్రమకు లోకేశ్ శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఈ పరిశ్రమ వల్ల 25 వేల మత్స్యకార కుటుంబాలకు లబ్ధి జరుగుతుందని చెప్పారు. మత్స్యకార కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. సుదీర్ఘ సముద్ర తీరం ఉండటం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని చెప్పారు. జువ్వలదిన్నెలో అటానమస్ మారిటైమ్ షిప్‌యార్డును సాగర్ డిఫెన్స్ అభివృద్ధి చేయనుంది. మొదటి దశలో రూ.45 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. 750 మందికిపైగా ఉద్యోగాలు కల్పించనుంది. ముంబయి కేంద్రంగా పనిచేసే సాగర్ డిఫెన్స్ సంస్థ.. అన్‌మాన్డ్ మెరైన్ సర్ఫేస్ వెహికల్స్ రంగంలోనూ పనిచేస్తోంది. ఇప్పటికే దేశ నౌకాదళం, ఐడెక్స్ (ఐడీఈఎక్స్), ఇతర భద్రతా సంస్థలతో పని చేస్తోంది. ఇక్కడ ఇంటెలిజెన్స్ మారిటైం సిస్టమ్స్, సెన్సార్లు, కమాండ్ కంట్రోల్ టెక్నాలజీలను అభివృద్ధి చేయనున్నారు. భవిష్యత్తులో ఆధునిక నౌకా దళ కార్యకలాపాలకు ఈ షిప్‌యార్డు కీలకం కానుంది.

## కవిత ఇంటికి సీబీఐ అధికారులు

మొదటి పేజీ తరువాయి

ఈ తీర్పుపై దర్యాప్తు సంస్థ సీబీఐ హైకోర్టులో అప్పీల్ చేసింది. ఈ నేపథ్యంలో సమన్లు ఇచ్చేందుకు అధికారులు కవిత ఇంటికి చేరుకున్నారు.

సీబీఐ నోటీసులపై కవిత స్పందించారు. ఈ నెల 16న విచారణకు హాజరు కావాలని సీబీఐ అధికారులు తెలిపారన్నారు. నోటీసులపై తన లీగల్ టీమ్‌తో చర్చిస్తున్నట్లు పేర్కొన్నారు. కేసు విచారణలో అధికారులకు సంపూర్ణంగా సహకరిస్తానని చెప్పారు.

## ఆనాడు ఒక్కడినే.. ఈనాడు కోట్లాదమందికి అండ

మొదటి పేజీ తరువాయి

పార్టీ స్థాపన సమయంలో తాను ఒక్కడినే ఉన్నానని, కానీ ఇప్పుడు
కోట్లాది మంది ప్రజల ఆశీర్వాదంతో వైసీపీ ఒక పెద్ద శక్తిగా ఎదిగిందని వైసిపి అధినేత, మాజీ సిఎం జగన్ చెప్పారు. నల్లకాల్వలో ఇచ్చిన మాటే పార్టీ ఆవిర్భావానికి ప్రధాన కారణమైంది. ఆ ఒక్క మాట రాష్ట్ర రాజకీయాల దశ, దిశను మార్చిందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంది. 2011 మార్చి 12న స్థాపించబడిన వైసీపీ.. ఇప్పుడు 16వ వసంతంలోకి అడుగుపెట్టింది. ఈ సందర్భంగా పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జగన్ కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ.. దివంగత నేత వైయస్ రాజశేఖర రెడ్డి మరణం తర్వాత ఆయన ఆశయాలను కొనసాగిస్తానని, ఆయన మరణాన్ని తట్టుకోలేక చనిపోయిన కుటుంబాలను పరామర్శిస్తానని జగన్ నల్లకాల్వలో ఇచ్చిన మాట ఆ పార్టీ స్థాపనకు పునాది వేసింది. ఓదార్పు యాత్రకు కాంగ్రెస్ పార్టీ అడ్డు చెప్పడంతో.. ఇచ్చిన మాట కోసం ఆ పార్టీని వదిలి, వైయస్సార్సీపీని జగన్ స్థాపించారు. 'అప్పట్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలోనూ, కేంద్రంలో నూ అధికారంలో ఉన్నప్పటికీ ఎలాంటి భయం లేకుండా ప్రజల కోసం పోరాటం చేశా. మొదటి నుంచీ ప్రజలు, దేవుడ్నే నమ్ముకుని ముందుకు సాగా. వైసీపీ ఆవిర్భావం తర్వాత దేశ రాజకీయాల్లో కూడా మార్పులు కనిపించాయి. వైసీపీ కార్యకర్తలు ఎప్పుడూ గర్వంగా కాలర్ ఎగరేసేలా పార్టీ నిలుస్తుంది. ఈ పార్టీ కొన్ని కోట్ల మంది ప్రజలదని అన్నారు. అందరి ఆశలు, ఆకాంక్షలకు ప్రతీకగా పార్టీ నిలిచింది. పార్టీ లోపల ఎప్పుడూ విలువలు, విశ్వసనీయతకు పెద్దపీట వేస్తాం. నాపై ప్రేమాభిమానాలు చూపుతున్న కార్యకర్తలు, అభిమానులకు హృదయపూర్వక కృతజ్ఞతలు. వైసీపీని అభిమానించే ప్రతి ఒక్కరికీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు' అని వైఎస్ జగన్ తెలిపారు. ఈరోజు మరొక్కసారి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వైయస్సార్‌ను అభిమానించే ప్రతి గుండెకు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త, ప్రతి నాయకుడికి, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రజలందరికీ కూడా ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. ఇంకా వైయస్సార్‌ను ప్రేమించే ప్రతి గుండె, ఏ రాష్ట్రంలో ఉన్నా, ఆ ప్రతి గుండెకు ఈరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నానంటూ వైఎస్ జగన్ ప్రసంగాన్ని ముగించారు. పలువురు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నేతలు, నాయకులు, కార్యకర్తలతో పాటు పెద్ద ఎత్తున పార్టీ అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైసీపీ కేంద్ర కార్యాలయానికి పెద్ద ఎత్తున అభిమానులు, కార్యకర్తలు, నాయకులు తరలివచ్చారు. వైయస్సార్ చిత్రపటానికి పూలు సమర్పించి, నివాళులర్పించిన వైఎస్ జగన్, ఆ తర్వాత పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పార్టీ అభిమానులు, కార్యకర్తలు, నాయకులను ఉద్దేశించి ప్రసంగించారు.

## '22వేల పెట్టుబడితో నెలకు 3.5లక్షల ఆదాయం'..

మొదటి పేజీ తరువాయి

"ఇది ఏఐ జనరేటెడ్ విధానంలో సృష్టించిన నకిలీ పెట్టుబడి స్కామ్ వీడియో. ఫేస్‌బుక్‌లో ప్రధాని మోదీ మాట్లాడుతున్నట్టుగా ఏఐ ద్వారా డిజిటల్‌గా సృష్టించిన ఈ వీడియో పూర్తిగా నకిలీది. ప్రధాని నరేంద్ర మోదీ లేదా భారత ప్రభుత్వం ఇటువంటి ఏ పెట్టుబడి పథకాన్నీ ఆమోదించలేదు. ప్రోత్సహించలేదు. ఇలాంటి పోస్టులతో ఉన్న లింక్‌లపై ఎట్టిపరిస్థితుల్లోనూ క్లిక్ చేయవద్దు. ఎందుకంటే అవి ఫిషింగ్ ప్రయత్నాలు కావొచ్చు. మీ వ్యక్తిగత, ఆర్థిక వివరాలను ఆన్‌లైన్‌లో ఎవరితోనూ షేర్ చేయొద్దు. అప్రమత్తంగా, అప్‌డేట్‌గా ఉండండి. ఏఐ ఆధారిత ఆర్థిక మోసాలకు గురికావొద్దు" అని సూచించారు.

## ఆత్మకూరు పంప్ హౌస్ వద్ద కొండచిలువ

**భయాందోళనలో చెందిన సిబ్బంది ప్రజలు**

**ఆత్మకూరు మార్చి 12 సదా మీకోసం**

ఆత్మకూరు పట్టణంలోని బట్టేపాడు క్రాస్ రోడ్డు సమీపంలో ఉన్న పాత త్రాగునీటి కేంద్రం వద్ద



ఓ కొండచిలువ సంచారం కనిపించింది. అక్కడికి పెద్ద కొండచిలువ రావడంతో సిబ్బందికి భయాందోళనకు గురిచేసింది.. రాత్రి వేళలో పట్టణంలోని పలు ప్రాంతాలకు త్రాగునీటి విడుదల చేసేందుకు వచ్చిన సిబ్బందికి పైపుల వద్ద ఈ కొండచిలువ కనిపించడంతో ఒక్కసారిగా భయంతో కేకలు వేస్తూ బయటకు పరిగెత్తారు.స్థానికులు ఇతర సిబ్బందితో కలిసి ఈ కొండచిలువను కొట్టి చంపడం జరిగింది. కానీ జన సంచారం ఉండే ఈ ప్రాంతంలో కొండచిలువ ఎక్కడి నుండి వచ్చిందో అని స్థానికులలో ఆందోళన ఏర్పడింది.

## నిరసనలను లెక్క చేయని అమెరికా అధ్యక్షుడు

మొదటి పేజీ తరువాయి

వియత్నాం, తైవాన్, బంగ్లాదేశ్, మెక్సికో, జపాన్ దేశాలపై ఈ దర్యాప్తు జరగనుందని గ్రీర్ వెల్లడించారు. కాగా.. ఈ జాబితాలో కెనడా లేకపోవడం గమనార్హం. ఇతర దేశాలు అనుసరిస్తున్న అన్యాయమైన వాణిజ్య విధానాలను సవాలు చేసేందుకు అమెరికాకు ఉన్న శక్తిమంతమైన ఆయుధమే ఈ సెక్షన్ 301. తమ వాణిజ్య భాగస్వాములు అనుసరిస్తున్న ట్రేడ్ పాలసీలు అమెరికా వ్యాపారాలు, ప్రయోజనాలకు నష్టం కలిగిస్తున్నాయా? అనేదానిపై ఈ చట్టం కింద అమెరికా దర్యాప్తు చేసేందుకు వీలు లభిస్తుంది. ఒకసారి దర్యాప్తు ప్రారంభించిన తర్వాత.. అన్యాయమైన వాణిజ్య విధానాలపై అగ్రరాజ్యం సాక్ష్యాలను సేకరించే పనిలో ఉంటుంది. ఏదైనా దేశం తమకు నష్టం కలిగించేలా ట్రేడ్ పాలసీలను అనుసరిస్తుందని తేలితే.. ప్రపంచ వాణిజ్య సంస్థ అనుమతి లేకుండానే ఆ దేశంపై ఏకపక్షంగా చర్యలు తీసుకునేందుకు ఈ చట్టం కింద అధికారం ఉంటుంది. అలాంటి దేశాలపై చట్టబద్ధంగా భారీ సుంకాలు విధించడం లేదా ప్రతీకార చర్యలు తీసుకునేందుకు అమెరికాకు మార్గం లభిస్తుంది. చైనా లాంటి ప్రత్యర్థులతో పాటు భారత్ వంటి మిత్రపక్షాల పైనా అమెరికా ఈ దర్యాప్తు చేపట్టడం చర్చకు దారితీసింది. భారత్‌లోని కొన్ని వాణిజ్య విధానాల వల్ల మన మార్కెట్లపై అమెరికాకు పరిమితులు ఉంటున్నాయని చాలాకాలంగా అగ్రరాజ్యం ఆందోళన వ్యక్తంచేస్తోంది. కొన్ని ఉత్పత్తులపై భారత్ అమలుచేస్తోన్న అధిక సుంకాలు, స్థానిక తయారీ, డేటా స్టోరేజీ, టెక్నాలజీ నిబంధనలు వంటివాటిపై అమెరికా అభ్యంతరాలు తెలుపుతోంది. ఈ అంశాల పైనే కొన్నేళ్లుగా ఇరుదేశాల మధ్య వాణిజ్య చర్చలు జరుగుతున్నాయి. అయితే, తాజా దర్యాప్తుతో భారత్‌పై వెంటనే పెనాల్టీలు పడే అవకాశం లేనప్పటికీ.. భవిష్యత్తులో కొన్ని రంగాలపై ఇది ప్రతికూల ప్రభావం చూపించే ప్రమాదం ఉంది. దీంతో ఆయా రంగాల నుంచి ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

## దేశంలో గ్యాస్ సంక్షోభం

మొదటి పేజీ తరువాయి

పశ్చిమాసియా సంక్షోభ నేపథ్యంలో దేశంలో వంటగ్యాసు (ఎల్‌పీజీ) ఏజెన్సీల వద్ద ప్రజలు బారులు తీరుతున్నారు. ముఖ్యంగా వాణిజ్య సిలిండర్లను నల్లబజారులో కొనాల్సిన పరిస్థితి తలెత్తింది. నల్లబజారులో గ్యాస్ విక్రయాలను అరికట్టేందుకు చర్యలు చేపట్టినట్టు కేంద్రం ప్రకటించింది. ఎల్పీజీ సిలిండర్ల బుకింగ్ వ్యవధిని 21 రోజుల నుంచి 25 రోజులకు పెంచింది. వాణిజ్య సిలిండర్ల సరఫరాను సమీక్షించేందుకు చమురు మంత్రిత్వశాఖ ఓ కమిటీని ఏర్పాటుచేసింది. బుక్ చేసిన రెండున్నర రోజుల వ్యవధిలో గృహ వినియోగదారులకు సిలిండర్ అందజేసే విధానాన్ని కొనసాగిస్తున్నా మని తెలిపింది. వంటగ్యాసు సమస్యపై కేంద్ర ప్రభుత్వం హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ అధ్యక్షతన కీలక సమావేశం నిర్వహించింది. గృహ వినియోగదారులకే అత్యధిక ప్రాధాన్యం ఇచ్చేలా చూడాలంది. ముంబయి, దిల్లీ, బెంగళూరు సహా దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో హోటళ్లు, రెస్టారెంట్లు 'తాత్కాలికంగా' మూతబడటం ప్రారంభమైంది. దేశంలో చమురు, ఎల్పీజీ నిల్వలు సరిపడా ఉన్నాయని కేంద్రం చెబుతున్నప్పటికీ.. పలు ప్రాంతాల్లో కొరత ఆందోళన కలిగిస్తోంది. హోటళ్లు ప్రత్యామ్నాయ ఇంధనంపై దృష్టి సారిస్తున్నాయి. ఆలయాలు, మఠాలపై సైతం వంటగ్యాసు కొరత ప్రభావం కనిపిస్తోంది. అయోధ్యలోని ప్రసిద్ధ అమావా ఆలయంలో 'రామ్ రసోయి' అన్నదాన కేంద్రాన్ని తాత్కాలికంగా మూసివేశారు. మైక్రోవేవ్ అవెన్‌లు, ఇండక్షన్ ప్లేట్ల వాడకం ప్రారంభించాలని ఐఆర్‌సీటీసీ పశ్చిమ జోన్‌లోని కేటరింగ్ యూనిట్లను ఆదేశించింది.

## కోకాపేటలో అల్లు సినిమాస్ మల్టీప్లెక్స్



మొదటి పేజీ తరువాయి

అనంతరం డాల్బీ స్క్రీన్‌లో ప్రదర్శించిన పలు ప్రచార చిత్రాలను వీక్షించారు. ఈ ఈవెంట్‌లో దర్శకులు రాఘవేంద్రరావు, బోయపాటి శ్రీను, క్రిష్, నందినిరెడ్డి, పలువురు నిర్మాతలు, నటీనటులు పాల్గొన్నారు. 'అల్లు సినిమాస్'లో నాలుగు స్క్రీన్లు ఉండగా.. స్క్రీన్-1లో డాల్బీ విజన్ సౌలభ్యం ఉంది. ఇది ఆసియాలోనే అతి పెద్దదిగా 75 అడుగులు ఉంటుంది. ఉగాది సందర్భంగా ఈ మల్టీప్లెక్స్‌లో సినిమాలు ప్రదర్శన ప్రారంభం కానుంది. శుక్రవారం నుంచి 'బుక్ మై షో' వేదికగా బుకింగ్స్ ఓపెన్ కానున్నాయి. 'ధురంధర్: ది రివెంజ్' మూవీ ప్రీమియర్స్‌తో ప్రేక్షకులకు అనుమతి ఇచ్చే అవకాశం ఉంది.అంతకుముందు గురువారం సాయంత్రం ఈ వేడుక సినీ, రాజకీయ నాయకుల సమక్షంలో గ్రాండ్ గా జరిగింది.

## శరవేగంగా హైకోర్టు నిర్మాణ పనులు

### పనులను పరిశీలించిన చీఫ్ జస్టిస్

తెలంగాణ ప్రభుత్వం రాజేంద్రనగర్‌లో ప్రతిష్టాత్మకంగా హైకోర్టు భవన సముదాయం నిర్మాణం చేపట్టింది. ప్రస్తుతం ఈ ప్రాజెక్టులో భాగంగా జోన్-ఎలో 40 ఎకరాల విస్తీర్ణంలో ఇన్‌స్టిట్యూషనల్ భవనాల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. అదే విధంగా జోన్-ఎఎలో సుమారు 60 ఎకరాల భూమిని గౌరవ ముఖ్య న్యాయమూర్తి ,మరియు న్యాయమూర్తుల కోసం అవసరమైన సౌకర్యాలతో కూడిన నివాస విల్లాల నిర్మాణానికి కేటాయించారు. ఈ నివాస విల్లాల నిర్మాణానికి ఏప్రిల్ 5న భూమిపూజ కార్యక్రమం నిర్వహించాలని న్యాయవ్యవస్థ అధికారులు నిర్ణయించారు. నేపథ్యంలో గురువారం గౌరవ ముఖ్య న్యాయమూర్తి ఆపరేష్ కుమార్ సింగ్ , గౌరవ న్యాయమూర్తులు మరియు రోడ్లు-భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ కలిసి నిర్మాణ స్థలాన్ని సందర్శించారు. కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టాలని రోడ్లు-భవనాల శాఖ అధికారులకు సూచించారు. అలాగే పనులు వేగంగా ముందుకు సాగేందుకు కాంట్రాక్టర్ సంస్థ ప్రతినిధులతో కలిసి సమన్వయం చేసుకుని అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## ఆరులక్షల టన్నలు యూరియా కేటాయించండి

### కేంద్రానికి మంత్రి తుమ్మల లేఖ

ఈ ఏడాది ఖరీఫ్ కోసం ముందస్తుగా యూరియా నిల్వలు సిద్ధం చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది ఈ నేపథ్యంలో రానున్న మూడు నెలలకు.. ఆరు లక్షల మెట్రిక్ టన్నులు యూరియా కేటాయించాలని కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. ఏప్రిల్, మే, జూన్‌కు
నెలకు 2 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమని స్పష్టం చేసింది. ఈ మేరకు కేంద్ర మంత్రి జేపీ నడ్డాకు లేఖ రాసినట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం హైదరాబాద్‌లో వెల్లడించారు. ఖరీఫ్ ప్రారంభానికి రాష్ట్రంలో సుమారు 50 వేల టన్నుల ప్రారంభ నిల్వలు మాత్రమే ఉండే అవకాశం ఉందన్నారు. తెలంగాణలో 70 శాతం పంటలు ఖరీఫ్ సీజన్‌లోనే సాగవుతాయని మంత్రి తుమ్మల వివరించారు. జులై, ఆగస్టులలో యూరియా డిమాండ్ గరిష్ఠంగా పెరిగే అవకాశం ఉందని అభిప్రాయ పడ్డారు. నెలకు సుమారు 3 లక్షల మెట్రిక్ టన్నులు అవసరమవుతుందని తెలిపారు.

# కేంద్ర మాజీ మంత్రి కావూరి సాంబశివరావు పార్థివ దేహానికి నివాళులు అర్పించిన పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ...



**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కేంద్ర మాజీ మంత్రి కావూరి సాంబశివరావు మృతి చెందిన విషయం తెలియగానే పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వర రావుతో కలిసి వారి నివాసానికి వెళ్లిపార్థీవ దేహానికి పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా చైర్మన్ గాంధీ మాట్లాడుతూ కావూరి సాంబశివరావు మంచి నాయకుడని, ఆయన మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కావూరి సాంబశివరావు మృతి చెందడం చాలా బాధకరమైన విషయం అని, ఆయన మరణం తీరని లోటు అని, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుణ్ణి మనసారా ప్రార్థిస్తున్నాను అని ,వారికి సద్గతి ప్రాప్తించాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని మనసారా ఆ భగవంతున్ని ప్రార్థిస్తూన్నానని తెలియచేసారు.

# గోస్పెల్ గ్లోబల్ మినిస్ట్రీస్ 35వ వార్షికోత్సవ వేడుకలు...






**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్పల్లిలోని గోస్పెల్ గ్లోబల్ మినిస్ట్రీస్ వారి 36వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని, అలాగే తెలంగాణ ప్రభుత్వం మైనార్టీ సంక్షేమానికి అందిస్తున్న సహకారంతో క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షల సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం బిషప్ ఆర్ ఏ పౌల్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా కూకట్పల్లి ఇన్‌చార్జ్ , టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయనతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.అలాగే క్రిస్టియన్ అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై క్రిస్మస్ నూతన సంవత్సర శుభాకాంక్షలను పరస్పరం పంచుకున్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు సభ్యులు సమాజంలో ఐక్యత, శాంతి, సోదరభావం పెంపొందించేందుకు ఇలాంటి సమావేశాలు ఎంతో అవసరమని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గాలి బాలాజీ , పుష్ప రెడ్డి,గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, గంధం రాజు , దినేష్ కుమార్,శివ చౌదరి , సుజాత, వాణి, శైలజ, శ్రీకాంత్ పటేల్ ,పులి శివ గౌడ్, నాయుడు,మదన్ మోహన్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# శిల్ప బృందావనంలో ఘనంగా స్వామివారి రథగమన రథోత్సవం...



**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
శేర్లింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్లో గల శిల్పా బృందావన్ రామాలయంలో వైభవంగా స్వామివారి రథగమన రథోత్సవం జరిగింది. ఈ సందర్భంగా భక్తిశ్రద్ధలతో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్ రావు కుటుంబ సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

# ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**భారతీయ వెలుగు,హైదరాబాద్, మార్చి 12:**
జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అక్క జన్మదినం సందర్భంగా గురువారం బర్కత్ పుర విక్రమ్ నగర్ లోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో తెలంగాణ జాగృతి విద్యార్థి విభాగం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు గుమ్మడి క్రాంతి ఆధ్వర్యంలో అభిమానులు, కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో శేఖర్, కార్తీక్, ఓంకార్, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

# అంబర్‌పేటలో కల్తీ పెరుగు స్వాధీనం

కల్తీ జాబితాలో పెరుగు కూడా చేరింది. నగరంలోని అంబర్‌పేటలో 2,500 కిలోల కల్తీ పెరుగును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పాలలో కాస్టిక్ సోడా వినియోగించి పెరుగు తయారు చేస్తున్నట్లు తనిఖీల్లో గుర్తించారు. అంబర్‌పేట పోలీసులు, ఖైరతాబాద్ టాస్క్‌ఫోర్స్, జీహెచ్ఎంసీ ఫుడ్ సేఫ్టీ అధికారులు కలిసి ఈ తనిఖీలు చేపట్టారు. పెరుగు శాంపిళ్లను ల్యాబ్‌కు పంపారు. పెరుగు తయారీదారులపై చర్యలు తీసుకుంటామని అన్నారు.

# "షీ టీమ్" ఆధ్వర్యంలో ఘనంగా

» అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు
» వికారాబాద్ ఎస్పీ స్నేహ మెహ్రా









**భారతీయ వెలుగు:చీఫ్ బ్యూరో/వికారాబాద్, మార్చి:12,**
జిల్లా "షీ టీమ్" ఆధ్వర్యంలో స్థానిక మహావీర్ మెడికల్ కాలేజీలో మహిళా దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా ముఖ్య అతిథిగా, వికారాబాద్ మునిసిపల్ చైర్మెన్ శ్రీమతి గడ్డం అనన్య, గౌరవ అతిథిగా విచ్చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఎస్పీ విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళలు తమపై తాము నమ్మకాన్ని పెంచుకుని, ఆత్మవిశ్వాసంతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. సమాజంలో మహిళలు, చిన్నారులు, వృద్ధుల భద్రతను కాపాడాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని, మహిళలు మానసికంగా,శారీరకంగా ధృడంగా ఉన్నప్పుడే శక్తివంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని ఆకాంక్షించారు. ప్రతి మహిళా తన హక్కులపై, తమ రక్షణ కోసం ఉన్న చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మహిళల భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ శాఖ అత్యున్నత ప్రాధాన్యతనిస్తోందని, ముఖ్యంగా ఈవ్ టీజింగ్, సైబర్ వేధింపుల నివారణకు 'షీ టీమ్స్' నిరంతరం నిఘా ఉంచుతాయని స్పష్టం చేశారు. ఎవరైనా వేధింపులకు గురైతే భయపడకుండా తక్షణమే డైల్ 100 లేదా షీ టీమ్ నంబర్లకు సమాచారం అందించాలని, బాధితుల వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని ఆమె భరోసా ఇచ్చారు. అనంతరం ఎస్పీ విద్యార్థినులతో కలిసి కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సమాజంలో మహిళలు, పిల్లలు, వృద్ధులపై జరిగే ఎలాంటి వేధింపులనైనా సహించబోమని, అన్యాయం జరిగినట్లు తమ దృష్టికి వస్తే బాధ్యతాయుతంగా స్పందిస్తామని విద్యార్థులందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ వేడుకల్లో వికారాబాద్ మున్సిపల్ చైపర్సన్ గడ్డం అనన్య, జిల్లా అదనపు ఎస్పీ రాములు నాయక్, జిల్లా విద్యాశాఖాధికారి రేణుకా దేవి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి స్వర్ణలత, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, మహిళా పిఎస్ ఇన్‌స్పెక్టర్ సరోజ, మహావీర్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ బాస్కర్ రాజు , షీ టీమ్ సిబ్బంది, వైద్య విద్యార్థినులు, జిల్లా పోలీస్ శాఖ లోని ఉమెన్ అధికారులు అధ్యాపకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అట్టహాసంగా చక్కెర పరిశ్రమ ప్రారంభం

» సంతోషం వ్యక్తం చేసిన రైతులు






**జహీరాబాద్ భారతీయ వెలుగు ప్రతినిధి మార్చి 12:**
జహీరాబాద్ ప్రాంత రైతులకు ముఖ్య ఆధారంగా ఉన్న చక్కెర కర్మాగారం మళ్లీ ప్రారంభం కానుండడంతో స్థానిక రైతులు సంతోషం వ్యక్తం చేశారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం కొత్తూరు బి గ్రామంలో ఉన్న చక్కెర పరిశ్రమలో మరమత్తులు చేసి గురువారం పూజలు నిర్వహించారు. ఓంకార్ సాఖర్ కార్ఖాన ప్రైవేట్ లిమిటెడ్ యూనిట్ నంబర్ 17 పేరుతో పరిశ్రమ యజమానులు గ్రామ సర్పంచ్ ప్రతినిధి మల్లికార్జున్, గ్రామ కార్యదర్శి సంగారెడ్డి, గ్రామ ఆయా పార్టీల నాయకులు, నర్సింహారెడ్డి, ధర్మేందర్, బాబు, రైతులు పాల్గొని పూజలు చేశారు. అనంతరం ఎద్దుల బండ్లపై తెచ్చిన చేరుకును క్రసింగ్ కొరకు ట్రయల్ చేశారు. పరిశ్రమ ప్రాంగణంలో రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో యజమాని ఓం రాజ్ బోత్రే మాట్లాడుతూ చక్కెర కర్మాగారానికి పూర్వ వైభవం తీసుకువచ్చి, స్థానిక జహీరాబాద్ ప్రాంతంలో పండించే చేరుకును రైతుల మద్దతుతో మొత్తం క్రసింగ్ చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. మిగతా చక్కెర పరిశ్రమలు ఇచ్చే చెరుకు మద్దతు ధర కంటే అధికంగా ఇచ్చి రైతుల ను ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. అనంతరం కొందరు రైతులు మాట్లాడుతూ, మూతపడ్డ చెరుకు పరిశ్రమ మళ్ళీ గానుగ ఆడించడానికి సిద్ధం కావడంతో తమ గుండెల్లో ఆనందం నిండిందని అన్నారు. చెరుకు పరిశ్రమ మళ్ళీ ప్రారంభం కావడంతో ఇక్కడి ప్రాంతానికి కళ వచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పరిశ్రమ వైస్ చైర్మన్ సాగర్ మార్తాండే, అఫ్రోజ్ పటేల్, కొత్తూరు సర్పంచ్ ప్రతినిధి మల్లికార్జున్, దిడిగి సర్పంచ్ ప్రతినిధి సోమప్ప, ఉప సర్పంచ్ సురేష్, మాజీ సర్పంచ్ నర్సింలు, సిడిసి సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ధ్యేయంగా సాగిన "జగన్" పాలన: మాజీ ఎమ్మెల్యే "సత్తి"

» ఘనంగా వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం






**భారతీయ వెలుగు, తూ గో జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి,అనపర్తి):**
చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా పేదల సంక్షేమమే ధ్యేయంగా సాగిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలన ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందని అనపర్తి మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు.గురువారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ కేంద్రం"అనపర్తి" ఎర్ర కాలువ వంతెన వద్ద ఉన్న వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి ముందుగా మాజీ ఎమ్మెల్యే "సత్తి" పూలమాల వేసి నివాళు లర్పించారు.అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రస్థానం అప్పటి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జగ్గంపేట వేదికగా ప్రారంభమైందని తెలిపారు.2014-19 మధ్య పార్టీలకతీతంగా అర్హులైన అన్ని వర్గాల పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైసిపి ప్రభుత్వానిది అని మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి తెలిపారు.రాబోయే రోజుల్లో పార్టీ విజయ దుందుభి మోగిస్తుందని మాజీ ఎమ్మెల్యే ధీమా వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ అనపర్తి మండల కన్వీనర్ సత్తి రామకృష్ణారెడ్డి(రాంబాబు), పార్టీ అనపర్తి టౌన్ అధ్యక్షులు నల్లమిల్లి మురళీమోహన్ బాలకృష్ణారెడ్డి (మురళి), సర్పంచ్ వారా కుమారి, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు నందిక ప్రమీల, సత్తి వెంకటరెడ్డి, సత్తి గంగిరెడ్డి, ఎంపీటీసీలు కొండేటి భీమేష్, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

# ఏ.ఎస్.పేట దర్గా వ్యవహారంలో హైకోర్టు కీలక ఆదేశాలు

» ఈఓ షేక్ మహమ్మద్ హుస్సేన్‌పై సమగ్ర విచారణకు వక్ఫ్ బోర్డుకు ఆదేశం
» రిట్ పిటిషన్ 35922/2025 పై ఉన్నత న్యాయస్థానం స్పష్టమైన మార్గదర్శకాలు



**భారతీయ వెలుగు/ ఎస్. పి.ఎస్.ఆర్ నెల్లూరు జిల్లా. అనుమసముద్రంపేట / శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా:**
నెల్లూరు జిల్లా అనుమసముద్రంపేట (ఏ.ఎస్.పేట)లో ఉన్న చారిత్రాత్మక శ్రీ హజరత్ ఖాజా నాయబ్ రసూల్ దర్గా నిర్వహణకు సంబంధించి వచ్చిన ఫిర్యాదులపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది.రిట్ పిటిషన్ నం. 35922/2025ను విచారించిన ఉన్నత న్యాయస్థానం, దర్గాలో పరిపాలన మరియు నిధుల వినియోగంపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు సమగ్ర మరియు నిష్పాక్షిక విచారణ చేపట్టాలని ఆదేశించింది.రిట్ పిటిషన్‌తో కదిలిన వ్యవస్థ దర్గా పరిపాలనలో అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ కొందరు భక్తులు ఆధారాలతో హైకోర్టును ఆశ్రయించారు. పిటిషనర్లు సమర్పించిన అంశాలను పరిశీలించిన ఉన్నత న్యాయస్థానం, విషయంపై పూర్తి స్థాయి విచారణ జరిపి నివేదిక సమర్పించాలని వక్ఫ్ బోర్డు అధికారులను ఆదేశించింది.

వక్ఫ్ చట్టం ప్రకారం విచారణ

హైకోర్టు తన ఉత్తర్వుల్లో వక్ఫ్ చట్టంలోని సెక్షన్ 70 మరియు 71 ప్రకారం వచ్చిన ఫిర్యాదులపై సమగ్రంగా మరియు నిష్పాక్షికంగా విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. గతంలో జరిగిన విచారణ సరిపోదని భావించిన కోర్టు, పూర్తి స్థాయి విచారణ అవసరమని పేర్కొంది. భక్తుల ఆశాభావం దర్గా వ్యవహారాలపై పారదర్శకత రావాలని చాలా కాలంగా కోరుతున్నామని భక్తులు పేర్కొన్నారు. హైకోర్టు జోక్యం చేసుకోవడంతో నిజానిజాలు వెలుగులోకి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.
"పవిత్ర స్థలాల పరిపాలన పారదర్శకంగా ఉండాలి. హైకోర్టు ఆదేశాలతో నిజం వెలుగులోకి వస్తుందని విశ్వసిస్తున్నాం," అని భక్తులు తెలిపారు.

# అణగారిన వర్గాల అభ్యున్నతికి వైఎస్సార్ సీపీ కృషి: చంటి, సింహాచలం




**భారతీయ వెలుగు, తూ గో జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి,అనపర్తి/పెదపూడి):**

వైఎస్సార్ సీపీ 16 వ ఆవిర్భావ దినోత్సవ వేడుక పెదపూడి మండలంలో ఘనంగా నిర్వహించారు.ఎంపిటిసి సమ్మంగి దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలో అనపర్తి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు సాంబత్తుల చంటి, నియోజకవర్గ చేనేత విభాగం అధ్యక్షులు పప్పు సింహాచలం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం సాంబత్తుల చంటి, సింహాచలం మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు పేదల పక్షాన నిలబడి చారిత్రాత్మక విజయాలు సాధించడం జరిగిందని తెలిపారు.ముఖ్యంగా అణగారిన వర్గాల అభ్యున్నతికి పార్టీ చేస్తున్న కృషి మరువలేనిదని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల రైతు విభాగం అధ్యక్షులు మార్ని వెంకట రావు, మండల ఎస్సీ విభాగం ప్రధాన కార్యదర్శి అందుగుల అబ్బు,నర్ల శ్రీను,తిప్పన వెంకట రమణ,ఉడతా రాజు, పప్పు జానకి రామ్,కాకర ఏసు బాబు,కొంగర భద్రం,కాటయ్య,చిమ్మ శ్రీనివాస్,డి దుర్గా ప్రసాద్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# సమస్యల పరిష్కారానికే ప్రజాపాలన

» అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

**భారతీయ వెలుగు:చీఫ్ బ్యూరో/వికారాబాద్, మార్చి:12,**
ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజాపాలన ప్రగతి ప్రణాలిక ఎంతగానో దోహదపడుతుందని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. వికారాబాద్ పట్టణ కేంద్రంలో నర్సింగ్ ఫంక్షన్ హాల్ నందు 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక పై సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, చైర్మన్ లకు శిక్షణ సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ గ్రామ పంచాయతీ ఎన్నికలలో విజయం సాధించి ఎన్నికైన నూతన సర్పంచ్ లు, పురపాలక సంఘం ఎన్నికల లో విజయం సాధించి ఎన్నికైన మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లకు స్పీకర్ ముందుగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైనమిక్ నాయకత్వం లో రాష్ట్రం నందు ప్రజాపాలన జరుగుతున్నదన్నారు. రాష్ట్రంలో, దేశంలో పెద్ద స్థాయికి ఎదిగిన ప్రజాప్రతినిధులు ఎక్కువ మంది సర్పంచ్ లుగా, కౌన్సిలర్లు గా రాజకీయ జీవితం ప్రారంభించిన వారేనని, నేను కూడా ఎంపీటీసీ గా రాజకీయ జీవితం ప్రారంభించి ఎంపీపీగా శాసనసభ్యునిగా, మంత్రిగా, ఇప్పుడు రాష్ట్రంలో శాసన వ్యవస్థలో





ఉన్నతమైన అసెంబ్లీ స్పీకర్ గా ఉన్నానని తెలిపారు. కింది స్థాయి నుండి వచ్చిన ప్రజాప్రతినిధులకు సామాజిక అంశాలు, పేదలకు అందించాల్సిన సేవలపై ఎక్కువ అవగాహన ఉంటుందని ఆయన అన్నారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు అందించే బాధ్యత స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులపై ఉంటుందని, ఎన్నికైన సర్పంచ్ లు, చైర్మన్లు, కౌన్సిలర్లలో ఎక్కువ మంది కొత్తవారే కాబట్టి, ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా మీ



విధులు, మీరు చేయవలసిన పనులపై మీకు సంపూర్ణ అవగాహన కలుగుతుందని తద్వారా మీరు ప్రజలకు పూర్తి స్థాయిలో సేవలను అందించగలుగుతారని ఆయన తెలిపారు. ప్రభుత్వానికి ప్రజాప్రతి నిధులు, ప్రభుత్వ ఉద్యోగులు రెండు కళ్ళ లాంటి వారు, అదేవిధంగా బండికి రెండు చక్రాల లాంటి వారని కలిసి పనిచేస్తేనే మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. పథకాలు సమర్ధవంతంగా ప్రజలకు అందాలంటే అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేయాలని స్పీకర్ సూచించారు. ఇప్పుడు గెలిచిన సర్పంచ్ లు, చైర్మన్లు, వార్డుల సభ్యులు అదృష్టవంతులు, రాష్ట్రంలో ఇందిరమ్మ పాలన నడుస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజారంజక పరిపాలన జరుగుతున్నదని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు ఇప్పుడు పదవిలో ఉన్న మీ ద్వారా అమలవుతాయి కాబట్టి మీకు మంచి పేరు వస్తుందని ఆయన అన్నారు. ముఖ్యంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సబ్సిడీపై గ్యాస్ సిలిండర్ , సన్న బియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఇళ్ళు, కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్, డ్వాక్రా మహిళలకు ఉచిత రుణాలు వంటి సంక్షేమ పథకాల అమలు గురించి అందరికీ అవగాహన కలిగించి అర్హులైన వారందరికీ అందే విదంగా పనిచేయాలని ఆయన తెలిపారు.
తులం బంగారం, మహిళలకు ఆర్థిక భరోసా, పెన్షన్ల డబ్బులు పెంచడం వంటి వాటి గురించి మిమ్మల్ని ప్రజలు అడిగినప్పుడు మీరు వారికి అర్థమయ్యే విదంగా గత ప్రభుత్వం చేసిన ఏడు లక్షల కోట్ల రూపాయల అప్పులు, ఆర్థిక విధ్వంసం, ఇప్పుడు నెలకు 6500 కోట్ల రూపాయలు మిత్తి కడుతున్న విషయాన్ని ప్రజలు అర్థం చేసుకుంటారని, ఆర్థిక పరిస్థితులు చక్కబడగానే త్వరలోనే ఇచ్చిన హామీలు నెరవేర్చడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. వేలు, లక్షల మందిలో ఒక్కరికి ప్రజాప్రతినిధులుగా ఎన్నికయ్యే అవకాశం వస్తుంది, మీకు వచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రజల మనసులో నాటుకుపోయే విదంగా పనిచేయాలని సూచించారు. ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు, మిగిలిన సమయంలో అందరూ కలిసి సమిష్టిగా గ్రామాలను, వార్డులను అభివృద్ధి చేసుకోవాలని అర్హులైన వారికి సంక్షేమ పథకాలను అందించాలని తెలిపారు. వికారాబాద్ జిల్లా నుండి ముఖ్యమంత్రి, స్పీకర్ వంటి ఉన్నత స్థానాలలో ఉన్నామని నిధులు మంజూరు చేయించే బాధ్యత మాదని సమర్ధవంతంగా ఖర్చు చేసే బాధ్యత ప్రజా ప్రతినిధులదని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజాప్రనిధుల భాగస్వామ్యం, సహకారం అవసరమన్నారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందే విధంగా కృషి చేస్తామన్నారు. గ్రామ సభల్లో ప్రజా సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువస్తే సమస్యలు పరిష్కరించ బడతాయని కలెక్టర్ తెలిపారు. తాండూర్ శాసన సభ్యులు బుయ్యాని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులుగా ప్రజలకు సేవచేయడం అదృష్టంగా భావించాలన్నారు. 99 రోజులుగా నిర్వహించే ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక లో సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పారిశుధ్యంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులు జవాబుదారీ తనంతో పనిచేయాలని కోరారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ స్నేహమేహర, అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, జడ్పీ సీఈఓ సుధీర్, డి.మంగిలాల్, ఆర్డీవో వాసు చంద్ర, గ్రంధాలయ సంస్థ చైర్మన్ రాజేష్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ లు గడ్డం అనన్య, పట్లోళ్ల నీరజ, రజిత లతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎన్‌పీపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా గవ్వల భరత్ కుమార్

» పార్టీని బలోపేతం చేసి యువతను రాజకీయాల్లోకి ఆహ్వానించాలని పార్టీ జాతీయ అధ్యక్షులు, మేఘాలయ సీఎం కొంద్రాడ్ సంగ్మా సూచన

**భారతీయ వెలుగు,హైదరాబాద్, మార్చి 12:**
నేషనల్ పీపుల్స్ పార్టీ (ఎన్ పీపి) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా గవ్వల భరత్ కుమార్‌ను పార్టీ జాతీయ నాయకత్వం నియమించింది. ఇప్పటి వరకు తెలుగు రాష్ట్రాలకు ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేసిన ఆయన సేవలను గుర్తించి ఈ కీలక బాధ్యతలను అప్పగించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.
తెలంగాణలో పార్టీ కార్యకలాపాలను మరింత విస్తరించి ప్రజలకు చేరువ



చేయడంలో గవ్వల భరత్ కుమార్ కీలక పాత్ర పోషిస్తారని పార్టీ నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు. ముఖ్యంగా యువతను రాజకీయాల్లోకి తీసుకురావడంలో ఆయన చేసిన కృషి ప్రత్యేకంగా గుర్తింపు పొందింది.
గవ్వల భరత్ కుమార్ గతంలో బీసీ జాతీయ సంక్షేమ సంఘంలో కీలక బాధ్యతలు నిర్వహించారు. అలాగే బీసీ యువజన సంఘం, బీసీ విద్యార్థి సంఘాల్లో నాయకత్వం వహిస్తూ బీసీ వర్గాల హక్కుల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారు. యువత సమస్యలపై నిరంతరం స్పందిస్తూ పలు ఉద్యమాలు నిర్వహించారు.
ఈ సందర్భంగా గవ్వల భరత్ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన నేషనల్ పీపుల్స్ పార్టీ జాతీయ అధ్యక్షులు, మేఘాలయ ముఖ్యమంత్రి కొంద్రాడ్ సంగ్మా, జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు జేమ్స్ సంగ్మా, జాతీయ ప్రధాన కార్యదర్శి పక్నా బాగే, జాతీయ యువజన సంఘం అధ్యక్షులు నీఖా నంక్ల తదితర నేతలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.
రాష్ట్రంలో పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేసి ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని ఆయన తెలిపారు. తెలంగాణలో పార్టీ అభివృద్ధి కోసం అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని ముందుకు సాగుతామని, ముఖ్యంగా యువతను రాజకీయాల్లోకి తీసుకువచ్చి కొత్త నాయకత్వాన్ని తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని గవ్వల భరత్ కుమార్ పేర్కొన్నారు.
ఈ నియామకంతో తెలంగాణలో నేషనల్ పీపుల్స్ పార్టీకి మరింత బలం చేకూరుతుందని పార్టీ నేతలు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# నెల్లూరు జిల్లాకు రూ.110.97 కోట్ల మంజూరు.

**భారతీయ వెలుగు/ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.**
ప్రభుత్వం తరపున ౹ావీ కిసాన్, అన్నదాత సుఖీభవ పథకం నిధులు మంజూరయ్యాయి. నెల్లూరు జిల్లాలోని రైతులకు రూ. 110.97 కోట్లు మంజూరైనట్లు వ్యవసాయ శాఖ అధికారిణి సత్యవాణి తెలిపారు. శుక్రవారం నగదు జమ కానుంది. ఉదయగిరికి రూ. 25.74 కోట్లు, ఆత్మకూరుకు రూ. 19.59కోట్లు, కావలికి రూ. 10.14 కోట్లు, కోవూరుకు రూ. 9.30 కోట్లు, సర్వేపల్లికి రూ. 15.84, నెల్లూరుకు రూ. 2.97కోట్లు, వెంకటగిరికి రూ. 9.07కోట్లు, కందుకూరుకు రూ. 18.33 కోట్లు మంజూరయ్యాయని పత్రికా ముఖంగా తెలియజేశారు.



# ఇంటి పన్నుల వసూలపై కీలక ఆదేశాలు..

» జిల్లా పంచాయతీ అధికారిని డి. వసుమతి



అనుమసముద్రంపేట మండలం ఎంపీడీవో కార్యాలయానికి జిల్లా పంచాయతీ అధికారిణి డి.వసుమతి గురువారం వచ్చారు. పంచాయతీ కార్యదర్శులతో సమావేశమయ్యారు. పొదుపు మహిళలు, అంగన్వాడీ సిబ్బందిని సమన్వయం చేసుకుని మార్చి 20వ తేదీ లోపు 100% ఇంటి పన్నుల వసూలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రసన్నకుమారి, డిప్యూటీ ఎంపీడీవో మునిరత్నం, కార్యదర్శులు పాల్గొన్నారు.


# శేర్లింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యం... పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ

**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని వాంబే గృహ సముదాయంలో రూ.37 లక్షల 50 వేల రూపాయలతో నూతనంగా చేపట్టబోయే అండర్ గ్రౌండ్ డ్రైనేజి పైప్ లైన్ నిర్మాణం పనులకు పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, జలమండలి అధికారులతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు.
ఈ సందర్భంగా చైర్మన్ గాంధీ మాట్లాడుతూ భూగర్భ డ్రైనేజి సమస్య పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళు తున్నాం అని, పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతి మెరకు మా దృష్టికి వచ్చిన సమస్యలను



పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవతో ఈ రోజు వాంబే గృహ సముదాయంలో రూ.37 లక్షల 50 వేల రూపాయల తో నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని తెలియచేసారు. అత్యవసరం ఉన్న చోట , నిత్యం పొంగుతున్న ప్రాంతలలో ప్రథమ ప్రాధాన్యతగా పనులు పూర్తి చేస్తామని తెలియచేశారు. ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి కి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ ,కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని చైర్మన్ గాంధీ తెలియచేసారు.
ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు జిఎం హరీష్ , డీజీఎం శ్రీనివాస రాజు, మేనేజర్ ఝాన్సీ నాయకులు, కార్యకర్తలు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# కొలను రాఘవరెడ్డి గార్డెన్స్ లో పెళ్లి వేడుకలకు హాజరైన వడ్డేపల్లి రాజేశ్వరరావు...



**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
నిజాంపేట్ లోని కొలన్ రాఘవ రెడ్డి గార్డెన్స్ లో నిర్వహించిన స్వేత, నరేష్ వివాహ వేడుకలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను అభినందించి వారికి ఆశీస్సులు అందజేశారు.
ఈ సందర్భంగా రాజేశ్వరరావు నూతన వధూవరులను నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వదించారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

## భారతీయ జనతా పార్టీ రాష్ట్ర డాక్టర్ సెల్ కన్వీనర్ గా

# డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి నియామకం

**భారతీయ వెలుగు:చీఫ్ బ్యూరో/వికారాబాద్, మార్చి:12,**
ప్రాచీన భారతీయ సనాతన ధర్మభద్దులు ఎన్ని కష్టాలు-నష్టాలు అవమానాలు, నిందారోపణలు వచ్చినా నిలబడి కొట్లాడీ ఎదుర్కొనే వ్యక్తులు ఉన్నందుకే భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోది నాయకత్వంలో దేశ, విదేశాలకు చెందిన నాయకుల, వ్యాపారాలు, సామాన్య ప్రజలు, కార్మికులు, కర్శకులు, సరిహద్దులను రక్షిస్తున్న సైనికుల మన్ననలు పొంది పాలనా లో వివక్షలు లేకుండా ముందుకు సాగుతోందని, హైందవ సమాజం పేర్కొంటుంది. సిద్ధాంతాలకు కట్టుబడిన వ్యక్తులను దేశ రాజధాని ఢిల్లీ మొదలుకొని కన్యాకుమారి నుండి కాశ్మీర్, హటక్ నుండి కటక్ సరిహద్దు లోపల ఐదు కుటుంబాలు జీవిస్తున్న ఆవాసాల యందు గల దేశ భక్తులను, ధర్మం వ్యతిరేకుల వివరాలు బిజెపి పార్టీ లోపల వెలుపల వ్యక్తుల, సంపూర్ణ సమాచారం మోదీ మెమోరీలో ఫీడ్ చేసుకోవడం జరిగిందని ఆ పార్టీ జాతీయ స్థాయి అంతరంగిక వ్యక్తి పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, రాష్ట్రాల్లో పార్టీ నష్ట పోవడానికి రాష్ట్ర నాయకులుగా చెలామణి అవుతూ జిల్లా నాయకత్వాలను కొందరితో విడదీయని మైత్రి ఏర్పర్చుకొని కొత్త



నాయకత్వాలను, వ్యక్తులను దెబ్బతీయడం పార్టీ ఎదుగుదల ను అడ్డుకోవడం వంటి కపట రాజకీయాలు నడపటం కారణంగానే నష్టం వాటిల్లినట్లు అంచనాకు వచ్చినట్లు తెలిపారు. సీనియార్టీ, లోకల్-నాన్ లోకల్ తేడాలతో నాయకత్వాలను దెబ్బతిస్తున్న వారిని గుర్తించిన కేంద్ర పరిశీలకులు రాష్ట్ర కమిటీ తప్పిదాలను సరిదిద్దుకోవడానికి నిర్ణయించినట్లు సమాచారం. ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, పార్టీ రాష్ట్రము, జిల్లా, పట్టణాల, మండలాల హోదాలను అడ్డుపెట్టుకొని పార్టీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా పనిచేసే వారి పూర్తి సమాచారం హై కామాండ్ వద్ద ఉన్నందున సదరు వ్యక్తులపై చర్యలకు అవకాశం కోసం ఎదురు చూస్తున్నట్లు తెలిపారు. తప్పిదాలను సరి







దిద్దుకోవడం లో భాగంగానే వికారాబాద్ జిల్లా మాజీ అధ్యక్షుడు కొప్పుల రాజశేఖర్ రెడ్డికి రాష్ట్ర స్థాయిలో నియమించినట్లు తెలిసింది. ప్రజల సమస్యలను ముందుకు తీసుకువెళ్తూ ఎన్నో సంవత్సరాలు గా చేస్తున్న సేవలకు గుర్తింపుగా నేడు మరో ఈ బాధ్యత లభించడం మా అందరికీ ఎంతో ఆనందాన్ని కలిగించినట్లు,డాక్టర్ నాయకత్వం, మీ దూరదృష్టి, మీ కృషి, పట్టుదల పార్టీ బలోపేతానికి ప్రజాసేవకు మరింత దోహదం చేస్తాయని నమ్ముతున్నామని పలువురు కార్యకర్తలు సంతోషాలను వెల్లడిస్తున్నారు. వికారాబాద్ జిల్లాకు చెందిన బిజెపి నాయకుడిగా మీరు రాష్ట్ర స్థాయిలో ఈ బాధ్యతలు చేపట్టడం మన జిల్లా కార్యకర్తలకు నాయకులకు గర్వకారణంగా ప్రకటించారు.
ఈ కొత్త బాధ్యతల్లో మరింత విజయాలు సాధించి పార్టీకి, సమాజానికి సేవ చేయాలని మనస్పూర్తిగా కోరుకుంటూ మీ రాజకీయ ప్రయాణం ఎల్లప్పుడు విజయవంతంగా కొనసాగాలని,సనాతన ధర్మ రక్షకుడుగా వికారాబాద్ జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ మెడికల్ సెల్ కు రాష్ట్ర కన్వీనర్ గా నియమితులు అయ్యారు. మీ నియామకం పార్టీ పట్ల అంకితభావం కృషి ప్రజా సేవకు నిదర్శనం మీ నాయకత్వంలో పార్టీ భావజాలం మరింత బలంగా ప్రజల్లోకి చేరి తెలంగాణలో భారతీయ జనతా పార్టీ విజయం సాధించాలని ఆకాంక్షిస్తూమీ భవిష్యత్తు బాధ్యతలతో విజయాలు సాధించాలని హృదయ పూర్వకంగా కోరుకుంటున్నట్లు వారు ప్రకటించారు.

# 16నుంచి ఒంటిపూట బడులు

తెలంగాణ రాష్ట్రంలో ఎండల తీవ్రత దృష్ట్యా పాఠశాల విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు మార్చి 16 నుంచి ఏప్రిల్ 23 వరకు ఒంటిపూట బడులు నిర్వహించనున్నట్లు అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ప్రతిరోజూ ఉదయం 8:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు తరగతులు జరుగుతాయి. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్నం 12:30 గంటలకు భోజనం వడ్డించిన తర్వాత విద్యార్థులను ఇంటికి పంపిస్తారు. టెన్త్ ఎగ్జామ్స్ జరిగే స్కూళ్లలో షెడ్యూల్ మారుతుంది. అక్కడ మధ్యాహ్నం 1:00 గంట నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు ఒంటిపూట బడులు నిర్వహిస్తారు.

# బిజెపి రాష్ట్ర ప్రొఫెషనల్ సెల్ కన్వీనర్ గా బాల్ద అశోక్...



**భారతీయ వెలుగు శేరిలింగంపల్లి**
బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకులు, అఖిల భారత కనీస వేతన సంఘం మాజీ సభ్యులు, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ నేపథ్యంతో ఎన్నో సేవాకార్యక్రమాలు చేసిన బాల్ద అశోక్ బీజేపీ రాష్ట్ర ప్రొఫెషనల్ సెల్ కన్వీనర్ గా నియమితులయినారు. ఈ సందర్భంగా బాల్ద అశోక్ మాట్లాడుతూ సమాజంలో అనేక రంగాలలో ఉన్న ప్రొఫెషనల్స్ కు నరేంద్రమోడీ కేంద్రప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ను వివరించి పార్టీ లోకి ఆహ్వానిస్తానని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రొఫెషనల్స్ ని బిజెపి వైపు అడుగులు వేయించి పార్టీ అభివృద్ధిలో కీలక పాత్ర వహిస్తానని అన్నారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన బిజెపి రాష్ట్ర జాతీయ నాయకత్వానికి ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# కూకట్‌పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆశీస్సులు పొందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు ఉమావతి గౌడ్.






**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు ఉమావతి గౌడ్ తన పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఉమావతి గౌడ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయురారోగ్యాలతో దీర్ఘాయుష్షు కలిగి మరిన్ని సేవ కార్యక్రమాలు చేస్తూ ప్రజ క్షేమం కోసం పాటుపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ స్పీకర్ నిర్ణయమే ఫైనల్.. !!

**- పార్టీ ఫిరాయింపుల కేసులో సుప్రీంకోర్టు సంచలన తీర్పు....!**



**భారతీయ వెలుగు ప్రతినిధి న్యూఢిల్లీ**
బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు కేసు విచారణను ముగిస్తూ సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. ఫిరాయింపు కేసుకు సంబంధించి తెలంగాణ శాసనసభ స్పీకర్ ఇప్పటికే నిర్ణయం తీసుకోవడంతో విచారణను ముగిస్తున్నట్లు తెలిపింది.
తెలంగాణ స్పీకర్ నిర్ణయమే ఫైనల్.. పార్టీ ఫిరాయింపుల కేసులో సుప్రీంకోర్టు సంచలన తీర్పు..తెలంగాణలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు కేసు విచారణ ఎట్టకేలకు ముగిసింది. రాష్ట్ర రాజకీయాల్లో కొన్నిరోజులుగా తీవ్ర కలకలం రేపిన ఈ కేసు విచారణను గురువారం నాడు సుప్రీంకోర్టు ముగించింది. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై నిర్ణీత గడువులోగా నిర్ణయం తీసుకోవాలని చెప్పినా.. స్పీకర్ నిర్ణయం తీసుకోలేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కేటీఆర్, బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి కోర్టు ధిక్కార పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ నేడు విచారణకు రాగా విచారణ కొనసాగించాల్సిన అవసరం లేదని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది.పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ దాఖలు చేసిన పిటిషన్లపై సుదీర్ఘ విచారణ అనంతరం నేడు తుది తీర్పు వెలువరించింది ఉన్నత న్యాయస్థానం. ఈ కేసును జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీహ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారించగా.. స్పీకర్ తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు.ఎమ్మెల్యేల అనర్హతకు సంబంధించి దాఖలైన పిటిషన్లపై తెలంగాణ స్పీకర్ ఇప్పటికే విచారణ జరిపి, తగిన నిర్ణయం తీసుకున్నారని ఆయన కోర్టుకు వివరించారు. దీంతో ఈ సమస్య సభాపతి కార్యాలయంలోనే ముగిసిందన్నారు. సింఘ్వీ వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం.. ఈ వ్యవహారంపై స్పీకర్ ఇప్పటికే తుది నిర్ణయం తీసుకున్నందున విచారణ కొనసాగించాల్సిన అవసరం లేదని భావించింది. దీంతో కోర్టు విచారణ ముగిసినట్లేనని వెల్లడించింది.స్పీకర్ ఆదేశాలను రెండు రోజుల్లో అధికారికంగా ప్రచురించాలని న్యాయస్థానం ఆదేశించింది. ఆ తరువాత పిటిషనర్లకు కావాల్సిన డాక్యుమెంట్లను కూడా నాలుగు రోజుల్లో అందజేయాలని సూచించింది. దీంతో 10 మంది ఎమ్మెల్యేలకు సభాపతి క్లీన్ చిట్ ఇచ్చినట్లైంది

# ఉద్యోగం వచ్చేవరకు భార్యకు చేదోడువాదోడు

**- ఎక్సైజ్ సిఐగా ఎన్నికయ్యాక భర్తకు వేధింపులు**
**- భార్య వేధింపులు తట్టుకోలేక వ్యక్తి ఆత్మహత్య**
**- నేరెడ్ మెట్ పరిధిలో ఘటన..పోలీసులు దర్యాప్తు**

భార్య వేధింపులు తాళలేక భర్త ఆత్మహత్య చేసుకున్న ఘటన కలకలం సృష్టించింది. నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటు చేసుకుంది. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లక్ష్మీనగర్‌కు చెందిన నగెల్లి శ్రీనివాస్(41) ఓ ప్రైవేట్ ఉద్యోగి. అతని స్వగ్రామం మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం రామకృష్ణాపూర్. శ్రీనివాస్ 2012లో జ్యోతిని పెళ్లి చేసుకున్నాడు. ఈ దంపతులకు ఓ కుమారుడు ఉన్నాడు. భార్య గ్రూప్స్ పరీక్షలకు ప్రిపేర్ అయ్యేందుకు భర్త శ్రీనివాస్ చాలా హెల్ప్ చేశాడు. భర్త సహాయంతో జ్యోతి గ్రూప్స్‌లో విజయం సాధించి ఎక్సైజ్ సీఐగా నియమితులయ్యింది. ఉద్యోగం వచ్చిన తర్వాత భర్తను దూరం పెట్టడం స్టార్ట్ చేసింది. అంతే కాదు.. భర్తపై వరకట్నం వేధింపులు, విడాకుల కేసులు పెట్టింది. వేధింపులకు పాల్పడటంతో శ్రీనివాస్ తట్టుకోలేక పోయాడు. తీవ్ర మనస్తాపానికి గురై మంగళవారం రాత్రి ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. 'భార్య వేధింపులు, కేసుల కారణంగా ఆత్మహత్య చేసుకుంటున్నాను' అని సూసైడ్ నోట్ రాశాడు. శ్రీనివాస్ సోదరుడు శివకృష్ణ ఇంటికి వచ్చి చూడగా అతను మృతిచెందినట్లు గుర్తించాడు. అనంతరం పోలీసులకు సమాచారం ఇచ్చారు.

# 8 ఏళ్ల బాలుడి దవడ వాపును క్యాన్సర్‌గా గుర్తించి విజయవంతంగా చికిత్స అందించిన యశోద హాస్పిటల్స్.

**భారతీయ వెలుగు కరీంనగర్ మార్చి 12**
సోమాజిగూడ లోని యశోద హాస్పిటల్ వైద్యులు ఒక 8 ఏళ్ల బాలుడికి అరుదైన తీవ్రమైన దవడ క్యాన్సర్ కు విజయవంతంగా చికిత్స అందించారు. బాలునికి గత రెండు నెలలుగా కురువైపు దవడ బాబు స్వల్ప నొప్పితో బాధపడుతున్నాడనీ, పరీక్షించినప్పుడు కుడిదవడపై గట్టి వాపు ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. వేరొక చోట ప్రాథమిక పరీక్షలు నిర్వహించినప్పుడు బయాప్సీలో అది ఓడోశీటో జెనిక్ ఫైబ్రోమ అని అరుదైన కణితిగా తేలింది. ఎమ్మారై ఇమేజింగ్ లో కుడి దవడ ,ఎముక దెబ్బ తినడంతో పాటు కణితి పక్కనే ఉన్న కండరాల కణజాలానికి కూడా వ్యాపించినట్లు గుర్తించారు.
సర్జన్లు రైట్ హేమీ మ్యాండి బ్యూ లెక్టమి శస్త్ర చికిత్స ద్వారా కనితిని తొలగించి ముఖ ఆకృతి దవడ పనితీరు దెబ్బతినకుండా ఫిబులర్ గ్రాఫ్ట ప్లేట్ సహాయంతో దవడను పునర్మించారు. తొలగించిన కనితిని హిస్టోపాథాలజీ పరీక్షకు పంపగా దవడ ఎముక లోపల వచ్చే అత్యంత అరుదైన మాలి గ్నెంట్ క్యాన్సర్ అయిన




ఇంట్రా సోసియస్ స్పిండిల్ సెల్ రాబ్డో మియో సార్కోమా అని నిర్ధారణ అయింది. యశోద హాస్పిటల్ సీనియర్ కన్సల్టెంట్ సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ కే .శ్రీకాంత్ మాట్లాడుతూ పిల్లల్లో దవడకణుతులు చాలా అరుదుగా కనిపిస్తాయని, కొన్నిసార్లు చిన్నపాటి బయాప్సిలలో ఇవి సాధారణ కనుతులుగా కనిపించి తప్పుదోవ పట్టించవచ్చు. మొదట అది క్యాన్సర్ కాదని భావించిన శస్ర చికిత్స తర్వాత చేసిన పరీక్షలో అది అరుదైన రాబ్డోమియో సర్కోమా అని తేలింది. అందుకే పిల్లల దవడ కణుతుల విషయంలో లోతైన అత్యాధునిక ఇమేజింగ్ సమగ్ర హిస్టోపాతాలజీ పరీక్షలు చాలా ముఖ్యం అని వివరించారు.
శస్ర చికిత్స తర్వాత క్యాన్సర్ మళ్ళీ రాకుండా ఉండేందుకు ప్రామాణిక ప్రోటోకాల్స్ ప్రకారం ఆ బాలుడికి అడ్జువశీట్ కీమోతెరపి
అవసరమైతే రేడియో థెరపీ అందించనున్నారు. అరుదైన క్యాన్సర్ల చికిత్సలో సకాలంలో చేసే శస్త్ర చికిత్స, వివిధ భాగాల వైద్యుల సమన్వయంతో కూడిన వైద్య సేవలు అత్యంత కీలక పాత్ర పోషిస్తాయని డాక్టర్ శ్రీకాంత్ తెలిపారు. పిల్లల్లో దవడ వాపు తగ్గకుండా వేగంగా పెరుగుతున్న లేదా నొప్పితో కూడి ఉన్న వెంటనే క్షుణ్ణంగా పరీక్షించుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. యశోద గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ గత మూడు దశాబ్దాలుగా వైవిధ్యమైన వైద్య అవసరాలు కలిగిన ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలను అందిస్తుందని సమర్థవంతమైన నాయకత్వం బలమైన యాజమాన్యం కింద యశోద గ్రూప్ అత్యున్నత ప్రమాలతో కూడిన వైద్య చికిత్సను అందించే సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సుగా ఎదిగింది.

# వ్యవసాయ మార్కెట్ సాధారణ సమావేశంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట మార్చి 12**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో నిర్వహించిన సాధారణ సమావేశంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రముఖ వ్యవసాయ మార్కెట్లలో ఒకటిగా గుర్తింపు పొందిన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌లో తొలిసారిగా నిర్వహించిన ఈ సాధారణ సమావేశం ప్రత్యేకంగా నిలిచింది.
ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లూరి స్వప్న సదానందం, వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి కలిసి మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) ను పూలమాలలు వేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. సమావేశంలో రైతులకు మార్కెట్ ద్వారా అందుతున్న సేవలు, మార్కెట్ అభివృద్ధి కార్యక్రమాలు, రైతులకు మరింత సౌకర్యాలు కల్పించే అంశాలపై చర్చించారు.



ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) మాట్లాడుతూ జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌కు తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు ఉందని అన్నారు. ఈ మంచి పేరును నిలబెట్టుకోవాలంటే మార్కెట్ కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేసి రైతులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలని సూచించారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో మార్కెట్ కమిటీ ముందుండి పని చేస్తూ రైతులకు అండగా నిలవాలని ఆయన కోరారు.



రైతులకు సరైన ధరలు లభించేలా చర్యలు తీసుకోవడంతో పాటు మార్కెట్‌లో సౌకర్యాలను మరింత మెరుగుపరచాలని ఆయన తెలిపారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ పంటలను మార్కెట్‌కు తీసుకువచ్చి విక్రయించే విధంగా మార్కెట్ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సభ్యులు, మార్కెట్ అధికారులు మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 17, 18వ వార్డులను సందర్శించిన మున్సిపల్ చైర్మన్

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట మార్చి 12**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) 17వ 18వ వార్డులను సందర్శించి స్థానిక సమస్యలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్, కౌన్సిలర్లు బత్తుల లక్ష్మణ్, కుతడి తిరుపతి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వార్డులలో పర్యటించిన చైర్మన్‌కు స్థానిక ప్రజలు తమ సమస్యలను వివరించారు. ప్రధానంగా డ్రైనేజీ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని నివాసితులు కోరారు. 17వ వార్డులో మెర్జ్ విలేజ్ పరిధిలో అమృత్ పథకం ద్వారా తాగునీటి నల్లా కనెక్షన్లు కల్పించాలని, అంగన్‌వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలని, సీసీ రోడ్డు నిర్మించాలని ప్రజలు



కోరారు.అలాగే 18వ వార్డులో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని స్థానికులు చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను శ్రద్ధగా విన్న మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) వాటి పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు మున్సిపాలిటీ ఎల్లప్పుడూ కట్టుబడి




ఉంటుందని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా వార్డులలో పలువురు స్థానికులు మున్సిపల్ చైర్మన్‌ను తమ ఇళ్లకు ఆహ్వానించి మర్యాదపూర్వకంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్, ఏఈ వికాస్, శ్రీకాంత్, సంబంధిత వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్ కి వినతిపత్రం అందించిన హనుమాన్ దేవాలయం వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ సర్పంచ్ కొత్తపల్లి

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట మర్చి 12**
జమ్మికుంట మున్సిపాలిటి పరిధిలోని కొత్తపల్లిలో ఆంజనేయ స్వామి దేవాలయం వ్యవస్థాపక అధ్యక్షులు కొత్తపల్లి మాజీ సర్పంచ్ బోద్దుల రవీందర్ మాట్లాడుతూ నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ జంక్షన్లో శ్రీ రామునికి అలంకార ప్రియమైన శంఖు, చక్ర సహిత నామాలు శ్రీ ఆంజనేయ స్వామి గదను ఏర్పాటు చేయాలని
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి వద్ద ఉన్న హనుమాన్ జంక్షన్‌ను ఆధ్యాత్మిక భక్తి చిహ్నాలతో అభివృద్ధి చేసి ప్రత్యేక ఆకర్షణగా తీర్చిదిద్దుతామని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగూరి ప్రశాంత్ కుమార్ (దిలీప్) హామీ ఇచ్చారు. భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలిచే విధంగా ఆంజనేయస్వామి గద, శంఖు--చక్ర నామాలను ఏర్పాటు చేయాలని స్థానిక భక్తులు, గ్రామ ప్రజలు కోరగా ఆ విషయాన్ని పరిగణనలోకి తీసుకొని తగిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.
కరీంనగర్ జిల్లాలో అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంటలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం వైపు వెళ్లే ప్రధాన మార్గంలో ఉన్న ఈ హనుమాన్ జంక్షన్‌కు ప్రతి రోజు అనేకమంది భక్తులు, ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. అందువల్ల ఈ జంక్షన్‌ను ఆధ్యాత్మికతను ప్రతిబింబించేలా తీర్చిదిద్దితే భక్తులకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని









స్థానికులు అభిప్రాయపడుతున్నారు.మార్చి 27వ తేదీన ఇల్లందకుంటలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో జరగనున్న శ్రీరామనవమి ఉత్సవాల సందర్భంగా హనుమాన్ జంక్షన్ వద్ద ఆంజనేయస్వామి గద, శంఖు--చక్ర నామాలను ఏర్పాటు చేయాలని కొత్తపల్లి మాజీ సర్పంచ్ బొద్దుల రవీందర్‌తో పాటు ఆంజనేయస్వామి భక్తులు మున్సిపల్ చైర్మన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇల్లందకుంట దేవాలయానికి వచ్చే భక్తులకు ఈ జంక్షన్ ఒక ఆధ్యాత్మిక ద్వారంలా ఉండాలని, భక్తి భావాన్ని పెంపొందించేలా ప్రతీకాత్మక చిహ్నాలను ఏర్పాటు చేయాలని కోరారు.అలాగే జంక్షన్ చుట్టూ అందమైన అలంకరణలు, విద్యుత్ దీపాలు, పచ్చదనం కలిగించే మొక్కలు నాటడం ద్వారా ప్రాంతాన్ని మరింత ఆకర్షణీయంగా మార్చాలని సూచించారు. రాత్రి సమయంలో కూడా భక్తులకు సౌకర్యంగా ఉండేలా సరైన లైటింగ్ ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్‌కు ఇబ్బంది కలగకుండా జంక్షన్‌ను సక్రమంగా అభివృద్ధి చేయాలని కోరారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మొలుగూరి ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ భక్తుల అభిప్రాయాలను గౌరవిస్తూ హనుమాన్ జంక్షన్ అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇల్లందకుంట సీతారామచంద్రస్వామి దేవాలయానికి వచ్చే భక్తులకు ఈ జంక్షన్ ఒక గుర్తింపుగా నిలిచేలా అభివృద్ధి చేయాలని మున్సిపాలిటీ తరఫున కృషి చేస్తామని తెలిపారు.భక్తి, సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే విధంగా హనుమాన్ జంక్షన్‌ను తీర్చిదిద్దితే భక్తులకే కాకుండా ప్రయాణికులకు కూడా ఆధ్యాత్మిక అనుభూతి కలుగుతుందని స్థానికులు పేర్కొన్నారు. శ్రీరామనవమి ఉత్సవాల నాటికి ఈ ఏర్పాట్లు పూర్తి చేయాలని భక్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# మత్తుకు బానిసలయితే భవిష్యత్తు అంధకారం...

- ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలలో భాగంగా "మత్తుపదార్థాల వినియోగం-అనర్థాలు" అంశంపై స్థానికులకు,విద్యార్థినీ,విద్యార్థుల కు ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమంలో పాల్గొన్నారు ఎస్పీ రోహిత్ రాజు..

**భారతీయ వెలుగు న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**





లక్ష్మీదేవిపల్లి పోలీసులు,. ఈగల్ టీం హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో చాతకొండ రోడ్డులోని వారా కన్వెన్షన్ ఫంక్షన్ హాలు నందు ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలలో భాగంగా డ్రగ్స్ వినియోగంపై అవగాహనా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారుగా 700 మందికి పైగా విద్యార్థినీ,విద్యార్థులు,స్థానికులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు.ముందుగా కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ ఎస్పీకి స్వాగతం పలికారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ మత్తు పదార్థాలకు బానిసలయితే ఎవరి భవిష్యత్తయినా అంధకారం అవుతుందని అన్నారు.ముఖ్యంగా విద్యార్థి దశ నుండే లక్ష్యాలను ఏర్పరచుకొని ఆ లక్ష్యాలను సాధించే దిశగా ప్రతి ఒక్కరు కష్టపడి చదువుకోవాలని సూచించారు.తల్లిదండ్రులు తమ పిల్లల దైనందిన కార్యకలాపాలను గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.ప్రస్తుత పరిస్థితులలో గంజాయి వంటి మహమ్మారిని అరికట్టడంలో జిల్లా పోలీసు శాఖ విశేష కృషిని అందిస్తుందని తెలిపారు.గత సంవత్సరం నుండి ఇప్పటి వరకు సుమారుగా 6500 కేజీల గంజాయిని అక్రమ రవాణా చేస్తుండగా దేశంలోనే అత్యధికంగా జిల్లా పోలీసులు సీజ్ చేయడం జరిగిందన్నారు.గంజాయిని అక్రమంగా రవాణా చేస్తూ పట్టుబడిన నేరస్తులపై పీడియాక్టులను నమోదు చేయడమే కాకుండా వారి ఆస్తులను కూడా జప్తు చేయడం జరుగుతుందని తెలిపారు.యువత చేతిలోనే దేశ భవిష్యత్తు ఉందని,ప్రతి ఒక్కరూ మంచిగా చదువుకుని,తమ ప్రాంతానికి,తల్లీదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాల గురించిన వీడియోలను ప్రదర్శించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ డ్రగ్స్ వినియోగం-అనార్థాల కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ,ఫారెస్ట్ డివిజనల్ అధికారి కోటేశ్వరరావు,ఎక్సయిజ్ అడిషనల్ ఎస్పీ కరంచంద్,మండల విద్యాధికారి కృష్ణయ్య,ఈగల్ టీం ఇన్స్పెక్టర్ రామ్ ప్రసాద్,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,లక్ష్మీదేవిపల్లి ఎస్సై రమణారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ పాదయాత్ర విజయవంతానికి ఎల్కతుర్తిలో బిజెపి సన్నాహక సమావేశం

- బిజెపి మండల అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో

**ఎల్కతుర్తి, మార్చి 12 భారతీయ వెలుగు**





ఎల్కతుర్తి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో పాదయాత్ర విజయవంతానికి సన్నాహక సమావేశం నిర్వహించారు. కరీంనగర్ మున్సిపాలిటీతో పాటు సర్పంచ్, వార్డ్ మెంబర్ ఎన్నికల విజయోత్సవం సందర్భంగా కేంద్ర హోం సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ కరీంనగర్ నుండి కొండగట్టు వరకు పాదయాత్ర చేసి ఆంజనేయ స్వామిని దర్శించుకుంటామని ఇచ్చిన మాట మేరకు ఈ నెల 14వ తేదీ శనివారం ఉదయం 6 గంటలకు కరీంనగర్ శక్తిపీఠం నుండి కొండగట్టు వరకు పాదయాత్ర నిర్వహించనున్నారు.

ఈ పాదయాత్రలో గెలిచిన మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, వార్డ్ మెంబర్లు, భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని బండి సంజయ్‌తో కలిసి పాదయాత్రగా వెళ్లి అంజన్న స్వామిని దర్శించుకోవాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి మండల కేంద్రంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రతి గ్రామం నుండి కనీసం 10 మందికి తగ్గకుండా మొత్తం 250 మంది కరీంనగర్‌కు చేరుకొని పాదయాత్రలో చురుకుగా పాల్గొనాలని గ్రామ శక్తి కేంద్ర ఇన్‌చార్జిలకు, బూత్ అధ్యక్షులకు మరియు సర్పంచ్‌లు, వార్డ్ మెంబర్లుగా పోటీ చేసిన అభ్యర్థులకు సూచనలు చేశారు.అలాగే సూరారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తక్కలపల్లి సంపత్ రావు (కబడ్డీ సంపత్ రావు)ను భారతీయ జనతా పార్టీలోకి ఆహ్వానించి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎర్రగొల్ల శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు చిదురల వెంకటేష్, మాజీ సర్పంచులు శ్యామల సురేష్ రెడ్డి, కుడుతాడు రాజు, చల్ల రవీందర్ రెడ్డి, శక్తి కేంద్రం ఇన్‌చార్జ్ ఠాకూర్ శామ్ సింగ్, సింగణబోయిన రాజు, అంబీర్ శ్రీనివాస్, బీట్ల లింగయ్య, చదిరం రాకేష్, కొలిపకా శ్రీనివాస్, వీరమల్ల కృష్ణారెడ్డి, బొక్కలపాటి కుమార్, కొమ్మిడి లక్ష్మీరెడ్డి, ముప్పు రమేష్, సల్వాల కిరణ్, సిద్దు, గానబోయిన నాగరాజు, ఆర్ఎంపీ రంజిత్, కనుకుంట్ల రమణాచారి, విద్యాసాగర్, తోట మల్లయ్య, అల్లి కుమార్, గొర్రె ప్రవీణ్, వడ్లకొండ రమేష్, గూడెం నాగరాజు, నరేడ్ల శంకర్, సాతూరి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్కతుర్తి లో నిషేధిత ప్లాస్టిక్ కవర్లపై గ్రామపంచాయతీ దాడులు -- వ్యాపారులకు కఠిన హెచ్చరిక

- ప్లాస్టిక్ రహిత గ్రామం లక్ష్యంగా అవగాహన కార్యక్రమం
- ప్లాస్టిక్ కవర్లు వాడితే చర్యలు తప్పవు -- గ్రామపంచాయతీ హెచ్చరిక
- ప్లాస్టిక్ వినియోగంపై కిరాణా, మటన్, చికెన్ షాపుల్లో అవగాహన
- గ్రామపంచాయతీ ప్రత్యేక అవగాహన కార్యక్రమం

**ఎల్కతుర్తి మార్చ్12 భారతీయ వెలుగు**



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని నిషేధిత ప్లాస్టిక్ కవర్ల వినియోగంపై గ్రామపంచాయతీ ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గురువారం ఉదయం గ్రామ సర్పంచ్ మునిగడప లావణ్య ఉపసర్పంచ్ గొడిశాల రాజు గౌడ్, కార్యదర్శి శ్రీనివాస్, కారోబార్ లక్ష్మణ్ వార్డు సభ్యుల ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బంది కలిసి బస్టాండ్ కుడలి పరిసర ప్రాంతాల్లోని కిరాణా దుకాణాలు చికెన్ సెంటర్లు మటన్ షాపులు కూరగాయల దుకాణాలు తదితర చిరు వ్యాపార కేంద్రాలను సందర్శించారు. వ్యాపారులకు నిషేధిత ప్లాస్టిక్ కవర్లు ప్లాస్టిక్ సంచులు ఎట్టి పరిస్థితుల్లోనూ వినియోగించకూడదని సూచించారు. ఎవరైనా ప్లాస్టిక్ కవర్లు ఉపయోగించి కస్టమర్లకు ఇస్తే గ్రామపంచాయతీ తరపున కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా మటన్ మరియు చికెన్ షాపుల్లో మాంసాన్ని ప్లాస్టిక్ కవర్లలో కాకుండా తప్పనిసరిగా స్టీల్ లేదా ఇతర ప్రత్యామ్నాయ ప్రాంతాల్లో ఇవ్వాలని గ్రామపంచాయతీ నిర్ణయం తీసుకుంది. గ్రామాన్ని ప్లాస్టిక్ రహితంగా మార్చేందుకు ప్రతి వ్యాపారి సహకరించాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఎస్.ఎఫ్.ఐ టాలెంట్ టెస్ట్ అభినందనియం

- జిసిడివో విజయ కూమారి
- విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలి
- ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి పట్ల మధు
- టాలెంట్ టెస్ట్ లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేత

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి భారతీయ వెలుగు న్యూస్ మార్చి 12**



మహబూబాబాద్ జిల్లాలో ఎస్.ఎఫ్.ఐ టాలెంట్ టెస్ట్ అభినందనియం అని జిసిడివో విజయ కూమారి అన్నారు.ఎస్.ఎఫ్.ఐ జిల్లా కమిటీ అధ్వర్యంలో నిర్వహించిన,టాలెంట్ టెస్ట్ లో గెలుపొందిన విద్యార్థులకు అభినందన కార్యక్రమం నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ సంఘం బాధ్యులు పోరాటాలే కాకుండా విద్యార్థులను పబ్లిక్ పరీక్షలు ప్రిపేర్ చేసేందుకు టాలెంట్ టెస్ట్ లాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు.. గతంలో కంటే మెరుగ్గా ఈ విద్యా సంవత్సరం విద్యార్థులకు మంచి ఫలితాలు తెచ్చేందుకు ప్రభుత్వ ప్రైవేటు యాజమాన్యాలు కృషి చేస్తాయని తెలియజేశారు ఎస్ ఎఫ్ ఐ నిత్యం విద్యారంగ సమస్యల పై అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. ప్రస్తుత కాలంలో విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిస అవుతున్నారని అన్నారు. కాబట్టి విద్యార్థుల పై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు.... ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపల్ మదర్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంధసిరి జ్యోతి బాసు పట్ల మధు జిల్లా సహాయ కార్యదర్శి గుండ్ల రాకేష్ జిల్లా కమిటీ సభ్యులు వీరేందర్ జిల్లా నాయకులు అమీర్ వంశీ మహేష్ సురేష్ చందు తదితరులు పాల్గొన్నారు

# గ్రామాల్లో మద్యం మాఫియా రాజ్యం...

- బెల్ట్ షాపుల విస్తరణతో కుటుంబాల్లో చిచ్చు..
- మామూళ్ల మత్తులో ఎక్సైజ్ అధికారులు..
- మందుబాబుల జేబులు గుల్ల..
- గ్రామాల్లో గొడవలు పెరుగుదలతో శాంతి భద్రతలకు సవాల్..

**భారతీయ వెలుగు న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో మద్యం సిండికేట్ మాఫియా రోజు రోజుకు విస్తరిస్తోంది. ప్రభుత్వ నియమాలను పట్టించుకోకుండా గ్రామాల్లో అక్రమంగా బెల్ట్ షాపులు తెరుస్తూ మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. అధికారికంగా అనుమతి లేని ఈ దుకాణాలు గ్రామాల మధ్యలోనే కొనసాగుతుండటంతో ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మద్యం అందుబాటులోకి రావడంతో యువతతో పాటు మధ్యవయస్కులు కూడా మద్యం మత్తులో మునిగిపోతున్నారు. దీంతో గ్రామాల్లో చిన్న చిన్న గొడవలు పెరిగి శాంతి భద్రతలకు సవాల్‌గా మారుతున్నాయి. మద్యం మత్తులో జరిగే గొడవలను అదుపు చేయడం పోలీసులకు పెద్ద సవాలుగా మారిందని స్థానికులు చెబుతున్నారు.

### జేబులు గుల్ల -- ఆరోగ్యంపై దెబ్బ

బెల్ట్ షాపుల ద్వారా మద్యం అధిక ధరలకు విక్రయించడంతో మందుబాబుల జేబులు గుల్లవుతున్నాయి. రోజు రోజుకు మద్యం సేవనం పెరగడంతో అనారోగ్య సమస్యలు కూడా పెరుగుతున్నాయి. కుటుంబాల్లో ఆర్థిక సమస్యలు, కలహాలు పెరిగి కుటుంబ బంధాలను కూడా దెబ్బతీస్తున్నాయి.

### లంచాలకు మరిగిన ఎక్సైజ్ శాఖపై ఆరోపణలు

అక్రమ బెల్ట్ షాపులను అరికట్టాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులపై కూడా తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొంతమంది అధికారులు మామూళ్ల మత్తులో ఈ అక్రమ వ్యాపారాలను చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. లంచాలు తీసుకుంటూ అక్రమ మద్యం వ్యాపారానికి మద్దతు ఇస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

### ప్రజల డిమాండ్

గ్రామాల్లో పెరిగిపోతున్న మద్యం మహమ్మారిని వెంటనే అరికట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అక్రమంగా నడుస్తున్న బెల్ట్ షాపులను వెంటనే మూసివేసి మద్యం సిండికేట్ మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అలాగే లంచాలకు పాల్పడుతున్న ఎక్సైజ్ శాఖ అధికారులపై కూడా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# మానవ సేవే మాధవ సెవ

- జాతియా బిసికమీషన్ సభ్యులు తల్లోజు ఆచారి

**భారతీయ వెలుగు ప్రతినిధి పి శ్రీనివాస్.**



గురువారం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నూతన అంబులెన్స్‌ను ఘనంగా ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి.హాజరై అంబులెన్స్‌ను ప్రారంభించారు.ప్రజలకు అత్యవసర వైద్య సేవలను త్వరితగతిన అందించేందుకు ఈ నూతన అంబులెన్స్ ఎంతో ఉపయోగకరంగా ఉండనుంది. స్థానిక ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలనే లక్ష్యంతో అత్యవసర సమయంలో ప్రజలకు సేవలు లేక ఎంతో మంది ప్రాణాలు అర్పిస్తారు కాబట్టి ఈ సేవ కార్యక్రమాని ప్రారంబించాను అన్ని అన్నారు. ఈ కార్యక్రమాంలో బిజెపి రాష్ట్ర నాయకులు కండెహరిప్రసాద్ .బిజెపి మాజి అధ్యక్షుడు.శ్రీకాంత్ సింగ్ సీనియర్ నాయకులు అల్లాజీ గౌడ్. దుర్గయ్య రామచంద్ర రెడ్డి. కండె భాస్కర్.శ్రీదర్. పరమేష్ గౌడ్. తదితరులు పాల్గోన్నారు.

## పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడికి గురికావద్దు, జైపూర్ ఎసిపి ఏ. వెంకటేశ్వర్లు,

**భారతీయ వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 12,2026:**





పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు ఎవరు ఒత్తిడికి గురి కావద్దని ఏదైనా సమస్యలు ఉంటే తల్లిదండ్రుల దృష్టికి, ఉపాధ్యాయుల దృష్టికి తీసుకొని వచ్చి పదవ తరగతి పరీక్షలను విజయవంతంగా రాయాలని జైపూర్ ఎసిపి ఏ. వెంకటేశ్వర్లు అన్నారు, గురువారం రోజున భీమారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు భీమారం ఎస్సై ఏ. రాజేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు, , జైపూర్ ఎసిపి ఏ. వెంకటేశ్వర్లు, మాట్లాడుతూ చదువు అనేది మనిషిని ఉన్నత స్థానంలో నిలబెడుతుందని, పదో తరగతి విద్యార్థులు మంచిగా చదువుకొని పరీక్షలలో ఉత్తీర్ణులు కావాలని, తమతో పాటు చదువుకుంటున్న విద్యార్థులకు కూడా చదువు విషయంలో సహాయ సహకారాలు అందించాలని, ఉపాధ్యాయులు అందించిన విద్యాబోధనను సక్రమంగా వినియోగించుకొని, పాఠశాలకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పేరు తీసుకుని రావాలని, మనిషి ఏ స్థితిలో ఉన్నా కానీ గొప్పవాడు కావాలంటే చదువు ఒక్కటే మార్గమని, పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులందరికీ శుభాకాంక్షలు అని, విద్యార్థులకు అండగా పోలీస్ శాఖ ఉంటుందని, పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, అందజేసిన భీమారం ఎస్సై ఏ. రాజేందర్ ను అభినందించారు, భీమారం ఎస్సై ఏ. రాజేందర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి చదువుపై దృష్టి పెట్టాలని, పరీక్షలు అంటే భయపడకూడదు అని, మంచిగా చదువుకొని పరీక్షలు రాయాలని, ఏవైనా సమస్యలు ఉంటే తల్లిదండ్రుల దృష్టికి, ఉపాధ్యాయుల దృష్టికి తీసుకొని రావాలని, చదువు ఒకటే గొప్ప సంపదని, దానిని ఎవరు దొంగలించలేరని అన్నారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు, భీమారం పోలీస్ సిబ్బంది మహేందర్, శ్రీకాంత్, అశోక్, పాల్గొన్నారు

# అడవిని ధ్వంసం చేసి ఇటుక బట్టీలకు తరలింపు...

**•ఫారెస్ట్ అధికారుల నిద్రమత్తుపై ప్రజల ఆగ్రహం**

భారతీయ వెలుగు న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:

అశ్వాపురం మండల వ్యాప్తంగా ఉన్న అనుమతులు లేని ఇటుకల బట్టిల్లో అధికారుల నిర్లక్ష్యం, ఇటుక మాఫియాల దౌర్జన్యంతో అడవులు క్రమంగా నశిస్తున్నాయి. అడవుల్లోని మట్టిని, చెట్లను అక్రమంగా తరలిస్తూ ఇటుక బట్టీలకు సరఫరా చేస్తున్న ఘటనలు పెరుగుతున్నా ఫారెస్ట్ అధికారులు మాత్రం పూర్తిగా నిద్రమత్తులో ఉన్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అడవి సంపదను కాపాడాల్సిన బాధ్యత ఉన్న అధికారులు అక్రమాలను అరికట్టడంలో విఫలమవుతున్నారని స్థానికులు మండిపడుతున్నారు. అడవిని తవ్వి మట్టిని ట్రాక్టర్లు, లారీల ద్వారా తరలిస్తూ అక్రమ



ఇటుక బట్టీలకు చేరవేస్తున్నా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోంది. ఈ వ్యవహారంపై పత్రికల్లో పదేపదే కథనాలు వెలువడుతున్నా సంబంధిత శాఖల నుంచి స్పందన లేకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. ప్రజలు ఫిర్యాదులు చేసినా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అడవుల నాశనం వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోందని, భవిష్యత్ తరాలకు ప్రమాదం ఏర్పడుతోందని పర్యావరణ ప్రేమికులు హెచ్చరిస్తున్నారు.



అయినప్పటికీ అక్రమ ఇటుక బట్టీలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మాత్రం మౌనంగా ఉండటం పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని అడవిని ధ్వంసం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, నిద్రమత్తులో ఉన్న అధికారులపై కూడా విచారణ జరిపి బాధ్యులను శిక్షించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# గ్యాస్ అక్రమ నిల్వలపై కఠిన చర్యలు తీసుకుంటాం -- కలెక్టర్ అంకిత్.

భారతీయ వెలుగు న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:

జిల్లాలో గ్యాస్ సిలిండర్ల అక్రమ నిల్వలు, గ్యాస్ సిలిండలను బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. గురువారం ఐడీఓసి కార్యాలయంలో వ్యవసాయ శాఖ, ఇరిగేషన్ శాఖ, పౌరసరఫరాల శాఖల పనితీరుపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ సంబంధిత అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయానికి సంబంధించిన సాగుభూమి వివరాలు, ప్రస్తుత సాగు పరిస్థితులు, ప్రధాన పంటల వివరాలు, రైతులకు అందుతున్న ప్రభుత్వ పథకాల అమలు పరిస్థితులపై వ్యవసాయ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా రైతుభరోసా, రైతు భీమా పథకాల అమలు, లబ్ధిదారుల సంఖ్య, రైతులకు అందుతున్న ప్రయోజనాలపై సమగ్ర సమాచారం అందించాలని సూచించారు. జిల్లాలో పంటల వారీగా సాగు విస్తీర్ణం, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై వివరాలు




అధికారులకు అడిగి తెలుసుకున్నారు .ఇరిగేషన్ శాఖ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో ఉన్న నీటి వనరులు, చెరువులు, కాలువలు, ప్రాజెక్టులు, వాటి పరిధిలోని ఆయకట్టు విస్తీర్ణం, సాగునీటి లభ్యత తదితర అంశాలపై సమగ్ర సమాచారం తెలుసుకొని,జిల్లాలో సాగునీటి వనరులను సమర్థవంతంగా వినియోగిస్తూ రైతులకు అవసరమైన నీటిని సకాలంలో అందించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. పౌరసరఫరాల శాఖకు సంబంధించి జిల్లాలో పనిచేస్తున్న రేషన్ దుకాణాల సంఖ్య, లబ్ధిదారులకు అందుతున్న సన్నబియ్యం పంపిణీ వివరాలు, నిల్వలు, సరఫరా పరిస్థితులపై కలెక్టర్ సమీక్షించారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సమయానికి నాణ్యమైన రేషన్ సరుకులు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు .ఈ సందర్భంగా జిల్లాలో గ్యాస్ నిల్వల పరిస్థితిపై కూడా కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో గ్యాస్ నిల్వలు తగినంతగా ఉన్నప్పటికీ, వినియోగదారులు కొరత ఏర్పడుతుందనే భయంతో ముందుగానే అధిక మొత్తంలో బుకింగ్ చేయడం వల్ల కొన్నిచోట్ల తాత్కాలిక సమస్యలు తలెత్తుతున్నాయని అధికారులు తెలిపారు. దీనిపై స్పందించిన కలెక్టర్ ప్రజల్లో సరైన అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. జిల్లాలో గ్యాస్ సరఫరాలో ఎలాంటి కొరత లేదని ప్రజలకు తెలియజేయాలని చెప్పారు. అలాగే గ్యాస్ సిలిండర్లను అక్రమంగా నిల్వ చేయడం, బ్లాక్ మార్కెట్‌లో విక్రయించడం వంటి చర్యలను కట్టడి చేయడానికి ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. గ్యాస్‌ను అక్రమంగా నిల్వ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

ఈ సమావేశం లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, పోరాసరఫరాల అధికారి ప్రేమ్ కుమార్, పోరసరఫరాల మేనేజర్ త్రినాథ్ బాబు,ఇరేగేషన్ ఈ ఈ అర్జునరావు, ఇరేగేషన్ శాఖ ఏ ఈ లు, సంభంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని ఈనెల 16న మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం, 23న హైదరాబాదులో సెంట్రల్ లేబర్ కమిషనరేట్ ముందు జరిగే ధర్నాలను జయప్రదం చేయండి.

**ఎం శ్రీనివాస్ ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి భారతీయ వెలుగు న్యూస్ మార్చి 12

మహబూబాబాద్ జిల్లా లో

మోడీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా కుదించి కార్మిక హక్కులను హరించడాన్ని వ్యతిరేకిస్తూ ఐ ఎఫ్ టి యు జాతీయ కమిటీ పిలుపు మేరకు ఈనెల 16న మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం, 23న హైదరాబాదులో సెంట్రల్ లేబర్ కమిషనరేట్ కార్యాలయం ముందు జరిగే ధర్నాలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం కైమహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ బట్టు అంజయ్య భవన్ లో జరిగిన ఐ ఎఫ్ టి యు జిల్లా కమిటీ జిల్లా ఉపాధ్యక్షులు ఏపూరి వీరభద్రం అధ్యక్షతన జరిగిన సమావేశానికి యం శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం 2026 ఏప్రిల్ 1 నుండి లేబర్



కోడులను అమల్లోకి తీసుకురానున్నారని వీటికి వ్యతిరేకంగా కార్మికుల పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ లేబర్ కోడ్ లను తెలంగాణలో అమలు చేయలేమంటూ అసెంబ్లీలో ఒక తీర్మానాన్ని ఆమోదించి కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖకు పంపాలని విజ్ఞప్తి చేస్తున్నదన్నారు. ఈ లేబర్ కోడుల లో కార్మికుల వేతనాలు, పని పరిస్థితుల, జీవన ప్రమాణాలు మెరుగుదల కు సంబంధించిన అంశాలు ఏమైనా ఉన్నాయా అని భూతద్దం పెట్టి వెతికిన కనపడవని ఆయన అన్నారు. కార్మిక హక్కులను కాలరాస్తూ యాజమాన్యాల కు అనుకూలంగా ఈ కోడులలో మార్పులు చేశారని అన్నారు. కనీసం కార్మికులు యూనియన్లు పెట్టుకొని యాజమాన్యాలతో బేర సారాలు చేసుకునే హక్కును, సమ్మె చేసే హక్కును, వేతనాలు పెంచాలని కోరే హక్కును కూడా నిరాకరించారని ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. ఫిక్స్ టర్మ్ ఎంప్లాయిమెంట్ పేరుతో కార్మికుల తో వెట్టిచాకిరి చేయించుకుంటూ వారి శ్రమను దోపిడీ చేయనున్నారని, ఎనిమిది గంటలకు బదులు పది నుంచి 12 గంటలు గంటలు అమలు చేయనున్నారని కార్మిక వర్గానికి తీవ్ర నష్టం చేస్తుందని విమర్శించారు. లేబర్ కోడు లను తక్షణమే రద్దు చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని కేంద్ర ప్రభుత్వం ను హెచ్చరించారు.

ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి శివారపు శ్రీధర్ జిల్లా ఉపాధ్యక్షులు హెచ్ లింగన్న శోభన్, భూక్య రాము, పి బాల మల్లు, కట్ల నాగరాజు, అల్లి ఏకాంబరం ఐఎఫ్ టి యు జిల్లా తదితరులు పాల్గొన్నారు

# క్రమశిక్షణతో కూడిన విద్య సమాజానికి అవసరం: టౌన్ సిఐ గట్ల మహేందర్ రెడ్డి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి భారతీయ వెలుగు న్యూస్ మార్చి 12

మహబూబాబాద్ పట్టణ పరిధిలోగాదె రుక్మారెడ్డి మెమోరియల్ హై స్కూల్ లో జరిగిన ఇంగ్లీష్ ఫెయిర్ కు ముఖ్యఅతిథిగా మానుకోట టౌన్ సిఐ గట్ల మహేందర్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు విద్యార్థులుకు క్రమశిక్షణతో కూడిన విద్యా సమాజానికి చాలా అవసరమని చెప్పారు

విద్యార్థులు సెల్ ఫోన్ కు దూరంగా ఉండాలని అంతరించిపోతున్నటువంటి విలువలను కాపాడే బాధ్యత విద్యార్థులపై ఉన్నదని చెప్పారు ప్రస్తుత సమాజంలో ఇంగ్లీష్ భాషా ప్రావిణ్యత చాలా అవసరమని అన్నారు కష్టంతో కాకుండా విద్యార్థులు ఇష్టంతో చదివి ఉన్నత లక్ష్యాలను చేరాలని విద్యార్థులు మత్తుకు దూరంగా




ఉండాలని విద్యార్థులు తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల సూచనలను పాటిస్తూ భవిష్యత్ తరాలకు బాటలు వేయాలని చెప్పారు ఇంకా ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ రీనా గోపికృష్ణ రజితమాధవ్ మరియు కమ్మగాని కృష్ణమూర్తి ఉపాధ్యాయులు హరి ప్రసాద్ రఘు ఉపేందర్ స్వామి కపిలయ్య వీరన్న యాసిన్ అశోక్ వసీమ సరోజినీ శిరీష సరస్వతి ఉమామ జ్యోత్స వెన్నెల రేణుక పూజిత సుధారాణి అర్పిత ప్రభావతి స్వర్ణ కావ్య శ్వేత మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# మార్చి 28న భద్రాద్రి కొత్తగూడెం జిల్లావ్యాప్తంగా జరిగే జాతీయ లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోండి.

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్**

భారతీయ వెలుగు న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:

తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు, ఈ నెలమార్చి 28న శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని కోర్టులలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి ఎం రాజేందర్ గురువారం ఒక ప్రకటన లొ వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కక్షిదారులు తమ పెండింగ్ కేసులను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవడానికి లోక్ అదాలత్ ఒక అద్భుతమైన అవకాశమని పేర్కొన్నారు.

రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు చెక్ బౌన్స్ కేసులు ఎన్ ఐ ఆక్ట్ కేసెస్ బ్యాంకు రికవరీ కేసులుమోటార్ వాహన ప్రమాద నష్టపరిహార కేసులు ఎం.వి.ఓబి వివాహ బంధానికి సంబంధించిన కేసులు ఆస్తి పంపకాల వివాదాలు, అద్దె వివాదాలు మరియు ఇతర సివిల్ కేసులు డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు ఇ - చలాన్ కేసులు సైబర్ క్రైమ్ కేసులు చిన్న చిన్న దొంగతనం కేసులు టెలిఫోన్ కేసులు మనోవర్తి



కేసులు కొట్టుకున్న కేసులు మొదలైన కేసులను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరిగే పని లేకుండా తక్షణమే తుది తీర్పు లభిస్తుందని తెలిపారు. ఇక్కడ గెలుపోటములు ఉండవని, ఇరుపక్షాల అంగీకారంతోనే నిర్ణయం జరుగుతుందని అన్నారు. దీనిపై మళ్ళీ అప్పీలుకు వెళ్లే అవకాశం ఉండదని తెలిపారు.

జిల్లాలోని కక్షిదారులు, ప్రతివాదులు తమ న్యాయవాదుల ద్వారా లేదా నేరుగా సంబంధిత కోర్టులలో సంప్రదించి తమ కేసులను లోక్ అదాలత్ జాబితాలో చేర్చుకోవాలని మరియు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కోర్టుల చుట్టూ తిరిగే శ్రమను, ఖర్చును తగ్గించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కోరారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్‌పై విమర్శలు చేస్తే ఊరుకోము: గోడిశాల అర్జున్ గౌడ్

**మండల అభివృద్ధిపై ఎక్కడైనా చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు**

ఎల్కతుర్తి,మార్చి12 భారతీయ వెలుగు

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం కేంద్రంలో కాంగ్రెస్ యువ నాయకుడు గోడిశాల అర్జున్ గౌడ్ మాట్లాడుతూ.. మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌ను విమర్శించే నైతిక హక్కు బీజేపీ నాయకులకు లేదని మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ సారథ్యంలో మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. మండల అభివృద్ధిని చూసి ఓర్వలేని బీజేపీ నాయకులు అవాకులు చెవాకులు పేలుతున్నారని ఆయన విమర్శించారు. ఇప్పటికే రూ. 4 కోట్ల వ్యయంతో జంక్షన్‌ను సర్వాంగ సుందరంగా అభివృద్ధి చేశామని తెలిపారు. అదేవిధంగా రూ. 3 కోట్లకు పైగా వ్యయంతో తహసీల్దార్ కార్యాలయ భవనం త్వరలో నిర్మాణం కానుందని చెప్పారు.

మండలానికి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం రానుండగా, కోర్టు మంజూరు కూడా అయిందని,



త్వరలో నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. అలాగే ట్రిబుల్ ఐటీ తీసుకురావడానికి వచ్చే సంవత్సరం చర్చలు జరుగుతున్నాయని వెల్లడించారు. ఎల్కతుర్తి--మడిపల్లె రోడ్డు నిర్మాణానికి ఇటీవల రూ. 13 కోట్లు మంజూరైనట్లు చెప్పారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మండలానికి ఏమైనా నిధులు తీసుకువచ్చారా అని ప్రశ్నిస్తూ తీవ్ర విమర్శలు చేశారు. మండల అభివృద్ధిపై ఎక్కడైనా చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు.

# రాంపూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా ప్రశాంత్....

**- ఉపాధ్యక్షుడిగా జంగిడి కృష్ణ...**

మెదక్ జిల్లా, ప్రతినిధి, మార్చి 12( భారతీయ వెలుగు న్యూస్):-

ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్ష ఉపాధ్యక్ష ఎన్నికలు గురువారం కొల్చారం మండలం లోని రాంపూర్ గ్రామంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కుడి చనం ప్రశాంత్, ఉపాధ్యక్షుడిగా జింగిటి కృష్ణ,





కార్యదర్శిగా బాలరాజ్, సలహాదారులుగా పోచయ్య, కోశాధికారిగా మంద సోమశేఖర్, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాంపూర్ గ్రామ లో ఉన్న ముదిరాజ్ కులస్తులకు అందుబాటులో ఉంటూ పెద్దమ్మతల్లి వార్షికోత్సవాలు ఘనంగా జరుపుతామని పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా అన్ని రంగాలు ముదిరాజులు ముందుండాలని తెలిపారు. అనంతరం పెద్దమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నెల్లి సంగమేశ్వర్, గ్రామస్తులు రాజు, సాయిరాం, రాము , యాదగిరి, నాగరాజ్ , మధు, రవి, ముదిరాజ్ తో గ్రామస్తులు పెద్ద ఎత్తున ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# శాంతినగర్ వద్ద రోడ్డు ప్రమాదం -- వ్యక్తి మృతి

ఎల్కతుర్తి మార్చి12 భారతీయ వెలుగు

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం శాంతినగర్ వద్ద తుమ్మనపల్లి గ్రామం హుజురాబాద్ మనలోకి చెందిన మిడిదొడ్డి శ్రీనివాస్ తండ్రి మిడిదొడ్డి బొందయ్య (60) రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఘటన బుధవారం రాత్రి చోటుచేసుకుంది. వివరాల ప్రకారం, తేది 11-03-2026 బుధవారం రాత్రి సుమారు 8 గంటల సమయంలో తుమ్మలపల్లి గ్రామం నుంచి టీవీఎస్ ఎక్సెల్ మోటార్ సైకిల్ (నంబర్: టి ఎస్ 02 ఏం టీ ఆర్ 3817) పై వీరనారాయణపురం గ్రామానికి బయలుదేరారు. శాంతినగర్ వద్దకు చేరుకోగానే, షిఫ్ట్ డిజైర్ కారు (నంబర్: టీఎస్ 02 ఈజీ 9370) డ్రైవర్ అతివేగంగా, అజాగ్రత్తగా రాంగ్ రూట్‌లో నడుపుతూ టూ వీలర్‌ను ఎదురుగా ఢీకొట్టినట్లు సమాచారం. ఈ ప్రమాదంలో మిడిదొడ్డి బొందయ్య తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించగా, సిబ్బంది వచ్చి ఆయనను వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ ఆయన మరణించినట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై బాధిత కుటుంబ సభ్యులు కారు డ్రైవర్ మరియు యజమాని పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్థానిక ఎస్సై ఏ. ప్రవీణ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలులో ప్రజాప్రతినిధుల పాత్ర కీలకం,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

భారతీయ వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి
మార్చి 12, 2026: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలులో ప్రజా ప్రతినిధుల పాత్ర కీలకమైనదని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో గల అమ్మ గార్డెన్స్ లో గ్రామపంచాయతీ సర్పంచ్ లు, మున్సిపల్ కార్పొరేషన్/మున్సిపాలిటీ మేయర్/చైర్ పర్సన్ లు, డిప్యూటీ మేయర్/ వైస్ చైర్ పర్సన్ లు, కార్పొరేటర్లు/ కౌన్సిలర్లకు 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి మంచిర్యాల డి సి పి ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ స్థానిక సంస్థలు, మున్సిపల్ ఎన్నికలు నిర్వహించి ప్రజాప్రతినిధులను ఎన్నుకోవడం జరిగిందని, ఈ క్రమంలో విధులు, అధికారాలపై గ్రామపంచాయతీల సర్పంచ్లకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందని, పంచాయితీ రాజ్ చట్టాలు వివరించడం జరిగిందని తెలిపారు. మార్చి 6 నుంచి జూన్ 12వ తేదీ వరకు 99 రోజుల పాటు ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయి లలో కార్యచరణ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో పారిశుధ్యం, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ లో ఉన్న ఫైళ్ల క్లియరెన్స్ తదితర అంశాలపై కార్యాచరణ, సమాజ హిత అంశాలపై ప్రణాళికలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు, అమలు చేయడంలో ప్రజా ప్రతినిధులు తీసుకోవలసిన



చర్యల గురించి తెలుసుకోవాలని తెలిపారు. తెలంగాణ పంచాయతీరాజ్ & మున్సిపల్ యాక్ట్ ల గురించి ప్రజాప్రతినిధులకు సంక్షిప్తంగా వివరించడం జరుగుతుందని తెలిపారు. విద్యా రంగ అభివృద్ధి దిశగా అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సౌకర్యార్థం మౌలిక వసతులు, విద్యుత్, త్రాగునీరు, మూత్రశాలలు, ప్రహరీ గోడ నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టడం జరిగిందని, ఇందులో భాగంగా ఉపాధి హామీ క్రింద పనులు చేయడం జరిగిందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలను అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ అభివృద్ధి పనులలో భాగస్వామ్యలను చేయడం జరిగిందని తెలిపారు. రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకున్నట్లయితే క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన లబ్ధిదారులకు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో నెలకొన్న సామాజిక సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు. నిరుద్యోగ యువత భవిష్యత్తు దృష్ట్యా మాదకద్రవ్యాల నిరోధకం, మద్యం వినియోగంపై ప్రజా ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 2, 3 వార్డులలో 3, 4 రోజుల పాటు పారిశుధ్యం, త్రాగునీటి పైప్ లైన్ల మరమ్మత్తు, ఇతర పనులు చేపట్టడం జరుగుతుందని, ప్రజా ప్రతినిధులు కార్యక్రమాలలో పాల్గొని ప్రజలను భాగస్వామ్యులను చేయాలని తెలిపారు. పారిశుధ్య నిర్వహణలో భాగంగా ప్రతి రోజు ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ నిరంతరాయంగా కొనసాగించాలని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలలో ఒకసారి లబ్ధి పొందిన



వారిని గుర్తించాలని, మరల లబ్ధిదారుల జాబితాలో వారి వివరాలు లేకుండా జాగ్రత్త వహించాలని, తద్వారా అర్హత గల మిగిలిన లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరుతుందని, ప్రభుత్వ లక్ష్యాలు విజయవంతం అవుతాయని తెలిపారు. రహదారి ప్రమాదాల నివారణలో భాగంగా ప్రతి ఒక్కరు రహదారి భద్రత నియమాలను పాటించే విధంగా ప్రజాప్రతినిధులు వారి పరిధిలో అవగాహన కల్పించాలని తెలిపారు. మున్సిపల్ పాలకవర్గం ఏర్పాటు చేయబడినందున మున్సిపల్ అభివృద్ధి కొరకు నిధులు మంజూరు అవుతాయని, ఈ నిధులను సక్రమంగా వినియోగిస్తూ ప్రజా ప్రయోజనకర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. వేసవిలో ప్రజలకు నిరంతరం నీటిని సరఫరా చేసే విధంగా ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను ప్రజాప్రతినిధులు తమ పరిధిలో పకడ్బందీగా అమలు చేయాలని, నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు. విద్యుత్ దీపాల ఏర్పాటులో సౌర విద్యుత్ దీపాల ఏర్పాటుపై దృష్టి సారించాలని, తద్వారా విద్యుత్ వినియోగాన్ని నియంత్రించవచ్చని తెలిపారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలులో ప్రజా ప్రతినిధుల విధులు, అధికారాలు తెలుసుకొని ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి ప్రజాసంక్షేమం ఉందిగా కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం అమలులో ప్రజా ప్రతినిధుల పాత్ర కీలకమైనదని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారులు ఆన్ లైన్ లో మాత్రమే గ్యాస్ సిలిండర్ బుక్ చేసుకోవాలి,

**•మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. శ్రీనివాస్ రావు,**

భారతీయ వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి
మార్చి 12, 2026: గ్యాస్ వినియోగదారులు ఆన్ లైన్ లో మాత్రమే సిలిండర్లను బుక్ చేసుకోవాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. శ్రీనివాస్ రావు తెలిపారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా అదనపు కలెక్టర్ ఛాంబర్ లో ఎల్ పి జి డీలర్లతో అత్యవసర సమావేశం నిర్వహించి గ్యాస్ కంపెనీల సేల్స్ అధికారులతో ఫోన్ ద్వారా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్( రెవెన్యూ)జి. శ్రీనివాసరావు మాట్లాడుతూ



ప్రస్తుతం మంచిర్యాల జిల్లాలో గృహ అవసరాల కోసం వినియోగించే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల కొరత లేదని, వినియోగదారులు గ్యాస్ ఏజెన్సీలు, గోదాముల వద్దకు వెళ్లకుండా ఆన్ లైన్ లో మాత్రమే సిలిండర్లను బుక్ చేసుకోవాలని తెలిపారు. గ్యాస్ బుకింగ్ సమయం సింగిల్ సిలిండర్ వారికి 25 రోజులు, డబుల్ సిలిండర్ వారికి 30 రోజుల వ్యవధి ఉంటుందని తెలిపారు. గ్యాస్ డెలివరీ చేసే సమయంలో వినియోగదారులు డెలివరీ బాయ్ కు ఓ టి పి చెప్పి సహకరించాలని, హోటల్, రెస్టారెంట్లలో వాణిజ్య సిలిండర్ మాత్రమే ఉపయోగించాలని, నిబంధనలకు విరుద్ధంగా డొమెస్టిక్ సిలిండర్లు ఉపయోగించినట్లయితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్యాస్ సిలిండర్ల విషయంలో ఎవరైనా కృత్రిమ కొరతను సృష్టించి, బ్లాక్ మార్కెట్ లో సిలిండర్లను విక్రయించాలని చూస్తే నిత్యవసరల సరుకుల చట్టం 1955 క్రింద కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎల్ పి జి వినియోగదారులు కె వై సి తప్పనిసరిగా చేసుకోవాలని, గ్యాస్ ఏజెన్సీ ల వద్ద, ఆన్ లైన్, గ్యాస్ కంపెనీ అధికారిక వెబ్సైట్, యాప్ లో, గ్యాస్ సిలిండర్ పంపిణీ సమయంలో గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకుల వద్ద పూర్తి చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవ సభలో మాట్లాడుతున్న జిల్లా పెన్షనర్ల సంఘం అధ్యక్షులు రాంబాబు

భారతీయ వెలుగు న్యూస్ మార్చి 13
సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం

విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో మహిళలు రాణించాలని ప్రభుత్వ పెన్షనర్ల సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బొల్లు రాంబాబు అన్నారు. గురువారం హుజూర్నగర్ ప్రభుత్వ పెన్షనర్ల కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి మహిళా పెన్షనర్ ఎస్ రాధా దుర్గా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ సమాజంలో మహిళలకు మరింత గౌరవం పెరగాలన్నారు. మహిళల పట్ల అక్కడక్కడ కొనసాగుతున్న వివక్షను రూపుమాపాలన్నారు. మహిళల వల్లనే



కుటుంబాలకు గొప్ప పేరు లభిస్తున్నట్లు వెల్లడించారు. మహిళలు సాధికారత సాధించటానికి పురుషులు సహకరించాలని కోరారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించినప్పుడే వివక్షత రూపుమాపుతుందని అభిప్రాయపడ్డారు. సమావేశంలో జిల్లా పెన్షనర్ల సంఘం ఉపాధ్యక్షులు విద్యాసాగర్ రావు, స్థానిక మహిళా పెన్షనర్లు ఎస్ లలిత, టి విజయ మేరీ, చెన్న సౌభాగ్య, ఏ సుధారాణి, బి రామలక్ష్మి, థెరీసా, శ్రీలత, అంకతి అప్పయ్య, రఘునాథ్, ధర్మరి వెంకటేశ్వర్లు, పారుపల్లి చంద్రశేఖర్, ఎం ఎస్ ఎన్ రాజు ,చెన్నా సైదులు, కే లక్ష్మయ్య, ఏ చంద్రయ్య, ఎంబి దేవదానం తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు మహిళా పెన్షనర్లు జ్యోతి ప్రజ్వలన చేసి కేక్ కట్ చేశారు. నకార విగ్రహానికి పూలమాల వేశారు. సమావేశ నిర్వహణ మొత్తం మహిళలకే అప్పగించటం పట్ల

## విద్యార్థి బి. రంగప్పకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అభినందనలు

మల్కాజిగిరి భారతీయ వెలుగు న్యూస్
మార్చ్12
మల్కాజిగిరి: మన విద్యార్థుల ప్రతిభకు ఆకాశమే హద్దు అని మరోసారి నిరూపితమైంది. 2025-26 ఇన్‌స్పైర్ మనక్ అవార్డుకు నామినేట్ అయిన 8వ తరగతి విద్యార్థి బి. రంగప్పను మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ప్రాజెక్ట్ పరిశీలన రంగప్ప రూపొందించిన సైన్స్ ప్రాజెక్ట్ వివరాలను ఎమ్మెల్యే ఆసక్తిగా విన్నారు. కళాశాల సహకారం విద్యార్థి ప్రతిభను గుర్తించిన ఎమ్మెల్యే, వెంటనే తన ఇంజనీరింగ్ కళాశాల ఈసీఈ



డిపార్ట్‌మెంట్ హెచ్ ఓ డి తో మాట్లాడారు. విద్యార్థి అన్వేషణకు మద్దతుగా నిలవాలని, ప్రోటోటైప్ తయారీలో పాఠశాలతో సహకరించాలని సూచించారు.
ఈ కార్యక్రమాన్ని మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ దగ్గరుండి సమన్వయం చేశారు.
ఈ సమావేశంలో కరస్పాండెంట్ పి. రవి కిరణ్, హెడ్ మాస్టర్ సి హెచ్ ఉషా రాణి, మెంటర్ మరియు ఫిజిక్స్ టీచర్ జి. అశోక్ మరియు విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొని సంతోషాన్ని వ్యక్తం చేశారు

# డ్రైనేజీ సమస్యతో నరకయాతన

**రోడ్లు వేయాలని ప్రజల ఆవేదన**

హైదరాబాద్ భారతీయ వెలుగు న్యూస్: సికింద్రాబాద్ నియోజకవర్గంలోని సీతాఫల్మండి మేడి బావి లో నెలకొన్న డ్రైనేజీ సమస్యతో స్థానిక ప్రజల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అండర్ గ్రౌండ్ వ్యవస్థ కాలువలు సరిగా లేకపోవడంతో మురుగునీరు రోడ్డు మీద నిల్వ ఉండి దుర్వాసన వ్యాప్తిస్తుంది. దానివల్ల దోమలు విపరీతంగా పెరిగి ప్రజలు వ్యాధుల పాలవుతున్నారు. రోజురోజు పరిస్థితి మరింత దారుణంగా మారుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవటం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మేడి బావి లోని ఈ గల్లీలో సరైన రోడ్డు కూడా లేకపోవడంతో వర్షాలు పడినప్పుడు డ్రైనేజీ పొంగినప్పుడు బురదగా మారి రాకపోకలకు పూర్తిగా ఇబ్బందులుగా మారుతున్నాయి. చిన్నపిల్లలు వృద్ధులు బయటకు రావాలంటే భయపడే పరిస్థితి నెలకొంది. పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇదివరకే ఎన్నోసార్లు పత్రిక



మాధ్యమాల్లో వచ్చినప్పటికీ అధికారులకు ఎంత నిర్లక్ష్యమాని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వెంటనే డ్రైనేజీ సమస్యను పరిష్కరించి, రోడ్లు వేయాలని లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఎన్నికల సమయంలో అధికారులకు తామేంటోని చూపిస్తామని హెచ్చరించారు..

## మై భారత్ (మేరా, యువ, భారత్) మంచిర్యాల జిల్లా ఆధ్వర్యంలో క్లస్టర్ బ్లాక్ స్థాయి క్రీడా పోటీలు



భారతీయ వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 12:
మై భారత్ ( మేరా, యువ, భారత్,) మంచిర్యాల జిల్లా ఆధ్వర్యంలో మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మంచిర్యాలలో క్లస్టర్ బ్లాక్ స్థాయి క్రీడా పోటీలు గురువారం ప్రారంభమయ్యాయి. ఈ పోటీలలో కళాశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రన్నింగ్, షటిల్ బ్యాడ్మింటన్,



వాలీబాల్ క్రీడల్లో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ క్రీడా పోటీలు ఈరోజుతో పాటు రేపు కూడా కొనసాగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డా. ఎస్. నరేందర్ రెడ్డి ప్రారంభించారు. క్రీడల నిర్వహణను స్పోర్ట్స్ ఇన్‌చార్జ్ డా. ఆర్. గోపాల్ కృష్ణ సమన్వయం చేశారు. కళాశాల అధ్యాపకులు మరియు సిబ్బంది క్రీడా పోటీల నిర్వహణలో సహకరించారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించినట్లు నిర్వాహకులు తెలిపారు.

## డ్రైనేజీ సమస్యను పరిష్కరించాండి కమీషనర్‌కు విన్నవించిన ఎన్. అనురాధ

**డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల వద్ద డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని కమీషనర్‌కు లేక**
**ఎస్ టి పి మూలపడటంతో డ్రైనేజీ నీరు రోడ్లపై నిలిచిపోయినయి**


మల్కాజిగిరి భారతీయ వెలుగు న్యూస్ మార్చ్ 12
మల్కాజిగిరి/కీసర: అహ్మద్‌గూడ డబుల్ బెడ్‌రూమ్ లబ్ధిదారులు ఎదుర్కొంటున్న డ్రైనేజీ సమస్యపై ఎన్. అనురాధ మల్కాజిగిరి మునిసిపల్ కమీషనర్ టి. వినయ్ కృష్ణ రెడ్డి ని కలిసి వినతిపత్రం సమర్పించారు.?గత నెల రోజులుగా సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ఎస్ టి పి మూలపడటంతో డ్రైనేజీ నీరు రోడ్లపై నిలిచిపోయి తీవ్ర దుర్గంధం వెదజల్లుతోందని,



దోమల వ్యాప్తి వల్ల స్థానికులు రోగాల బారిన పడుతున్నారని ఆమె కమీషనర్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్య తీవ్రతను అర్థం చేసుకున్న కమీషనర్ వారు వెంటనే మునిసిపల్ ఈఈ తో మాట్లాడి, అహ్మద్‌గూడ క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. లబ్ధిదారుల కష్టాలను గుర్తించి వెంటనే స్పందించిన అధికారులకు, అనురాధ కు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

## సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన ఓడిన ఆడబిడ్డలకు ఇచ్చిన చందు అన్న కానుక హామీ నెరవేర్చిన జనసేన పార్టీ ఇంచార్జి :కొర్ర చందు నాయక్

భారతీయ వెలుగు న్యూస్ మర్చి 12.దేవరకొండ. జిల్లా నల్గొండ
దేవరకొండ పట్టణం కోర్ర తండ గ్రామపంచాయతీ ఆడబిడ్డకు చందు అన్న కానుక కోర్ర తండా గ్రామపంచాయతీ లో ఏ ఆడబిడ్డకైనా పెళ్లి జరిగితే సర్పంచ్ గా గెలిస్తే 5016 రూపాయలు ఓడితే 2016 రూపాయలు మేనిఫెస్టో పెట్టిన ప్రకారంగా కొర్ర తండా



గ్రామంలో ఆడబిడ్డకు కానుకగా ఇస్తానన్న మాటను ఓటమి పాలైన తప్పకుండా కొర్రతండ గ్రామంలో జరిగిన ఆడబిడ్డ వివాహంకు చందు అన్న కానుక 2016 అందజేశారు గ్రామాల్లో జరిగిన ప్రతి ఆడబిడ్డకి చందు అన్న కానుకగా అందజేయడం జరిగింది ఓడిన గెలిచిన ఇచ్చిన మాట జనసైనికులు తప్పరు పేదంటి ఆడబిడ్డలకు చందు అన్న కానుకగా వారికి నా వంతుగా వారికి అందాలనేదే లక్ష్యం అని చందు నాయక్ అన్నారు ఈ కార్యక్రమంలో కొర్ర తండా గ్రామ పెద్దలు టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చందు, మోహన్ నాయక్ మాజీ ఎంపిటిసి బిక్కు నాయక్ రాజు శ్రీను తదితరులు పాల్గొన్నారు

భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/26/A0320
శుక్రవారం మార్చి 13, 2026

# గ్యాస్ వినియోగదారులు ఈ--కేవైసీ నమోదు చేయించుకోవాలని

**గజ్వేల్ మార్చి 12, భారతీయ వెలుగు**

గజ్వేల్: గ్యాస్ వినియోగదారులు తప్పనిసరిగా ఈ--కేవైసీ (ఎలక్ట్రానిక్ నో యువర్ కస్టమర్) నమోదు చేయించుకోవాలని గజ్వేల్ శేషమా ఇండియన్ గ్యాస్ నిర్వాహకుడు నంబూరి రామలింగేశ్వరరావు కోరారు. గురువారం గజ్వేల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం సూచనల మేరకు దేశవ్యాప్తంగా గ్యాస్ కనెక్షన్లను ఆధార్‌తో అనుసంధానం చేస్తూ ఈ--కేవైసీ ప్రక్రియ కొనసాగుతోందన్నారు.

గత కొన్ని నెలలుగా గ్యాస్ డీలర్లు మొబైల్ యాప్‌ల ద్వారా వినియోగదారుల వద్దకు వెళ్లి ఈ--కేవైసీ నమోదు చేస్తున్నారని తెలిపారు. కొంతమంది వినియోగదారులు సిలిండర్ సరఫరా సమయంలోనే ఈ ప్రక్రియ పూర్తి చేయిస్తున్నారని చెప్పారు. అయినప్పటికీ ఇప్పటికీ లక్ష్యానికి తగ్గ స్థాయిలో నమోదు జరగలేదని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రతి గ్యాస్ వినియోగదారు తప్పనిసరిగా ఈ--



కేవైసీ పూర్తి చేసుకోవాలని సూచించారు.
ఈ--కేవైసీ చేయించుకోని వినియోగదారులకు భవిష్యత్తులో సిలిండర్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తే అవకాశముందని ఆయన స్పష్టం చేశారు. కాబట్టి ఆధార్ కార్డు, మొబైల్ నంబర్‌తో సమీప గ్యాస్ ఏజెన్సీ లేదా డెలివరీ సిబ్బందిని సంప్రదించి వెంటనే ఈ ప్రక్రియ పూర్తి చేసుకోవాలని కోరారు ఇక రీఫిల్ సిలిండర్ బుకింగ్ నిబంధనల్లో కూడా మార్పులు చేసినట్లు తెలిపారు. గతంలో సిలిండర్ తీసుకున్న తర్వాత 20 రోజులకే కొత్త సిలిండర్ బుకింగ్ చేసుకునే అవకాశం ఉండేదని, ఇకపై 25 రోజుల తరువాత మాత్రమే రీఫిల్ బుకింగ్ చేయగలరని చెప్పారు. వినియోగదారులు ఈ మార్పులను గమనించి ముందుగానే బుకింగ్ ప్రణాళిక చేసుకోవాలని సూచించారు అలాగే గ్యాస్ వినియోగంలో భద్రతా నియమాలు పాటించాలని, లీకేజీ అనుమానం వచ్చిన వెంటనే ఏజెన్సీకి సమాచారం ఇవ్వాలని ఆయన తెలిపారు. గజ్వేల్ పరిధిలో ఉన్న వినియోగదారులందరూ త్వరగా ఈ--కేవైసీ నమోదు పూర్తి చేసి ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించాలని నంబూరి రామలింగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

# ఢిల్లీ మద్యం కేసు.. కవితకు సీబీఐ నోటీసులు

**హైద్రాబాద్ మార్చ్ 12 భారతీయ వెలుగు**




తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు (Kavita) సీబీఐ అధికారులు ఈ నెల తేదీ (గురువారం) నోటీసులు జారీ చేశారు. కవితతో పాటు అరుణ్ రామచంద్ర, అభిషేక్ బోయిన్‌పల్లి, శరత్ రెడ్డి, మాజీ ఎంపీ మాగుంట శ్రీనివాస్ రెడ్డిలకు ఢిల్లీ మద్యం కేసుకు సంబంధించి నోటీసులు జారీ చేశారు. ఇటీవల ఇదే కేసులో ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు కవితకు క్లీన్‌చిట్ ఇచ్చినప్పటికీ, ఆ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. హైకోర్టులో పిటిషన్ దాఖలైన నేపథ్యంలోనే సీబీఐ అధికారులు మళ్లీ రంగంలోకి దిగడం గమనార్హం.? కవిత అనారోగ్యంతో ఉండటంతో ఆమె భర్త అనిల్‌కి నోటీసులు అందజేశారు. ఈ నెల 16వ తేదీన ఢిల్లీ హైకోర్టులో విచారణ ఉందని సీబీఐ అధికారులు తెలిపారు. ఇప్పటికే ట్రయల్ కోర్టు ఇచ్చిన తీర్పును ఢిల్లీ హైకోర్టులో సవాల్ చేశారు. అయితే, ఈ నోటీసులపై కవిత అనుచరులు తీవ్రంగా స్పందించారు. ఒకసారి కోర్టు క్లీన్‌చిట్ ఇచ్చిన తర్వాత మళ్లీ నోటీసులు ఇవ్వడం కేవలం రాజకీయ కక్ష సాధింపు చర్యేనని ఆరోపించారు. చట్టంపై తమకు గౌరవం ఉందని, నిజం గెలుస్తుందని కవిత మొదటి నుంచి చెబుతున్నారని అన్నారు. ఈ నోటీసులకు కూడా చట్టబద్ధంగానే సమాధానం ఇస్తామని కవిత అనుచరులు పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ కేసు ఢిల్లీ హైకోర్టు పరిధిలో ఉన్నందున, మార్చి 16వ తేదీన జరిగే తదుపరి విచారణ అత్యంత కీలకం కానుంది. క్లీన్‌చిట్ నిలబడుతుందా లేదా మళ్లీ విచారణ ఎదుర్కోవాల్సి ఉంటుందా అనేది వేచి చూడాలి..

# స్వామివారి సన్నిధిలో నృత్య కైంకర్యం




» బాలగోపాలం నృత్యంతో అలరించిన పాలకుర్తి శ్రీషాన్వి



**హైదరాబాద్, భారతీయ వెలుగు**

సాయి అభినయ కళాక్షేత్రం నాట్య గురువు సంధ్యారాణి శివలంక ఆధ్వర్యంలో హైటెక్ సిటీ లోని అన్నమాచార్య భావన వాహిని కళాక్షేత్రంలో శనివారం ఏర్పాటు చేసిన చిన్నారుల నృత్యరూపం ద్వారా శ్రీ వెంకటేశ్వర స్వామికి నృత్య కైంకర్యం నిర్వహించారు. నృత్య గురువు సంధ్యారాణి శివ లంక శిక్షణలో పాలకుర్తి శ్రీ శాన్వి బాలగోపాలం, బ్రహ్మామొక్కడే, గరుడ గమనము వంటి నృత్యరూపకంతో వీక్షకులను కనువిందు చేశారు. "బ్రహ్మామొక్కడే... పరబ్రహ్మమొక్కడే" అనేనృత్య రూపకం తో లయబద్ధంగా నృత్యం చేసి
శ్రీ వెంకటేశ్వరస్వామికి నివేదన చేశారు. శ్రీ శాన్వి అన్నమాచార్య స్వామివారికి చేసిన గానామృతాన్నితన నృత్యం నైపుణ్యంతో ప్రేక్షకులను ముగ్ధులను చేశారు.

**దివ్యత్వము, జీవనంతో ఆధ్యాత్మిక అవగాహన**

సంగీత విధ్వంసురాలు పద్మశ్రీ అవార్డు గ్రహీత శోభారాజు చిన్నారులు నాట్యంలో చూస్తున్న ప్రతిభ ను అభినందించారు. కూచిపూడి నృత్యంలోని మెలుకోలు లయబద్ధంగా నృత్యం చేయడము స్వామివారికి నిత్యం నైవేద్యం నివేదన చేయాలని మరింత మెరుగైన నాట్యంతో చిన్నారులు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకోవాలని కోరుతూ చిన్నారులను ఆశీర్వదించారు. అనంతరం సంగీత విద్వాంసురాలు , పద్మశ్రీ అవార్డు గ్రహీత నృత్య ప్రదర్శనలో పాల్గొన్న చిన్నారులకు జ్ఞాపికలను అందజేశారు.

# ఆలయ నిర్మాణానికి విరాళం అందజేసిన తుంగతుర్తి రవి




**మేడిపల్లి, భారతీయ వెలుగు**

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ 9వ డివిజన్ మేడిపల్లి పరిధిలోని సాయి ప్రియ నగర్‌లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామ స్వామి (శివాలయం మరియు రామాలయం) దేవాలయ నిర్మాణ పనుల కోసం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆర్ వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి విరాళాన్ని అందచేశారు.?గురువారం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను కలిసారు , ఆలయ నిర్మాణానికి తన వంతు సహాయంగా రూ. 1,00,116/- (లక్షా నూట పదహారు రూపాయలు) అందజేశారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి గారు మాట్లాడుతూ:
"దైవ చింతన సమాజంలో శాంతిని, ఐకమత్యాన్ని పెంపొందిస్తుంది. సాయిప్రియనగర్ ప్రాంత భక్తుల చిరకాల వాంఛ అయిన ఈ ఆలయ నిర్మాణంలో భాగస్వామ్యం కావడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో ఆర్ వి ఫౌండేషన్ ఎల్లప్పుడూ ముందుంటుంది," అని పేర్కొన్నారు.తమ పిలుపు మేరకు స్పందించి, ఆలయ అభివృద్ధికి సహకరించినందుకు దేవస్థాన కమిటీ సభ్యులు తుంగతుర్తి రవి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ జోన్ సమస్యలపై జోనల్ కమిషనర్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

» 24 డివిజన్లలో పెండింగ్ సమస్యలు, అభివృద్ధి పనులపై వినతిపత్రాలు సమర్పణ
» త్వరిత పరిష్కారానికి కమిషనర్ హామీ

**కుత్బుల్లాపూర్, మార్చి 12 భారతీయ వెలుగు**

కుత్బుల్లాపూర్ జోన్ పరిధిలో ఉన్న ప్రజా సమస్యల పరిష్కారం అభివృద్ధి కార్యక్రమాల వేగవంతానికి సంబంధించి కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ గురువారం జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జోనల్ కమిషనర్‌ను ఆయన కార్యాలయంలో కలిసి, కుత్బుల్లాపూర్ జోన్ పరిధిలోని 24 డివిజన్లలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు, సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు, అలాగే అత్యవసరంగా



చేపట్టవలసిన కొత్త పనులపై పలు వినతిపత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ పింకేష్ కుమార్ స్పందిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న సమస్యలను ప్రాధాన్యతగా పరిగణించి దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అధికారులు సమన్వయంతో పని చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, కుత్బుల్లాపూర్ జోన్ పరిధిలో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులపై జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించారని చెప్పారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు అధికారులు చొరవ చూపి త్వరితగతిన పనులు పూర్తి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు, మాజీ కార్పొరేటర్లు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్లు, మాజీ కౌన్సిలర్లు, ఐఎన్‌టీయూసీ నాయకులు, ఎన్ఎస్‌యూఐ నాయకులు, వివిధ కాలనీల అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు, మున్సిపల్ అధికారులు, అలాగే కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మెడిపల్లి జడ్పీహెచ్ఎస్ లోని ఎస్సెస్సీ విద్యార్థుల ఘనంగా వీడ్కోలు

» ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి
» పాఠశాలలో సేవలందిస్తున్న వాలంటీర్లకు సొంతంగా సాలరీల అందజేత



**మేడిపల్లి, భారతీయ వెలుగు**

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధి మేడిపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో పదో తరగతి చదివిన విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్. సత్య ప్రసాద్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి కార్యక్రమానికి హాజరై విద్యార్థులను ఆశీర్వదించారు. విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహించాలని, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆయన ప్రేరణాత్మక సందేశం ఇచ్చారు.అదేవిధంగా పాఠశాలలో సేవలందిస్తున్న వాలంటీర్ల సేవలను అభినందిస్తూ హరిశంకర్ రెడ్డి నాలుగు నెలల జీతాలను స్వయంగా అందజేసి తన ఉదారతను చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని పదో తరగతి విద్యార్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# చిన్నారుల్లో విద్యాపట్ల ఆసక్తి పెంపొందించాలి: ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

» జగద్గిరిగుట్ట ఇన్ఫాంట్ జీసస్ స్కూల్‌లో ప్రీ--ప్రైమరీ 'గ్రాడ్యుయేషన్ డే' కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే -- విద్యార్థులకు మెడల్స్, ప్రశంసా పత్రాల ప్రదానం

**కుత్బుల్లాపూర్, మార్చి 12 భారతీయ వెలుగు**

పిల్లల్లో చిన్నప్పటి నుంచే విద్యాపట్ల ఆసక్తి పెంపొందేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమన్వయంతో పనిచేయాలని బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ సూచించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 126వ డివిజన్ జగద్గిరిగుట్టలో ఉన్న ఇన్ఫాంట్ జీసస్ స్కూల్‌లో ప్రీ--ప్రైమరీ విద్యార్థుల కోసం నిర్వహించిన 'గ్రాడ్యుయేషన్ డే' కార్యక్రమానికి ఎమ్మెల్యే వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారులకు మెడల్స్, ప్రశంసా పత్రాలు




అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, చిన్నారుల భవిష్యత్తుకు బలమైన పునాది చిన్నప్పటి నుంచే వేయాల్సిన అవసరం ఉందన్నారు. పిల్లల్లో విద్యాపట్ల ఆసక్తి పెంపొందించడంలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. తల్లిదండ్రులు ప్రతిరోజూ పిల్లలతో కొంత సమయం గడిపి వారికి సరైన మార్గనిర్దేశం చేస్తే, తల్లిదండ్రులు--పిల్లల మధ్య అనుబంధం మరింత బలపడటంతో పాటు క్రమశిక్షణ, మంచి సంస్కారం అలవడతాయని తెలిపారు. ఇలా సరైన మార్గదర్శకత్వంతో పెరిగిన పిల్లలు భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించి సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదుగుతారని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ ఫాదర్ ఏరువ బాల సుధీర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షుడు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు దూదిమెట్ల సోమేష్ యాదవ్, సీనియర్ నాయకులు ఎండి. ఆజం, బ్రహ్మానంద్ చారి, ఇందిరా గౌడ్, మెట్ల శ్రీను, ఖయూమ్, కోల శ్రీకాంత్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం - ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

» బ్యాంక్ కాలనీ సీసీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యేకు సంక్షేమ సంఘం సభ్యుల కృతజ్ఞతలు

**కుత్బుల్లాపూర్, మార్చి 12 భారతీయ వెలుగు**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్నామని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ తెలిపారు. గురువారం జీడిమెట్ల డివిజన్ 132 పరిధిలోని బ్యాంక్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి కాలనీలో పూర్తిస్థాయి సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కాలనీ ప్రతినిధులు మాట్లాడుతూ, కాలనీలో జీహెచ్ఎంసీ పార్క్ పరిరక్షణతో పాటు భూగర్భ డ్రైనేజీ సామర్థ్యాన్ని పెంపొందించే విధంగా అవసరమైన పనులు చేపట్టేలా అధికారులను ఆదేశించాలని ఎమ్మెల్యేను కోరారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మాట్లాడుతూ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో గత 12 ఏళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. రానున్న రోజుల్లో కూడా ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు అందించేందుకు ప్రభుత్వం తరఫున తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సుధాకర్ గౌడ్, కార్యదర్శి కృష్ణ గౌడ్, సభ్యులు సర్వేశ్వరరావు, జగదీశ్వరరావు, గడ్డం మల్లేష్, రమేష్, వెంకట్ రెడ్డి, బసంత్, శ్రీనివాస్ రెడ్డి, బాలయ్య, శ్రీధర్, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర మున్సిపల్ సెల్ కో-కన్వీనర్‌గా బాధ్యతలు స్వీకరించిన రావుల శేషగిరి

» పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావుకు కృతజ్ఞతలు మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ సహా పార్టీ పెద్దల మద్దతుతో బాధ్యతలు సమర్థంగా నిర్వహిస్తానని హామీ

**కుత్బుల్లాపూర్, మార్చి 12 ( భారతీయ వెలుగు**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మున్సిపల్ సెల్ కో-కన్వీనర్‌గా బాధ్యతలు చేపట్టే అవకాశం కల్పించినందుకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావుకు మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు ఆయన గురువారం



విడుదల చేసిన ప్రకటనలో పార్టీ నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ తనకు అప్పగించిన ఈ కీలక బాధ్యతను గౌరవంగా స్వీకరిస్తున్నానని తెలిపారు. తనపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే నిరంతరం ప్రోత్సాహం అందిస్తూ మద్దతు ఇస్తున్న పార్టీ పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యంగా మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ రంగంలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై పార్టీ తరఫున చురుకుగా స్పందిస్తూ, మున్సిపల్ పాలనలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇచ్చేలా కార్యక్రమాలు చేపడతానని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే తన లక్ష్యమని, నాయకత్వం ఇచ్చిన బాధ్యతలకు న్యాయం చేసేలా తన శక్తి మేరకు పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ విభాగంలో పార్టీ కార్యకలాపాలను మరింత విస్తరింపజేయడానికి చర్యలు చేపడతానని రావుల శేషగిరి వెల్లడించారు.

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
శుక్రవారం మార్చి 13, 2026

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడిని పరామర్శించిన సింగపురం ఇమ్మానియేల్ రాజ్



**భారతీయ వెలుగు- జనగాం జిల్లా**
హన్మకొండలోని మిత్ర హాస్పిటల్ లో రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న స్టేషన్ ఘనపూర్ ఎస్సీ కాలనీకి చెందిన యువకుడు సింగపురం ప్రేమ్ ని స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సింగపురం ఇందిరా కుమారుడు యువ నాయకులు సింగపురం ఇమ్మానియేల్ రాజ్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.వైద్యులకు త్వరగా కోలుకునేల వైద్యం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వడ్లూరి మౌనిక, జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ జీడి కోర్నెల్,మండల మహిళా అధ్యక్షులు చింత జ్యోష్ణ, చిల్పూరు మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ చాగంటి మణీ,బిసి నాయకులు తాటికొండ సంపత్ కుమార్. జాఫర్గఢ్ మండల సీనియఫ్టర్ నాయకులు డేవిడ్ బాబు.బట్టమేకల శివరాజ్ ,ప్రతిష్ తదితరులు పాల్గొన్నారు.

## రామంచ గ్రామ అభివృద్ధికి శ్రీకారం



» నూతన గ్రామపంచాయతీ తో పాటు రెండు వివో భవనాల శంకుస్థాపన

**చిగురుమామిడి, మార్చి 12, భారతీయ వెలుగు**
చిగురుమామిడి మండలం రామంచ గ్రామానికి పునాది రాయి పడింది గ్రామపంచాయతీ నూతన భవనంతో పాటు రెండు వివో కార్యాలయాలకు సర్పంచ్ ఒంటెల కిషన్ రెడ్డి నేతృత్వంలో ప్రజాప్రతినిధులు అధికారులు భూమి పూజ చేశారు. 20 లక్షల వ్యయంతో నిర్మించే నూతన పంచాయతీ భవనాన్ని ఏడాది లోగా పూర్తి చేస్తామని సర్పంచ్ తెలిపారు, గ్రామంలో ప్రస్తుతం రెండు వివోభవనాలకు శంకుస్థాపన చేసామని మూడో భవనాన్ని అంటకాల పల్లెలో త్వరలో శంకుస్థాపన చేయడం జరుగుతుందని తెలిపారు,ప్రైమరీ స్కూల్లో అదనంగా రెండు గదులు, గ్రామపంచాయతీ నుండి నర్సింలపల్లి మీదుగా సీతారాంపూర్ వరకు రోడ్డు కోసం కృషి చేస్తామని తెలిపారు, రెండు పల్లెలు గ్రామానికి అనుకూలంగా ఉండేలా బడి వద్రాజకీయాల కచ్చితంగా గ్రామ అభివృద్ధికి పాటుపడని లని మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి సూచించారు, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, ఎంపీడీవో విజయ్ కుమార్, మండల అధికారి ఖజామొయినుద్దీన్, ముదిమాణిక్యం సర్పంచ్ బోయిని రమేష్, బిఆర్ఎస్ నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, ఏఈ నిరంజన్ రెడ్డి, ఉప సర్పంచ్ తిరుపతిరెడ్డి, గ్రామ కార్యదర్శి శ్రీలక్ష్మి స్థానిక నాయకులు సంపత్ రెడ్డి, తిరుపతి, విజేందర్ రెడ్డి, సాగర్ రెడ్డి, దొబ్బల బాబు లు తదితరులు పాల్గొన్నారు,

## 20 వ వార్డ్ కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్ ను సన్మానించిన అయిత సత్యనారాయణ



**గజ్వేల్ మార్చి 12,భారతీయ వెలుగు**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 20 వ వార్డ్ కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్ ను మర్యాద పూర్వకంగా కలిసి చిరు సన్మానం చేసిన కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20 వ వార్డ్ అభివృద్ధి లో, ప్రజల సమస్యల పరిష్కారం లో వారు చూపిస్తున్న నిబద్ధత అభినందనీయమని అత్తిలి శ్రీనివాస్ స్వతంత్ర అభ్యర్థిగా గెలిచినప్పటికీ రాజకీయాలకు అతీతంగా వార్డు ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని మున్సిపాలిటీలో 20వ వార్డును ఆదర్శవంత వార్డుగా తీర్చిదిద్దడం కోసం చేస్తున్న వారి కృషి అభినందనీయమని అన్నారు, వార్డ్ ప్రజలకు కులమతాలకు అతీతంగా అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు,అనంతరం కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎన్నికల్లో మా మీద నమ్మకంతో ఓటు వేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుతూ 20 వార్డు అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతుందని అన్నారు

## హత్యయత్నం చేసిన వ్యక్తి అరెస్ట్




» సిద్దిపేట టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్

**సిద్దిపేట మార్చి 12, భారతీయ వెలుగు**
ఫిర్యాదిదారుడు ఎండి అర్షద్ తండ్రి హుస్సేన్ =/శీ సాజిద్ పుర సిద్దిపేట్ టౌన్ ఈ నేల 10. రోజున సాయంత్రం అందాజా 05:30 గంటల సమయంలో తన పక్క షాప్ అతను అయినా ఎండి షాబుద్దీన్ తండ్రి గౌస్ గత కొన్ని రోజుల నుండి తన యొక్క మటన్ షాప్ సరిగా నడవడం లేదని, దానికి కారణం ఫిర్యాది మరియు తన తమ్ముడు షాహిద్ లు అని మనసులో పెట్టుకొని కక్ష పెంచుకొని ఇనుప రాడుతో ఫిర్యాదు తమ్ముడు షాయిద్ ను వెనకాల నుండి తలపై కొట్టగా రక్త గాయాలు అయి, అక్కడికి అక్కడే పడిపోయినాడని మరియు అడ్డువచ్చిన ఫిర్యాదిని ఇనుప రాడుతో కాళ్లపై కొట్టినాడని, షాయిద్ ను చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రి సిద్దిపేటకు, ఆ తర్వాత మెరుగైన చికిత్స కోసం యశోద ఆసుపత్రి సికింద్రాబాద్ తరలించినామని దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించి గురువారం నిందితుడైన ఎండి షాబుద్దీన్ అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు పంపించడం జరిగినదని సిద్దిపేట టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ తెలియజేశారు

## పుట్టపాక గ్రామంలో నిరుపేద మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమం

**భారతీయ వెలుగు మార్చ్ 12 సంస్థాన్ నారాయణపురం**
యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం పరిధిలోని పుట్టపాక గ్రామంలో నిరుపేద మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమం పుట్టపాక గ్రామంలో నిరుపేద మహిళల ఆర్థికాభివృద్ధి కోసం అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలోని సుమారు 40 మంది మహిళలకు కుట్టు పనిలో శిక్షణ ఇవ్వడం జరుగుతోంది.శిక్షణ పూర్తి చేసిన తరువాత మహిళలు స్వయం ఉపాధి పొందేలా చేయడానికి ఫౌండేషన్ తరఫున సబ్సిడీపై రూ.3500/-కి కుట్టు మిషన్లు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కుట్టు మిషన్ కి సంబంధించిన కిట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలోని నిరుపేద మహిళలు తమ కుటుంబాలకు ఆర్థికంగా సహాయం చేయగలరని



ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా పాల్గొని సుక్కు బాలచంద్ర గారు ప్రారంభించారు. అలాగే మాజీగ్రూజూ వైస్ చైర్మన్ చెన్నోజ్ బ్రహ్మచారి, 10వ వార్డు సభ్యులు ఆడెపు సురేష్ కుమార్, దీ=మా గ్రామ శాఖ అధ్యక్షులు కర్నాటి శ్రీనివాస్, పద్మశాలి మండల యువజన అధ్యక్షులు గజం శ్రవణ్ కుమార్. మాజీ వార్డు సభ్యులు దోటి లింగయ్య, కుక్కల రాములు తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.
ఇంత మంచి కార్యక్రమాలను మా గ్రామంలోని నిరుపేద మహిళలకు అందిస్తున్న అభయ ఫౌండేషన్ ఫౌండర్ బాలచంద్ర గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల సాధికారత కోసం ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు ఎంతో అవసరమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడం ఫౌండేషన్ యొక్క ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పద్మ, అయితరాజు రాములు,వర్కాల వెంకటేష్, పిల్లల మర్రి రవి, చెన్నోజు సతీష్, సుక్క శంకర్, ఆడెపు గాంధీ, సుక్క గణేష్, బోయినా ఆదిత్య, కొత్త శ్రవణ్, బొల్లపల్లి వెంకటేష్,గజం శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్‌లో పారిశుధ్యంపై జీహెచ్ఎంసీ స్పెషల్ ఫోకస్

» జీడిమెట్ల సర్కిల్--55లో పలు కాలనీల్లో అధికారుల విస్తృత పర్యటన -- సమస్యలు తెలుసుకుని తక్షణ చర్యలకు ఆదేశాలు

**కుత్బుల్లాపూర్, మార్చి 12 భారతీయ వెలుగు**
కుత్బుల్లాపూర్ జోన్ పరిధిలో పారిశుధ్య పరిస్థితులను మెరుగుపరచేందుకు జీహెచ్ఎంసీ అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా జీడిమెట్ల సర్కిల్--55 పరిధిలోని వాణి నగర్, గణేష్ నగర్, సుదర్శన్ రెడ్డి నగర్ ప్రాంతాల్లో అధికారులు విస్తృతంగా పర్యటించి పారిశుధ్య పరిస్థితులను సమీక్షించారు. జీడిమెట్ల సర్కిల్--55 డిప్యూటీ కమిషనర్ (డీసీ) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పర్యటనలో డీఈఈ, ఏఈఈ (ఎస్‌వీ) అధికారులు, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు. కాలనీల్లో చెత్త సేకరణ విధానం, రహదారుల శుభ్రత, డ్రైనేజీ సమస్యలు, చెత్త నిల్వ ప్రాంతాల నిర్వహణ వంటి అంశాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక రెసిడెంట్




వెల్ఫేర్ అసోసియేషన్ (=ఔూ) సభ్యులు, కాలనీ వాసులతో అధికారులు సమావేశమై వారి సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. ముఖ్యంగా చెత్తను సమయానికి తీసుకెళ్లకపోవడం, వీధుల శుభ్రత లోపాలు, కాలువల శుద్ధి ఆలస్యం వంటి సమస్యలను నివాసితులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వాటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ కాలనీల్లో పారిశుధ్యాన్ని మెరుగుపరచేందుకు జీహెచ్ఎంసీ ప్రత్యేక చర్యలు చేపడుతున్నదని తెలిపారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా ప్రజలు సహకరించాలని, పరిశుభ్రమైన వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. అదేవిధంగా అంబేద్కర్ నగర్ డివిజన్--284 పరిధిలోని గణేష్ నగర్ ప్రాంతంలో ఏఎల్ఓ బృందం ప్రత్యేక తనిఖీలు నిర్వహించింది. కాలనీలో పారిశుధ్య పరిస్థితులను పరిశీలించి అవసరమైన చోట్ల వెంటనే శుభ్రత చర్యలు చేపట్టాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీ సంఘాల ప్రతినిధులు, జీహెచ్ఎంసీ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాలనీల్లో పర్యటిస్తూ సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించిన అధికారులు, వాటి పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## ఉపాధి హామీ పని లేకపోతే బతికేది ఎట్లా

» ఉపాధి హామీ పథకం పేరు మార్చడం కాదు పేదల బతుకు మార్చండి

» 200 రోజులు పని దినాలు, రోజు కూలీ రూ.800/- ఇవ్వాలి.

» సిపిఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కార్యదర్శి ఎం యాదగిరి

**భారతీయ వెలుగు సంగారెడ్డి మార్చ్ 12**
సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు మండలంలోని ఉపాధి హామీ పని ప్రదేశంలో కూలీలతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి సిపిఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కార్యదర్శి ఎం యాదగిరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన కూలీల యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు
ఈ సందర్భంగా సిపిఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కార్యదర్శి ఎం, యాదగిరి మాట్లాడుతూ మహాత్మా జాతీయ ఉపాధి హామీ పతకం ను కేంద్రం లోని బీజేపీ పేరు వి బి జి రామ్గా పేరును మార్చుతు కేంద్రం 90%రాష్టం 10%. నిధులను భరించే నిబంధన లను మర్చి కొత్త చట్టం తేవడం



ద్వారా కేంద్రం 60%. రాష్ట్రశ్ 40%నిధులను భరించలనే దానితో రాష్ట్రలల్లో ఆదాయం లు తగ్గుతున్న తరుణంలో ఇవిదంగా అదనంగా కేంద్రం బారాలు మోపడం సిగ్గు మాలిన చర్య గా ఉన్నదని దుయ్యాబాట్టరు. అలాగే సంక్రాతి పండగ నుంచి కూలి పనులు చేస్తున్న కూలి డబ్బుల బకాయిలు రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పని ప్రదేశాలలో కనీస వసతులు టెంట్ల సౌకర్యంమంచినీటిసౌకర్యం లు లేవని ప్రతి గ్రామం లోపంచాయతీ కార్యదర్శి లు తాగు నీరు సౌకర్యం ఏర్పాటు చేయాలనీ ఉన్న ఇక్కడ అటువంటి కనీస వసతులు ఎందుకు ఏర్పాటు చేయలేదని విమర్శించారు. రోజు కూలి 307కాకుండా 800ఇవ్వాలని డిమాండ్ చేశారు ప్రతి ఏడాదికి 200రోజుల పనిదినా లు కల్పించాలని డిమాండ్ చేశారు.ఉపాధిపనికిఏడాదికి 2లక్షల కోట్లు బడ్జెట్ కేటాయిచాలని కోరారు. పని ప్రదేశంలోరోజు కూలీలకు ఓ ఆర్ యస్ ప్యాకెట్ లు అందించాలని సూచించారు. అలాగే పనిముట్లు తట్ట పారా ఫస్ట్ ఎయిడ్ బాక్స్ లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వామ పక్షాల మద్దతుతో వచ్చిన ఉపాధి పతకం ను బీజేపీ క్రమేననిర్వీర్యం చేసేందుకు కుట్రలు పన్ను తున్నదని దీన్ని నిరసిస్తూ ఈ నెల 20 న ఉపాధి పై కలెక్టర్ వద్ద ధర్నా లకు పిలుపు నిచ్చినట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో నాయకులు మల్లేశం వీరేశం సుజాత నర్సింలు లక్ష్మణ్ వీరేశం తదితరులు పాల్గొన్నారు

## జీడిమెట్లలో పారిశ్రామిక భద్రతపై సైబరాబాద్ పోలీసుల సమన్వయ సమావేశం

▪ ప్రమాద రహిత పరిశ్రమల లక్ష్యంతో సమావేశం

▪ 250 మంది పారిశ్రామికవేత్తలు, అధికారులు హాజరు

**జీడిమెట్ల, మార్చి 12 భారతీయ వెలుగు**
పరిశ్రమల్లో ప్రమాదాలను నివారించి సురక్షితమైన పని వాతావరణాన్ని ఏర్పరచడం లక్ష్యంగా సైబరాబాద్ పోలీసులు జీడిమెట్లలో పారిశ్రామిక భద్రతా సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఎం. రమేష్ రెడ్డి ఐపీఎస్ ఆదేశాల మేరకు జీడిమెట్ల ఇండస్ట్రియల్ అసోసియేషన్ భవనంలో ఈ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ శాఖల అధికారులు,






పారిశ్రామికవేత్తలు, ఫ్యాక్టరీ యజమానులు, భద్రతా అధికారులు, నిపుణులు పాల్గొని పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలను మెరుగుపరచే అంశాలపై చర్చించారు. అత్యవసర పరిస్థితుల్లో స్పందించే ప్రణాళికలు, నియమ నిబంధనల పాటింపు, ప్రమాదాలను తగ్గించే రిస్క్ మేనేజ్‌మెంట్ వ్యవస్థలపై అవగాహన కల్పించారు. కుత్బుల్లాపూర్ జోన్ డీసీపీ ఎన్. కోటి రెడ్డి ఐపీఎస్ మాట్లాడుతూ పరిశ్రమల భద్రత ఒకరి బాధ్యత మాత్రమే కాదని, పరిశ్రమలు, ప్రభుత్వ శాఖలు, ఉద్యోగులు కలిసి పనిచేసినప్పుడే సమర్థవంతమైన భద్రతా వ్యవస్థ అమలవుతుందని అన్నారు. సమన్వయం, పరస్పర సహకారం ద్వారా ప్రమాదాలను సమర్థవంతంగా నివారించవచ్చని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాలుష్య నియంత్రణ మండలి ఈఈ రాజేందర్, టీజీఐఐసీ జోనల్ మేనేజర్ మధు, కుత్బుల్లాపూర్ ఏసీపీ బాల గంగి రెడ్డి, ఎలక్ట్రిసిటీ ఏడీ వీరేశం, ప్రేమ్ కుమార్, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ శేఖర్ రెడ్డి, ఫ్యాక్టరీస్ ఇన్స్పెక్టర్ నితిన్, జీడిమెట్ల ఇండస్ట్రియల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు రంగా రాజు, ఐఏఎల్ఏ చైర్మన్ పీడీఎస్ఎన్ రాజు, హైడ్రా ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు. వివిధ పరిశ్రమలకు చెందిన సుమారు 250 మంది పారిశ్రామికవేత్తలు, ఉద్యోగులు సమావేశానికి హాజరయ్యారు. జీడిమెట్ల ఎస్‌హెచ్ఓ గడ్డం మల్లేశ్ వివిధ శాఖలతో సమన్వయం చేస్తూ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. పరిశ్రమల్లో భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, భద్రతా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని జీడిమెట్లను మరింత సురక్షిత పారిశ్రామిక ప్రాంతంగా తీర్చిదిద్దాలని సమావేశం పిలుపునిచ్చింది.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన (1 )ఒక్కరికి 01) రోజు జైలు శిక్ష

» రాయపోల్ ఎస్సై మానస

**రాయపోల్ మార్చి 12, భారతీయ వెలుగు**
సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలం రాయపోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై మానస సిబ్బందితో కలిసి బుధవారం అనాజిపూర్ గజ్వేల్ రోడ్డు పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా ఒక్క వ్యక్తి మద్యం సేవించి వాహనాలను నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా గురువారం గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీమతి స్వాతి గౌడ్,ముందు హాజరుపరచగా విచారణ ఒక్కరికి 01) రోజు జైలు శిక్ష విధించారు ఈ సందర్భంగా రాయపోల్ ఎస్సై మానస మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని కట్టడి చేయడానికి



ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల వారికి ప్రమాదం మరియు రోడ్డుపై వెళ్లే ఇతర వాహనదారులకు కూడా ప్రమాదమని ప్రమాదాల నివారణ గురించి మాత్రమే డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్లో పట్టుబడిన వారిని కోర్టులో హాజరు పరచగా మెజిస్ట్రేట్ విచారణ జరిపి 10 వేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. పదివేల రూపాయలు కట్టడం వల్ల మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ప్రజల్లో వాహనదారుల్లో అవగాహన రావడం జరుగుతుందన్నారు

# డ్రగ్స్‌కు నిర్మూలనపై అవగాహన ర్యాలీ... విద్యార్థులతో ప్రతిజ్ఞ.

**పినపాక, భారతీయ వెలుగు న్యూస్, మార్చి 12.**
ఈగల్ ఫోర్స్ డీఎస్పీ పుష్పన్ కుమార్, మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా పినపాక మండల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎస్సై సురేష్ అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఈగల్ ఫోర్స్ డీఎస్పీ పుష్పన్ కుమార్, మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా బయ్యారం క్రాస్ రోడ్డునుంచి జివిఆర్ ఫంక్షన్ హాల్ వరకు బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, శ్రీవిద్య, రాధిక, ఎక్సలెంట్ పాఠశాలల విద్యార్థులతో కలిసి డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం జివిఆర్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో అధికారులు మాట్లాడుతూ మత్తు పదార్థాలు, మత్తు పానీయాలకు దూరంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థులు, యువకులు చెడు అలవాట్లకు



లోనై తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని తెలిపారు.

తెలంగాణ రాష్ట్రంలో డ్రగ్స్ నిర్మూలనకు ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, యువకులతో కలిసి డ్రగ్స్‌కు దూరంగా ఉండేలా ప్రతిజ్ఞ చేయించారు. అలాగే పాల్గొన్న విద్యార్థులకు వాలీబాల్, క్రికెట్ కిట్లు పంపిణీ చేశారు. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1908కు తెలియజేయాలని, సమాచారం గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల



తహసీల్దార్ గోపాలకృష్ణ, స్పెషల్ ఆఫీసర్ తాతారావు, సీఐ వెంకటేశ్వరరావు, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఎంఈఓ కొమరం నాగయ్య, స్థానిక ఉపసర్పంచ్ గంగిరెడ్డి సందీప్ రెడ్డి, భూపాలపట్నం ఉపసర్పంచ్ శిరీష, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఉడుముల లక్ష్మారెడ్డి, గంగిరెడ్డి వెంకటరెడ్డి, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మైసమ్మ తల్లి ఉత్సవాల్లో జట్కా పద్ధతినే పాటించాలి

**చింతపల్లి గట్టు మైసమ్మ దేవాలయం వద్ద అవగాహన ఫ్లెక్సీ ఏర్పాటు**

**చింతపల్లి, మార్చి 12: భారతీయ వెలుగు న్యూస్ ప్రతినిధి.**
చింతపల్లి మండల కేంద్రంలోని గట్టు లక్ష్మీ మైసమ్మ తల్లి ఉత్సవాలు గురువారం నుంచి ప్రారంభమయ్యాయి. మూడు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాల సందర్భంగా భక్తులు సంప్రదాయ పద్ధతులను పాటించాలని కోరుతూ విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ చింతపల్లి ఆధ్వర్యంలో దేవాలయం ప్రాంగణంలో ప్రత్యేక ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. ఈ ఉత్సవాల సమయంలో అమ్మవారికి మొక్కులు చెల్లించే సందర్భంలో హలాల్ విధానాన్ని అనుసరించకూడదని, హిందూ సంప్రదాయానికి అనుగుణంగా జట్కా పద్ధతినే పాటించాలని ఫ్లెక్సీలో సూచించారు. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్



నాయకులు కుక్కడపు రామకృష్ణ మాట్లాడుతూ చింతపల్లి మండల కేంద్రం మరియు పరిసర గ్రామాల నుంచి ప్రతి సంవత్సరం పెద్ద సంఖ్యలో భక్తులు గట్టు లక్ష్మీ మైసమ్మ తల్లి దేవాలయానికి వచ్చి మొక్కులు చెల్లిస్తారని తెలిపారు. హిందూ ఆచార సంప్రదాయాల ప్రకారం అమ్మవారికి సమర్పించే బలులను జట్కా పద్ధతిలోనే నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోందని పేర్కొన్నారు. హలాల్ విధానం ఇతర మతాలకు సంబంధించినదని, అందువల్ల అమ్మవారికి సమర్పించే నైవేద్యం మరియు మొక్కులను జట్కా విధానంలోనే నిర్వహించాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా చింతపల్లి బీజేపీ మాజీ మండల అధ్యక్షులు శివర్ల రమేష్ మాట్లాడుతూ ఉత్సవాల సందర్భంగా భక్తులు సంప్రదాయాలను గౌరవిస్తూ అమ్మవారికి భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించాలని అన్నారు. స్థానికంగా కొనసాగుతున్న ఆచార సంప్రదాయాలను పాటించడం ద్వారా దేవాలయ పరంపరను కాపాడుకోవచ్చని తెలిపారు. దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ ద్వారా భక్తులకు అవగాహన కల్పించే ప్రయత్నం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ సభ్యులు, స్థానిక నాయకులు మరియు భక్తులు పాల్గొన్నారు

# లౌక్యశ్రీ హాస్పిటల్‌లో ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా మెగా వైద్య శిబిరం

**తల్లి--శిశు ఆరోగ్యానికి ప్రత్యేక సేవలు**
**-- తక్కువ ఖర్చుతో సర్జరీలు**

**చింతపల్లి, మార్చి 12 : భారతీయ వెలుగు న్యూస్ ప్రతినిధి**
చింతపల్లి మండలం గోడకొండ్లలోని లౌక్యశ్రీ హాస్పిటల్ ద్వితీయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని తల్లి--శిశు ఆరోగ్య సేవలకు ప్రత్యేకంగా మెగా సర్జికల్ మరియు మెడికల్ క్యాంప్‌ను నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రాజేష్ తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ ప్రత్యేక వైద్య శిబిరం మార్చి 10, 2026 నుండి మే 20, 2026 వరకు కొనసాగనుంది. మహిళల ఆరోగ్య సమస్యలు, గర్భిణీల సంరక్షణ, తల్లి--శిశు ఆరోగ్యానికి సంబంధించిన వివిధ చికిత్సలను అనుభవజ్ఞులైన వైద్యుల పర్యవేక్షణలో అందించనున్నట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో భాగంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌ను ప్రత్యేక రాయితీతో రూ.14,999కి నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా ల్యాప్రోస్కోపిక్ కుటుంబ నియంత్రణ ఆపరేషన్ రూ.24,999, సాధారణ ప్రసవం రూ.14,999, సిజేరియన్ ప్రసవం




రూ.29,999, హిస్టరెక్టమీ ఆపరేషన్ రూ.34,999, ల్యాప్రోస్కోపిక్ హిస్టరెక్టమీ రూ.39,999కు వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామీణ ప్రాంత మహిళలు వినియోగించుకోవాలని, మరిన్ని వివరాల కోసం 95424 43633 నంబర్‌ను




సంప్రదించాలని ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రాజేష్ సూచించారు. ఆసుపత్రిలో 24 గంటల అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. అదేవిధంగా తల్లి--శిశు ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు, అవసరమైన వైద్య పరీక్షలు కూడా ఈ వైద్య శిబిరంలో నిర్వహించనున్నట్లు ఆసుపత్రి వర్గాలు పేర్కొన్నారు.

# పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ శిబిరం.

**పినపాక, భారతీయ వెలుగు న్యూస్, మార్చ్ 12.**
పినపాక మండలంలోని టీ కొత్తగూడెం గ్రామంలో గురువారం పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ క్యాంప్, నత్తల మందు పంపిణీతో పాటు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. పినపాక పశు వైద్యాధికారి డాక్టర్ ఉజ్వల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో పశువులను పరీక్షించి అవసరమైన మందులు అందజేశారు.



ఈ సందర్భంగా డాక్టర్ ఉజ్వల మాట్లాడుతూ పశువుల్లో గర్భకోశ సంబంధిత వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు సూచించారు. పశువులకు నత్తల నివారణ మందులు ఇవ్వడంతో పాటు ఆరోగ్య పరీక్షలు చేసి రైతులకు పశుసంరక్షణపై అవగాహన కల్పించారు. రైతులు పశువుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో టి కొత్తగూడెం సర్పంచ్ సుమలత, ఉప సర్పంచ్ రావిల్ల నరసమ్మ, సెక్రటరీ బాదావత్ నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల సమస్యలపై అసెంబ్లీ వేదికగా నిలదీస్తాం: హరీశ్‌రావు

హైదరాబాద్: రాష్ట్ర ప్రజలకు నిరంతరం సేవలందిస్తున్న ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అసెంబ్లీ వేదికగా ప్రభుత్వాన్ని నిలదీస్తామని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి సీనియర్ నేత హరీశ్‌రావు (ఝతీఅంష్ట్ర ఝశీ) అన్నారు. టీజీఎస్‌ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు ఆయన్ను కలిసి ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్మికుల పక్షాన నిలబడి, వారి సమస్యలను సభ ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకెళ్తానని హరీశ్‌రావు హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీకి, కార్మికులకు అన్యాయం చేస్తోందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఒకవైపు ప్రభుత్వంలో విలీనం చేసి సంస్థను కాపాడుకోవాలని కార్మికులు పోరాడుతుంటే.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాత్రం ఒక్కో విభాగాన్ని ప్రైవేటీకరించేందుకు కుట్రలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. "కాలుష్య నియంత్రణ పేరుతో ఎలక్ట్రిక్ బస్సుల తయారీని కార్పొరేట్ శక్తులకు అప్పగించి, వారికే సబ్సిడీలు ఇస్తూ ఆర్టీసీని నిర్వీర్యం చేస్తున్నారు. జీరో టికెట్ అమలు కోసం ప్రతినెలా రూ.350 కోట్లు చెల్లిస్తామని చెప్పిన ప్రభుత్వం.. ఇప్పుడు అరకొర నిధులు చెల్లించి చేతులు దులుపుకోవడం శోచనీయం. గత రెండేళ్లుగా ఈ పథకానికి సంబంధించి చెల్లించాల్సిన బకాయిల భారాన్ని ఆర్టీసీపైనే మోపడం వల్ల సంస్థ ఆర్థికంగా కుదేలవుతోంది. సంస్థ ఉద్యోగులకు ఇప్పటికీ రెండు పీఆర్సీలు పెండింగ్‌లో ఉన్నాయి. 2025 పీఆర్సీ సైతం అమలుకు నోచుకోకపోవడంతో కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసినప్పటికీ... ఇప్పటివరకు ఈ ప్రభుత్వం 'అపాయింటెడ్ డే' ప్రకటించకపోవడం దుర్మార్గం. కార్మికులకు దక్కాల్సిన పదోన్నతులు, ఉద్యోగ భద్రత, రిటైర్‌మెంట్ ప్రయోజనాలు వంటి హక్కులను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది. కార్మికుల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. ప్రభుత్వం ఆర్టీసీపై సవతి తల్లి ప్రేమను చూపించకుండా.. తక్షణమే రూ.2,804 కోట్ల బకాయిలను విడుదల చేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి. కార్మికుల సమస్యలను రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ పక్షాన బలంగా వినిపిస్తాం. ప్రభుత్వం మెడలు వంచైనా పరిష్కారం దిశగా చర్యలు తీసుకునేలా పోరాడుతాం" అని హరీశ్‌రావు అన్నారు.

## శాంతినగర్ వద్ద రోడ్డు ప్రమాదం -- వ్యక్తి మృతి

**ఎల్కతుర్తి మార్చి12**
**భారతీయ వెలుగు**
హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం శాంతినగర్ వద్ద తుమ్మనపల్లి గ్రామం హుజురాబాద్ మండలానికి చెందిన మిడిదొడ్డి శ్రీనివాస్ తండ్రి మిడిదొడ్డి బొందయ్య (60) రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఘటన బుధవారం రాత్రి చోటుచేసుకుంది. వివరాల ప్రకారం, తేది 11-03-2026 బుధవారం రాత్రి సుమారు 8 గంటల సమయంలో తుమ్మలపల్లి గ్రామం నుంచి టీవీఎస్ ఎక్సెల్ మోటార్ సైకిల్ (నంబర్: టి ఎస్ 02 ఏం టీ ఆర్ 3817) పై వీరనారాయణపురం గ్రామానికి బయలుదేరారు. శాంతినగర్ వద్దకు చేరుకోగానే, షిఫ్ట్ డిజైర్ కారు (నంబర్: టీఎస్ 02 ఈజీ 9370) డ్రైవర్ అతివేగంగా, అజాగ్రత్తగా రాంగ్ రూట్‌లో నడుపుతూ టూ వీలర్‌ను ఎదురుగా ఢీకొట్టినట్లు సమాచారం. ఈ ప్రమాదంలో మిడిదొడ్డి బొందయ్య తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించగా, సిబ్బంది వచ్చి ఆయనను వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ ఆయన మరణించినట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై బాధిత కుటుంబ సభ్యులు కారు డ్రైవర్ మరియు యజమాని పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్థానిక ఎస్సై ఏ. ప్రవీణ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఇసుక డంపును గుర్తించిన డిండి పోలీసులు




**భారతీయ వెలుగు న్యూస్ మార్చి 12: డిండి :-**
నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలంలోని గోనబోయినపల్లి గ్రామంలో అక్రమంగా నిలువ చేసి ఉంచిన ఇసుక డంపును గుర్తించినట్లు డిండి ఎస్సై బాలకృష్ణ తెలిపారు. గురువారం రెవిన్యూ సిబ్బందితో కలిసి ఇసుక డంపును పంచనామ నిర్వహించి, వాటిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఇసుక డంపింగ్ చేసిన వ్యక్తులపై కేసును నమోదు చేసినట్లు, ఎవరైనా అక్రమంగా ఇసుక, మట్టిని తరలిస్తే కఠిన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ హెచ్చరించారు. ఆయన వెంట ఆర్ఐ నరసింహ, కానిస్టేబుల్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## మర్చి మొదటి మాసంలోనే ఎండలు భగభగ...

**- ఎండను చూసి జంకుతున్న ప్రజలు.....**

**మెదక్ జిల్లా, ప్రతినిధి, మార్చి 12**
**(భారతీయ వెలుగు న్యూస్):-**
మెదక్ జిల్లాలో కొల్చారం మండల వ్యాప్తంగా గ్రామాల్లో ఎండలు భగ్గుమంటున్నాయి. మార్చి మొదటి మాసంలోనే భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. ఉదయం నుంచే మండే ఎండలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మధ్యాహ్నం సమయంలో రోడ్లు నిర్మానుష్యంగా మారుతున్నాయి. బయటకు వెళ్లే ప్రజలు తలపై గుడ్డలు కట్టుకుని, నీళ్లు తీసుకెళ్లుతూ జాగ్రత్తలు తీసుకుంటున్నారు.




వాతావరణ శాఖ సమాచారం ప్రకారం వచ్చే రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉంది. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో 38-40 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ప్రజలకు సూచనలు అవసరం లేకుండా మధ్యాహ్నం బయటకు వెళ్లకూడదు.

**ఎక్కువగా నీళ్లు తాగాలి.**
పిల్లలు, వృద్ధులు ఎండలో తిరగకుండా జాగ్రత్త పడాలి. గ్రామాల్లో రైతులు, కూలీలు మాత్రం ఎండను లెక్కచేయకుండా పనులు చేయాల్సి రావడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

## ఆరోగ్య కేంద్రాల్లో రికార్డులు సక్రమంగా నిర్వహించాలి

**-ఎన్‌టీఈపీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పుల్లారెడ్డి.**

**పినపాక, భారతీయ వెలుగు న్యూస్ , మార్చ్ 12.**
పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పోతురెడ్డిపల్లి సబ్‌సెంటర్‌లో నిర్వహించిన శ్రమదానం, సామూహిక భోజన కార్యక్రమాన్ని గురువారం ఎన్‌టీఈపీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పుల్లారెడ్డి పరిశీలించారు.



ఈ సందర్భంగా సబ్‌సెంటర్‌లో ఉన్న ఆరోగ్య సూచికలపై వివరాలు తెలుసుకుని ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. రోజువారీ రికార్డులు సక్రమంగా నిర్వహించడంతో పాటు ప్రతి రోజు చివరలో అబ్స్ట్రాక్ట్ నివేదిక సిద్ధం చేయాలని డాక్టర్ దుర్గాభవానికి సూచించారు. అలాగే చికిత్స పొందుతున్న క్షయవ్యాధి (టీబీ) రోగులు, అనుమానిత కుష్టు వ్యాధి కేసులు, గర్భిణీ స్త్రీల వివరాలు తెలుసుకున్నారు.

సబ్‌సెంటర్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పినపాక పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ వేణు , ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
శుక్రవారం మార్చి 13, 2026



## హార్దిక్ పాండ్యాపై కేసు నమోదు..


భారత క్రికెటర్ హార్దిక్ పాండ్యాపై జాతీయ జెండాను అవమానించారనే ఆరోపణలతో పుణే పోలీసులకు ఫిర్యాదు నమోదైంది. పుణేలోని శివాజీ నగర్ పోలీస్ స్టేషన్‌లో అడ్వకేట్ వజీద్ ఖాన్ ఈ ఫిర్యాదు దాఖలు చేసినట్లు అధికారులు తెలిపారు. అహ్మదాబాద్‌లో జరిగిన టీ20 వరల్డ్ కప్ ఫైనల్ అనంతరం భారత జట్టు విజయోత్సవాలు జరుపుకుంటున్న సమయంలో ఈ ఘటన జరిగిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు ప్రకారం హార్దిక్ పాండ్యా జాతీయ త్రివర్ణ పతాకాన్ని తన శరీరానికి చుట్టుకొని మైదానంలో అనుచితంగా ప్రవర్తించారని ఆరోపించారు. ఈ చర్య భారత జాతీయ జెండా గౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. దేశ పౌరులందరికీ జాతీయ పతాక గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ఉందని ఫిర్యాదుదారు పేర్కొన్నారు. అయితే ఈ ఫిర్యాదుపై పోలీసులు ఇంకా వివరాలు వెల్లడించలేదు. ఇక క్రికెట్ పరంగా చూస్తే టీ20 వరల్డ్ కప్ 2026లో హార్దిక్ పాండ్యా అద్భుత ప్రదర్శన కనబరిచారు. బ్యాటింగ్, బౌలింగ్ రెండింట్లోనూ కీలక పాత్ర పోషించారు. టోర్నమెంట్ మొత్తం మీద ఆయన తొమ్మిది వికెట్లు పడగొట్టడంతో పాటు రెండు అర్ధశతకాలు కూడా నమోదు చేశారు. ముఖ్యంగా నమీబియాపై జరిగిన మ్యాచ్‌లో 28 బంతుల్లో 52 పరుగులు చేసి జట్టుకు కీలక విజయాన్ని అందించారు.పాండ్యా ప్రదర్శనను గుర్తించిన ఐసీసీ అతన్ని 2026 టీ20 వరల్డ్ కప్ టీమ్ ఆఫ్ ది టోర్నమెంట్‌లో చోటు కల్పించింది. ఇది అతని ఆల్‌రౌండ్ ప్రతిభకు మరో గుర్తింపుగా భావిస్తున్నారు. అహ్మదాబాద్‌లో జరిగిన ఫైనల్లో న్యూజిలాండ్‌పై 96 పరుగుల తేడాతో భారత్ ఘన విజయం సాధించింది. ఈ విజయంతో టీమిండియా వరుసగా రెండోసారి టీ20 వరల్డ్ కప్‌ను కైవసం చేసుకుంది. ఇక మొత్తంగా మూడు సార్లు ఈ టైటిల్‌ను గెలిచిన తొలి జట్టుగా భారత్ చరిత్ర సృష్టించింది. 2007లో తొలి టీ20 వరల్డ్ కప్ గెలిచిన భారత్, ఇప్పుడు మళ్లీ తన ఆధిపత్యాన్ని చాటుకుంది.

# తొలి పోరులో బెంగళూరుతో హైదరాబాద్ ఢీ!




**ఐపీఎల్ 2026 సమరానికి షెడ్యూల్ ఖరారు**
**డిఫెండింగ్ ఛాంపియన్‌తోనే ఆరంభం**
**బెంగళూరు వేదికపై కొనసాగుతున్న సస్పెన్స్**

క్రికెట్ ప్రేమికులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ 19వ సీజన్‌కు నగారా మోగింది. టాటా ఐపీఎల్ 2026 తొలి దశ షెడ్యూల్‌ను బీసీసీఐ బుధవారం విడుదల చేసింది. మార్చి 28 నుండి ఏప్రిల్ 12 వరకు జరగనున్న మొదటి దశలో మొత్తం 20 మ్యాచ్‌లు నిర్వహించనున్నారు. మూడు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు ఉన్నందున ఎన్నికల తేదీలు ప్రకటించిన తర్వాతే ఐపీఎల్ పూర్తి షెడ్యూల్‌ను విడుదల చేస్తామని బోర్డు ప్రకటించింది. మార్చి 28న బెంగళూరులోని ఎం. చిన్నస్వామి స్టేడియం వేదికగా జరగనున్న ఆరంభ వేడుకల అనంతరం తొలి పోరు ప్రారంభం కానుంది. డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు , మాజీ ఛాంపియన్ సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లు తొలి మ్యాచ్‌లో తలపడనున్నాయి. సొంత గడ్డపై ఆర్‌సీబీ బోణీ కొట్టాలని చూస్తుండగా, హైదరాబాద్ తమ సత్తా చాటేందుకు సిద్ధమైంది. మరుసటి రోజు ఆదివారం ముంబైలోని వాంఖడే స్టేడియంలో ముంబై ఇండియన్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్లు ఢీకొంటాయి. తొలి దశలో మొత్తం నాలుగు డబుల్ హెడర్ అంటే రోజుకు రెండు మ్యాచ్‌లు మ్యాచ్‌లు ఉన్నాయి. మధ్యాహ్నం మ్యాచ్‌లు 3:30 గంటలకు, రాత్రి మ్యాచ్‌లు 7:30 గంటలకు ప్రారంభమవుతాయి. ఏప్రిల్ 4న సీజన్‌లో తొలి డబుల్ హెడర్ జరగనుంది. ఆ రోజు మధ్యాహ్నం ఢిల్లీ వర్సెస్ ముంబై, రాత్రి గుజరాత్ టైటాన్స్ వర్సెస్ రాజస్థాన్ రాయల్స్ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ సీజన్‌లో మ్యాచ్‌లు బెంగళూరు, ముంబై, గౌహతి, న్యూ చండీగఢ్, లక్నో, కోల్‌కతా, చెన్నై, ఢిల్లీ, అహ్మదాబా, హైదరాబాద్‌లలో జరగనున్నాయి. రాజస్థాన్ రాయల్స్ తమ తొలి హోమ్ మ్యాచ్‌లను గౌహతిలో ఆడనుంది. అక్కడ చెన్నై సూపర్ కింగ్స్, ముంబై ఇండియన్స్‌తో తలపడనుంది. పంజాబ్ కింగ్స్ తమ హోమ్ మ్యాచ్‌లను న్యూ చండీగఢ్‌లోని పీసీఏ స్టేడియంలో ఆడుతుంది. ఆర్‌సీబీకి బెంగళూరుతో పాటు రాయ్‌పూర్ రెండో హోమ్ గ్రౌండ్‌గా ఉండగా, పంజాబ్ కింగ్స్ ధర్మశాలలో, రాజస్థాన్ రాయల్స్ జైపూర్‌లో కూడా తమ హోమ్ మ్యాచ్‌లను ఆడనున్నాయి. అయితే బెంగళూరులో జరగాల్సిన మ్యాచ్‌లు కర్ణాటక ప్రభుత్వం ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ క్లియరెన్స్‌పై ఆధారపడి ఉన్నాయి. మార్చి 13న ఈ కమిటీ చిన్నస్వామి స్టేడియాన్ని సందర్శించి, మ్యాచ్ నిర్వహణకు ఏర్పాట్లు సరిగ్గా ఉన్నాయో లేదో పరిశీలిస్తుంది. పూర్తిస్థాయి మాక్ డెమాన్స్ట్రేషన్ తర్వాతే బెంగళూరు వేదికపై తుది నిర్ణయం వెలువడనుంది.



## స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి అగ్రస్థానం గల్లంతు

గతకొన్ని రోజులుగా బౌలింగ్ విభాగంలో టాప్‌లో కొనసాగిన టీమ్‌ఇండియా స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి అగ్రస్థానం గల్లంతైంది. ఈ టోర్నీలో పేలవ ఫామ్ కొనసాగించిన వరుణ్ రెండో స్థానానికి పడిపోయాడు. అఫ్గానిస్థాన్ బౌలర్ రషీద్ ఖాన్ ఒక స్థానం మెరుగుపర్చుకొని 753 రేటింగ్స్‌తో టాప్ ప్లేస్‌లోకి దూకుకెళ్లాడు. వరుణ్ 740 రేటింగ్స్‌తో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. గతవారం 771 రేటింగ్స్‌తో టాప్‌లో ఉన్న వరుణ్ ఈవారం 31 పాయింట్లు కోల్పోయాడు. దీంతో వరల్డ్‌కప్ నెగ్గిన జోష్‌లో ఉన్న అతడికి ఒక రకంగా ఇది నిరాశే అని చెప్పవచ్చు!టీ20 వరల్డ్‌కప్ హీరో, టీమ్‌ఇండియా యంగ్ బ్యాటర్ సంజు శాంసన్ మరోసారి ఐసీసీ ర్యాంకింగ్స్‌లో సత్తా చాటాడు. ఈ టోర్నీలో అద్భుత ప్రదర్శనతో 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ' అవార్డు దక్కించుకున్న అతడు, తాజా ర్యాకింగ్స్‌లో ఏకంగా 18 స్థానాలు మెరుగుపర్చుకున్నాడు. దీంతో ప్రస్తుతం అతడు 637 రేటింగ్ పాయింట్స్‌తో 22వ స్థానంలో కొనసాగుతున్నాడు. ఇక ఫైనల్‌లో న్యూజిలాండ్‌పై హాఫ్ సెంచరీ సాధించడంతో భారత ఓపెనర్ అభిషేక్ శర్మ తన అగ్రస్థానం పదిలంగా ఉంచుకున్నాడు. అదే మ్యాచ్‌లో అర్ధ శతకం చేసిన ఇషాన్ కిషన్ కూడా రెండు స్థానాలు మెరుగుపర్చుకొని రెండో స్థానానికి ఎగబాకాడు.టీ20 ర్యాంకింగ్స్‌లో టీమ్‌ఇండియా యువ ఆటగాళ్ల మధ్య తీవ్ర పోటీ ఏర్పడింది. తాజా ర్యాకింగ్స్‌లో 875 రేటింగ్స్‌తో అభిషేక్ టాప్‌లో ఉన్నప్పటికీ, 871 రేటింగ్స్‌తో ఇషాన్ కిషన్ అతడికి చాలా దగ్గరగా వచ్చాడు. కేవలం నాలుగు రేటింగ్స్ దూరంలో నిలిచి రెండో ప్లేస్‌లో కొనసాగుతున్నాడు. అయితే భారత్‌కు మరో రెండు నెలల దాకా టీ20 మ్యాచ్‌లు లేకపోవడం వల్ల వీళ్ల పాయింట్లు అలాగే ఉండనున్నాయి. కానీ అదే సమయంలో ఇతర దేశాలు ఆయా సిరీస్‌ల్లో ఆడనున్నాయి. దీంతో రానున్న రోజుల్లో ర్యాంకుల్లో మార్పులు జరిగే ఛాన్స్ ఉంది. సూపర్ 8లో వెస్టిండీస్ మ్యాచ్‌కు ముందు శాంసన్ టీ20 ర్యాకింగ్స్‌లో 65వ స్థానంలో ఉన్నాడు. అయితే ఆ మ్యాచ్‌లో వీరోచిత ఇన్నింగ్స్‌తో జట్టును గెలిపించిన తర్వాత అతడు ఏకంగా 25 స్థానాలు ఎగబాకి 40వ ర్యాంక్‌కు చేరుకున్నాడు. ఇక గతవారం సెమీఫైనల్‌లో ఇంగ్లాండ్, ఫైనల్‌లో కివీస్‌పై వరుస హాఫ్ సెంచరీలతో తాజాగా మరో 18 స్థానాలు మెరుగుపర్చుకొని 637 రేటింగ్స్‌తో ఇప్పుడు 22వ ర్యాంకుకు చేరుకున్నాడు. అయితే శాంసన్‌కు టీ20 కెరీర్‌లో ఇదే అత్యుత్తమమైన రేటింగ్ పాయింట్లు కావడం విశేషం.ఈ టోర్నీలో రాణించిన కివీస్ బ్యాటర్ టిమ్ సీఫెర్ట్ నాలుగు స్థానాలు ఎగబాకి ఆరో స్థానానికి చేరుకున్నాడు. అయితే టీమ్‌ఇండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ మాత్రం రెండు ప్లేస్‌లు దిగజారి 9వ ర్యాంక్‌కు పడిపోయాడు. అలాగే సెమీఫైనల్‌లో భారత్‌పై సెంచరీ చేసిన జాకబ్ బెతెల్ 17 స్థానాలు ఎగబాకి 16వ ర్యాంక్‌కు చేరుకోగా, ఇంకో సెమీస్‌లో సౌతాఫ్రికాపై 33 బంతుల్లోనే శతకం బాదిన ఫిన్ అలెన్ ప్లేస్‌లు మెరుగుపడి 20వ స్థానం దక్కించుకున్నాడు.



## టీ20 టీమ్ కెప్టెన్‌గా సంజూ శాంసన్..?

సొంతగడ్డపై టీ20 ప్రపంచకప్ గెలుపుతో టీమిండియా సంబరాల్లో మునిగిపోయింది. మూడుసార్లు టీ20 వరల్డ్ కప్ గెలిచిన తొలి జట్టుగా భారత్ నిలవగా.. సొంతగడ్డపై టైటిల్ గెలిచిన మొదటి జట్టుగా రికార్డు క్రియేట్ చేసింది. 2024 వరల్డ్ కప్ విజయం తరువాత రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి స్టార్లు రిటైర్‌మెంట్ ప్రకటనతో యువ జట్టు ఎలా ఆడుతుందో అని అనుమానాలు ఉన్నా.. అన్ని ఫటాపంచల్ చేస్తూ విశ్వవిజేతగా నిలిచింది. రోహిత్ శర్మ నుంచి టీ20 పగ్గాలు అందుకున్న సూర్యకుమార్ యాదవ్.. ఇప్పటివరకు ఒక్క సిరీస్ కూడా ఓడిపోని కెప్టెన్‌గా కొనసాగుతున్నాడు. ఆసియా కప్, టీ20 ప్రపంచకప్ గెలిపించిన కెప్టెన్‌గా నిలిచాడు. ఇక భవిష్యత్ ప్లానింగ్స్ గురించి ప్రస్తుతం చర్చలు మొదలయ్యాయి. ప్రస్తుతం సూర్యకుమార్ యాదవ్ 35 ఏళ్లు కాగా.. 2028 లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్, వచ్చే వరల్డ్ కప్ (2028) నాటికి సూర్యకు 37 ఏళ్లు వస్తాయి. అప్పటివరకు టీమ్‌లో ఉన్నా.. కెప్టెన్‌గా కొనసాగుతాడా లేదా అనేది అనుమానమే. ప్రస్తుతం ఉన్న టీమ్‌లో కెప్టెన్సీ రేసులో చాలామంది పేర్లు వినిపిస్తున్నాయి. ముందు వరుసలో మాత్రం సంజూ శాంసన్ పేరు మారుమోగిపోతుంది. టీ20 వరల్డ్ కప్ సూపర్-8 ఆఖరి మ్యాచ్ నుంచి ఫైనల్ మ్యాచ్ వరకు హ్యాట్రిక్ హాఫ్ సెంచరీలతో భారత్ విశ్వవిజేతగా నిలవడంలో కీలక పాత్ర పోషించాడు. ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ టీమ్‌కు కెప్టెన్‌గా పని చేసిన అనుభవం ఉండడం.. టీమ్‌లో సీనియర్ ప్లేయర్ కావడంతో సూర్యకు సరైన వారసుడు సంజూనే అని మాజీలు విశ్లేషిస్తున్నారు. కొత్త కెప్టెన్సీ అంశంపై భారత మాజీ క్రికెటర్ మొహమ్మద్ కైఫ్ మాట్లాడుతూ.. టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో టీమిండియా కెప్టెన్సీకి సంజూ శాంసన్ బలమైన పోటీదారుడని చెప్పాడు. సంజూకు కెప్టెన్ ఉండాల్సిన అనుభవం, అవగాహన ఉందని అన్నాడు. క్లిష్ట సమయాల్లో కూడా ఎలాంటి టెన్షన్ లేకుండా సంజూ నిర్ణయాలు తీసుకోగలడని పేర్కొన్నాడు. సూర్య తరువాత కొత్త కెప్టెన్ ఎవరు అని ఇప్పుడే చెప్పడం కష్టమైనా.. సంజూ మాత్రం ముందు వరుసలో ఉంటాడని అన్నాడు. కెప్టెన్ ప్రపంచాన్ని చూసిన వ్యక్తి అయి ఉండాలని.. బౌలింగ్‌లో మార్పులు.. సరైన ప్లేయర్లను తుది జట్టులో ఆడించడం.. ఫామ్‌లో లేని ఆటగాళ్లకు మద్దతుగా ఉండడం ఇవన్నీ ఆటలో భాగమని కెప్టెన్‌గా తెలిసి ఉండాలన్నాడు. "సంజూ కచ్చితంగా కెప్టెన్సీ రేసులో ఉంటాడని నేను భావిస్తున్నాను. సూర్య రిటైర్‌మెంటె ప్రకటిస్తే.. సంజూ ఆ స్థానాన్ని భర్తీ చేయగలడు. ఐపీఎల్‌లో చాలా మ్యాచ్‌లకు కెప్టెన్‌గా వ్యవహరించాడు. రాజస్థాన్ రాయల్స్‌ను 2022 ఫైనల్‌కు నడిపించాడు. సంజూ వయస్సు కేవలం 31 సంవత్సరాలు. టీమిండియా తదుపరి కెప్టెన్ కావచ్చు" అని కైఫ్ చెప్పుకొచ్చాడు. ప్రస్తుతం టీమ్‌లో ఉన్న వారిలో హార్దిక్ పాండ్యాకు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించి.. మళ్లీ తీసేశారు. వైస్ కెప్టెన్‌గా ఉన్న అక్షర్ పటేల్‌కు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించే అవకాశాలు తక్కువే. మిగిలిన వారందరితో పోల్చినా.. సంజూనే బెస్ట్ ఆప్షన్‌గా కనిపిస్తున్నాడని ఇతర మాజీ ప్లేయర్లు కూడా అంటున్నారు.



Publishers & Owner Gunnala lavanya PLOT NO 332/P, ROAD NO 13, KRUSHI NAGAR, MADINAGUDA, MIYAPUR, SERILINGAMPALLY, RANGAREDDY, TELANGANA-500049. RNI: TGTEL/26/A0320. Printers VASISTA PRINTERS, 18-97#306, 3rd loor, Rajini gandha Complex, kamala Nagar, Chaitanyapuri, Rangareddy, Telangana, 500060 Editor Gunnala Anilreddy Phone 9642844456, 9705043131